దేశంలో అత్యధికంగా కొని చదవబడుతున్న తెలుగు మాసపత్రిక

జ్యోతి

మే.'85

రు-4/-





జ్యోతి

...ాశకుడు

... రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్

లీలావతి రా...య్య

సంపుటి 22 86 మే. సంచిక 4

అయ్యో!ఇదివరస......

ఈ నెల నవలానుబంధంలో

గ్రీష్మంలో వసంతం
తాతపూడి బ్రహ్మానందశాస్త్రి

కలవరింత
కావిలిపాటి విజయలక్ష్మి

జ్యోతి: పి. బి. నెం 1824 హైదరాబాదు-20 ఫోన్: 61180

ఉత్తరాలు

ఎప్రిల్ నెల జ్యోతి ఎంతో సం తృప్తినిచ్చింది. రాక్షసులు, ... ఇంక్షన్ సస్పెన్స్‌లో ... తున్నాయ్. మల్లిక్ "నేనూ-ఇంటాయనా" కడుపుబ్బ నవ్వించింది.

వి. బాబు, గూడూరు.

ఈ నెల జ్యోతిలో 'మబ్బుతునక' హౌస్ పార్లిమెంట్' కథలు చాలా బాగున్నాయ్. 'పెళ్ళికి వెళ్ళిచూడు' నవల ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

గుండారపు అప్పారావ్, పిఠాపురం.

ఏప్రిల్ జ్యోతిలో విదేశీ కార్టూన్లు చాలా బావున్నాయ్. నేనూ ఇంటాయనా కథకు కడుపు చెక్కలయేలా నవ్వుకోగలిగాము కానీ వరదరాజులు తన భార్య పేరును చంద్రలాప్ పరిచయ సమయంలో చెప్పక పోవడం గమ్మత్తుగా ఉంది.

కనగాల- రామచంద్రరావ్,
వెంకటపాలెం.

ఏప్రిల్ నెల సంచికలో హౌస్ పార్లిమెంట్ కథ చాలా బావుంది. మల్లిక్‌గారి నేనూ-ఇంటాయనా కథ హాయిగా నవ్వింప జేసింది.

S.H.N. సాగర్, తెనాలి-2.

ఆరుద్ర గళ్ళనుడికట్టు ఉంటున్న పేజీలలో వెనుక వైపు కథలుండటం వల్ల ఇబ్బందిగా ఉంది. ఎడ్వర్టయిజ్ మెంట్ వేస్తే బాగుంటుంది ఆరుద్ర ... ఉన్నాయి సుద్య! ... గారికి.


P. V.R సుబ్రమణ్యం.
నరసాపురం.

పెళ్ళికి వెళ్ళిచూడు నవల చాలా చక్కగా ఉంది. డిటెక్టివ్ నవలలుకూడా ఇస్తే (ఏ కొమ్మూరి సాంబశివరావుదో) బాగుంటుంది. అయినా డిశెంబర్ గళ్ళనుడికట్టు విజేతలో నేనూ ఉన్నాను. కనీసం కాంప్లిమెంటరీ అయినా పంప కూడదూ?


R.S.S. సీతారామస్వామి, జిన్నూర్.

ఆ రోజు మా ఇంట్లో అందరూ మా వాడి చుట్టూ విచారంగా కూర్చుని ఉన్నారు. (వాడికి అమ్మవారు). నేను జ్యోతి తీసుకుని తిరగేస్తూ షూ్యామ రాలజీ-27 మోపెడ్ రేస్ చదివి గట్టిగా నవ్వుతూ మంచం మీద దొర్లుతూంటే మా వాళ్ళంతా ఖంగారు పడి నా దగ్గర కొచ్చి, విషయం తెలుసుకుని వాళ్ళూ శృతి కలిపారు. హేట్సాఫ్ టు యర్రంశెట్టి శాయిగారు!

డాక్టర్ త్యాగరాయలు MBBS
హైదరాబాద్.






ZIGGY
KARATE SCHOOL


GROWLLLL
GROWLLL
BY Tom Wilson

తొలిమాట

నూతన ప్రధానమంత్రిగారి హయాంలో తొలిబడ్జెట్ వచ్చేసింది. నన్నింత ప్రేమాభిమానాలతో, మెజారిటీతో ప్రధానమంత్రిగా ఎన్నుకున్న నా ప్రజలకోసం ఎన్నో చేస్తాను అని ఉపన్యాసాలిచ్చిన శ్రీ రాజీవ్ బడ్జెట్ దగ్గర కొచ్చేసింది 'షరా మామూలే' బోర్డు పెట్టారు.

ఇంతకు ముందెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వంటకుపయోగించే గాస్ మీదా పెట్రోల్ మీదా టాక్సులు పెంచేశారు.

రేడియో, టి.వి. లైసెన్స్ ఫీజు రద్దు చేశారు గానీ- రద్దయిన మొత్తంకంటె గాస్‌మీద పెంచిన మొత్తం ఎక్కువ!

అంటే పావలా తగ్గించి అర్ధరూపాయి లాక్కున్నట్లున్నమాట! బొంబేలోనూ ఇతరచోట్లా వ్యాపారస్థులు, కోటీశ్వరులు 'బడ్జెట్ అద్భుతం' అంటూ తెగ సంతోషించారంటే ఈ 'బడ్జెట్' ఎవరికి లాభదాయకమయినదో ఇట్టే అర్థమవుతుంది. కాంగ్రెస్ ఎం.పీలు టీ.వీ స్క్రీన్‌మీదెక్కి ఈ బడ్జెట్‌ని మరీ మరీ పొగిడారు. బహుశా వారికి బడ్జెట్ అంటే తెలిసుండదు. ఆ విధంగా రాజీవ్‌గాంధీకి చెమ్చాగిరీ చేయవచ్చనుకున్నారేమో!

న్యూస్ ప్రింట్ ధర తగ్గించడానికేవిధమయిన సహాయమూ లేదు కాబట్టి- న్యూస్ పేపర్లు ఇతర పత్రికల ధరలు పెరుగుతూనే ఉంటాయ్.

సిమెంట్ ధర పెరిగింది. పెట్రోల్ ధర పెరిగింది. గాస్ పెరిగింది.

అంతకుముందే రైల్వే బడ్జెట్ పుణ్యామా-అని సబ్బులు, పెట్రోల్ వెజిటబుల్ ఆయిల్స్ ఆహారధాన్యాలు, ఇతర గృహ పరికరాలు, సిమెంట్ లాంటి వాటి ధరలు పెరిగాయ్. దానికి తోడు ఇప్పుడే బడ్జెట్.

మనదేశంలో నూటికి తొంభయ్‌మందికి అసలీ బడ్జెట్ గొడవలే తెలీవు. కనుక వారంతా ఈ బడ్జెట్‌ని పట్టించుకోకపోయినా క్రమేపీ ధరల పెరుగుదలవల్ల అసంతృప్తి చెందక మానరు.

బడ్జెట్‌వల్ల పెరిగే ధరలు కొన్నయితే- బడ్జెట్‌కేమీ సంబంధం లేకపోయినా వర్తకులు మరెన్నో వస్తువుల ధరలు పెంచడం చాలా మామూలు విషయమై పోయింది. వాళ్ళమీద చర్య తీసుకునే నాథుడు లేడు.

కొత్తప్రభుత్వం దేశంలోని ప్రతి అంశాన్నీ అదుపులో ఉంచుకునే విధంగా ప్రయత్నాలు చేస్తేకానీ 'నిసలైన ప్రజా ప్రభుత్వం' అనిపించుకోదు.



యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

"ఒరేయ్ ఇటు సూడ్రా"

"సూత్తన్న! రెండ్రోజుల బిడ్డకి పిడికిళ్ళు తెరుసుకోవటమేమిట్రా సిత్రంగా లేదూ?"

"కొందరికి అట్టగే తెరుసుకుంటాయి లేరా.కానీ...."

మళ్ళీ ఇద్దరూ పాట మొదలెట్టారు."ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ....వేగు కూడా ఎండలేదు బాబూ"

సాయంత్ర మయ్యేసరికి డబ్బులుకూడా బాగా రాలినయ్!

రోజు వయసున్న పసిబిడ్డ రోజంతా ఎండలో (చెట్టునీడ వుందికాస్త) వడ గాడ్పులో ప్రొద్దున్నించి సాయంత్రం వరకూ వుండే సరికి శోషొచ్చి సొమ్మసిల్లింది.

"ప్రొద్దున్న బాగా ఏడ్చేడు-ఇప్పుడు ఏడవటం లేదేరా?"

"సిన్న పిల్లలు ఎంతసేపేడుత్తారా? బలం ఏడుంటది?"

"అప్పుడే పుట్టిన పిల్లని మనం సెప్తున్నప్పుడు పిల్లాడు ఏడుస్తూ వుంటే మరిన్ని డబ్బులు బాగా రాల్తాయి. ఇట్ట శవంలా పడుకుంటే ఎవడూ పైసా ఎయ్యడు."

"అన్నటు మనం పొద్దున్నించీ ఈడికి గుక్కెడు పాలు కూడా పోయ లేదురా—"

గంగులు ఉలిక్కిపడి "అవున్రోవ్" అన్నాడు "సచ్చాడేమో సూడు"

దేవదాసు బిడ్డమీద చెయ్యేసి "లేదులే గట్టి ప్రాణం-అంత తొందరగా సచ్చేట్టూలేదు" అన్నాడు "—కానీ అలీసం అయిపోతాంది. ఈడినోట్లో ఏదైనా పొయాలిల. ఇంతసేపూ ఇట్ట కదలక మెదలక పడుకునుంటే నిద్రోతున్నాడేమో అనుకున్నాం.సావటానికి సిద్ద మవుతాడనుకో లేదు. అట్టా ఆ వోటేలుకి పోయి కాసిని పాలు పట్రాపో."

గంగులు హోటల్ కెళ్ళి గ్లాసుడు పాలిమ్మన్నాడు-వాడి వంటికున్న కుష్టుని చూసి హోటల్ వాడు గ్లాసు ఇవ్వనన్నాడు- మాటా మాటా పెరిగింది. గంగులు వాడిని బంద బూతులు తిట్టుకుంటూ వెనక్కి వచ్చాడు,

"అప్పుడే పుట్టిన బిడ్డకు అసలు పాలు పట్టవచ్చునో లేదో—"

"మరి పాలు పట్టక అమృతం పడతారేట్రా! అయినా అప్పుడే పుట్టటం ఏటి? పుట్టి ఓరోజూ కాలే—".

అంతా వింటన్నట్టు ఆ శిశువు నిద్రలోనే కదిలాడు. బహుశ కలవచ్చిందేమో. ఏ దేవదూతో తన తుమ్మెద రెక్కల్లాంటి వస్త్రాలు గాలికి అల్లాడుతూ వుండగా ఆకాశంనుంచి నెమ్మ నెమ్మదిగా క్రిందికి దిగి ఆ పసివాడిని సుతారంగా చేతుల్లోకి, తీసుకుని ఒక్కొక్కచుక్కే ఆకాశంనుంచి తెచ్చిన అమృతం అతడి నోట్లోపోస్తుంటే తల పక్కకి తిప్పేసుకున్నట్టు....

"ఊహు నాకు పాలు వద్దు."

"ఇవి పాలు కాదు బాబూ. అమృతం"

"నాకు అమృతం కూడా వద్దు"

"మరేం కావాలి?"

"నాకు అమ్మకావాలి...."

○ ○ ○ ○

ప్రజలు రకరకాలు. లాటరీ టికెట్లు వెంకటేశ్వరుడి విగ్రహం ముందు నెలరోజులు పెట్టి పూజించి! రిజల్టు వచ్చినరోజు చింపి చెత్తబుట్టలో పారేయవలసి వచ్చినా బుద్ధిరానివారు కొంతమంది! శకునం చూసుకుని రేసులకెళ్ళి జేబులో ఉన్న దంతా తగలేసుకునే వారు కొంతమంది! ఎలక్షన్స్‌లో ఎప్పుడూ ఏదో "ఒక" పార్టీయే అధికారంలోకి వచ్చే అవకాశం వున్నా, తమ ఎన్నికల ప్రచారాన్ని ఒక పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభించి డిపాజిట్లతో సహా కోల్పోయేవారు కొంతమంది.

ఆత్మ విశ్వాసంలేక, తమ శక్తిమీద తమకి నమ్మకంలేక, తమ అత్యాశకు అత్యాచారాలకూ దేముణ్ని, అదృష్టాన్ని, శకునాల్ని, ఎస్కేపిజాన్ని నమ్మేవారిలో రాజారాణాప్రతాప్ ఒకరు. అతడి పూర్వులు అయిదు వందల సంవత్సరాల క్రితమే

బెర్నార్డ్ షాకి ఓసారి ఓ అమెరికా ప్రొడ్యూసర్ దగ్గర నుంచి టెలిగ్రామొచ్చింది.

"మీ నాటకం సగివి పదినిమిషాలు తగ్గిస్తే బాగుంటుంది. డ్రామా చూసే వాళ్ళకు వాళ్ళిళ్ళకెళ్ళే ఆఖరి రైలు దొరుకుతుంది!" అని వుంది అందులో.

అందుకు బెర్నార్డ్ షా ఇలా సమాధానమిచ్చాడు.

"రైలు వెళ్ళే సమయాన్నే మార్చండి."

ఆంధ్రదేశంలో స్థిరపడ్డారు. పాత ఆస్తులు పోయినా, జమీని ఇన్‌కంటాక్స్ వారు స్వాధీనం చేసుకున్నా, పాత బింకం మాత్రం పోలేదు. పని చేసే శక్తిలేదు. ఇష్టం లేదు. డబ్బు రావాలి. ఎలా? ఏదో అద్భుతం జరిగి తను తిరిగి జమీందార్లు అయిపోతామని నమ్మేవాడు అతడు.

ఇంకా కాస్తో కూస్తో డబ్బు వుందికాబట్టి చుట్టూ కొంతమంది వంగి మాగాధులు చేరారు భట్రాజులు చేరారు. రాజావారి చుట్టూ చేరి ప్రొద్దున్నించి సాయంత్రం వరకూ ఆయన్ని పొగడటం వారి అలవాటు. అలా రాజావారికి దగ్గిరైన వారిలో సోమశేఖరం ఒకరు.

రాజకీయ నాయకుడిలా, నాటుసారా స్టేజీనుంచి స్కాచ్ విస్కీ వరకూ వచ్చిన వాడు సోమశేఖరం. దూరదేశంనుంచి వచ్చిన భార్య తమ్ముడితో మందు కొడుతూ, తమ జమీందారు ప్రస్తుతం అనుభవిస్తున్న 'దుర్దశ' గురించి అంతకు ముందు రోజే చెప్పాడు.

ఈ సదరు భార్యగారి తమ్ముడిపేరు అప్పన్న సిద్ధాంతి. దూరేవి దొమ్మర గుడిసెలయినా పేరుమాత్రం అదే. ప్రజల పల్సు తెలుసుకున్నాడు కాబట్టి దైవజ్ఞ సిద్ధాంతి అని పేరు మార్చుకున్నాడు. "జ్ఞ" అంటే పుట్టినది. దైవమునుంచి పుట్టిన సిద్ధాంతి అన్నమాట!

ఈ సిద్ధాంతి బావగారు చెప్పిన మాటలన్నీ విని, ఆ జమీందారు గారిని ఒకసారి చూడాలనుకున్నాడు.

సోమశేఖరం దైవజ్ఞసిద్ధాంతిని జమీందారుగారి దగ్గిరకి తీసుకెళ్ళాడు. హాల్లోకి అడుగు పెడుతూనే "ఆహా, ఆహా ఏమి వైభవం" అన్నాడు దైవజ్ఞసిద్ధాంతి రాజావారిని చూస్తూ.

తనకన్నా రెండాకులు ఎక్కువ చదివిన బావమరిదిని చూస్తూ విస్తుపోయాడు సోమశేఖరం. అప్పన్న విజృంభించాడు. చొరవగా జమీందారుగారి చెయ్యి తనచేతిలోకి తీసుకుని చూస్తూ "ఆహా ఏమి చెయ్యి ఇది" అంటూ అంతలోనే ఏదో అనుమానం వచ్చినవాడిలా "మీ జాతక చక్రం ఒకసారి ఇప్పిస్తారా" అన్నాడు. అది వొచ్చాక దాన్ని అరగంట తీక్షణంగా పరిశీలించి "మీకు పిల్లలెంతమంది?" అన్నాడు



"లేదు" అన్నాడు రాజు.

"కొద్ది రోజుల్లోనే మీకొక పుత్రుడు లభిస్తాడు. అతడితో పాటు ఐశ్వర్యం కూడా కలిసొస్తుంది" అన్నాడు. చుట్టూ వున్నవారిలో కలకలం రేగింది. "మీకున్న ఆస్థి సంబంధమైన చిక్కులు కూడా విడిపోతాయి. పాత జమీంటాగి తిరిగొస్తుంది"

"పుత్రుడెక్కణ్ణుంచి వస్తాడు?" అని అడిగాడు జమీందారు. భార్య లేచిపోయిందని చెప్పలేక.

"అది తెలీదు. కుడి భుజమున చుక్క వుంటుంది. అతడిని పెంచుకోండి" అంటూ లేచాడు దైవజసిద్ధాంతి. జమీందారివ్వబోయిన దక్షిణ వద్దని వెళ్ళిపోయాడు. సోమశేఖరానికి మతి పోయింది. ఇందులో ఏమి లిటిగేషనుందో అర్థం కాలేదు.

రెండు రోజులు పోయాక బావా, బావమరదులిద్దరూ వీధిన పోతూంటే దేవదాసు,గంగులు,రోడ్డుపక్కన శిశువునిపెట్టుకుని అడుక్కుంటూ వుండటం కనిపించింది.

దైవజ్ఞ సిద్ధాంతి వెళ్ళి మూడొందలకి బేరమాడాడు.

గంగులూ దేవదాసు మంతనాలాడుకున్నారు. నెల్రోజుల్లోనూ అంతకన్నా ఎక్కువొచ్చేట్టూ కనపడ లేదు. ఆ తరువాత పిల్లాడ్ని ఏమి చెయ్యాలన్నదీ ఒక సమస్య కావచ్చు. ఆడబ్బేదో ఇప్పుడే వస్తుంది కాబట్టి వదిలించు కోవడమే మంచిది.

పిల్లాడిని ఇంటికి తీసుకొచ్చాడు సిద్ధాంతి. "బావా. ఈ అర్థరాత్రి వీడిని తీసు

బతకడం అంటే చావుకి వ్యూహం !

కెళ్ళి ఆ రాజావారి ఇంటిముందు ఎవరూ చూడకుండా పడుకోబెట్టాలి" అన్నాడు.


"ఎందుకిదంతా" అన్నాడు సోమశేఖరం. బావమరిదికి ఏదైనా రహస్య సంబంధం వుందేమో, రక్తం పంచుకు పుట్టిన కొడుకుని లోపాయికారిగా ఆస్థికి వారసుడిని చేద్దామను కుంటున్నాడేమో అని.

"అబ్బే మరీ అంత అత్యాశ లేదులే. అయినా ఈ వూరికి కొత్తకదా నేను, ఏదో చుట్టపు చూపుగా అక్కని చూడటానికి వచ్చిన వాడిని నేను. నాలుగు డబ్బులు వచ్చే దారి కనపడింది. చిట్కా వేసాను!"

"కానీ కుర్రవాడి భుజంమీద చుక్క వుంటుందన్నావు కదా"

"అవును. ఆ విషయమే మరచిపోయాను స్మీ" అంటూ తాగుతున్న చుట్టతో ఆ పసికందు భుజంమీద గట్టిగా నొక్కాడు.

భూమ్మీద పడిన మూడోరోజునే, ప్రపంచపు లావాదేవీలకూ కక్కుర్తి పనులకూ ఇంకా పూర్తిగా అలవాటు పడక, పోయే ప్రాణం వచ్చే ప్రాణంతో కొట్టుమిట్టాడుతూన్న ఆ పసికందు ఎర్రగా మండుతూన్న ఆ నిప్పుకణిక తన లేలేత చర్మాన్ని నిలువునా లోపలికి రంధ్రం చేయగా, కెవ్వున కేక వేయబోయి, వేయటానికి కూడా సత్తువలేనట్టూ స్పృహ తప్పేడు. ఆ స్వర పేటికకే మాటలొస్తే, వినిపించని సుదూర తీరాలకు ఆ స్వరం చేరగల్గితే ఆ అస్పష్టమైన మూలుగు



తాలుకు రెండక్షరాలు....

"అమ్మా" అని.

ం ం ం ం

తరువాత పని సులువైంది. జ్యోతిష్కుడు చెప్పినట్టుగానే ఇంటిముందు పసివాడు కనిపించడంతో రాజుగారు సంభ్రమంచెంది, ఆ పిల్లవాడిని సకలమర్యాదలతో లోపలికి తీసుకెళ్ళాడు. దైవజసిద్ధాంతిని పిలిపించి అక్షరాలా పదివేల రూపాయల విలువగల హారం స్వయానా సమర్పించుకున్నారు. సోమశేఖరానికి బావమరిది తెలివి అర్థమైంది. ముందుగా ఏమీ దక్షిణ వద్దనటానికి కారణం తెలిసింది. జ్యోతిష్కులు ఎలా నిజమవుతాయో తెలిసింది. ముక్కున వేలేసుకున్నాడు. "నిజంగా ప్రజలు ఇంత సులభంగా బుట్టలో పడిపోతారా" అన్నాడు.

బావమరిది వేదాంతిలా నవ్వాడు. "ఇప్పుడేకాదు. ఇప్పుడూ ఎప్పుడూ ప్రజలు ఇంత సులభంగానే బుట్టలోపడతారు బావా. పాతిక సంవత్సరాలు పోయాక కూడా. పెట్రోలు ధరమీద అలిగి ఒక ముఖ్యమంత్రి తాను చిన్నకారులోనే ఇక ముందునుంచీ ప్రయాణం చేస్తానంటే అలా అన్న ఒక్కరోజే చేసాడా- తరువాత కూడా అలాగే చేస్తున్నాడా అని గమనించరు."

మొత్తంమీద ఆ తరువాత పదిరోజుల పాటు ఆ శిశువు బ్రతుకు తీయగా హాయిగా సాగిపోయింది, ఇంకా ఎంతకాలమో సాగేది- బావా, బావ మరదుల మధ్య కలతలు రాకపోతే....

పదివేల రూపాయలు అప్పనంగా వచ్చిన శుభ సంధర్భంలో సోమశేఖరం అప్పన్నసిద్ధాంతి బాగా మందుకొట్టి దెబ్బలాడుకున్నారు. దీని వెనుక ఒక కారణం ఉంది!

బావగారింటికి చుట్టపుచూపుగా వచ్చిన అప్పన్నసిద్ధాంతికి బావగారు ఎవర్నో వుంచుకున్నారని తెలిసింది. దాదాపు ఆవిడ రెండోభార్యగా వ్యవహరిస్తోందని కూడా తెలిసింది. ఈయన ఆవిడ ఇంటికి వెళ్ళి పరిచయం పెంచుకున్నాడు. చెయ్యిచూసి

బెర్నార్డ్‌షాకి అమెరికా అంటే అంతగా నచ్చదు. ఓసారి అతను అమెరికా వెళ్ళాడు. తిరుగు పయాణం పట్టేప్పుడు పత్రికా విలేఖర్లు న్యూయార్క్‌లో ఆయనన్ని చుట్టుముట్టేశారు.

"ఎలావుంది న్యూయార్క్ నగరం ?" అంటూ అడిగారు వాళ్ళు.

"వెంటనే వదలి పారిపోవాలనిపిస్తోంది..." అనేస సామానుతో బయటకు నడిచాడు బెర్నార్డ్‌షా.

భవిష్యత్తు చెప్పాడు. తరువాత భుజాలు వగైరా చూసాడు ఉన్న పదిరోజుల్లోనే ఆ విధంగా దగ్గిరయ్యాడు. ఈ విషయం సోమశేఖరానికి తెలిసింది. మాటమీద మాట పెరిగింది. మందుమీదున్నారేమో కొట్టుకునేదాకా వచ్చింది,

"ఆవిడ నీ అక్కలాంటిది" అన్నాడు సోమశేఖరం.

"ఆవిడెవరో అసలు తెలీదన్నాడు" అప్పన్నసిద్ధాంతి.

"అబద్ధాలాడకు. నా కళ్ళతో చూసాను." అన్నాడు సోమశేఖరం.

"కళ్ళతో చూసినది కూడా మిధ్య కావొచ్చు" అన్నాడు సిద్ధాంతి.

"ఇప్పుడు నిన్ను బావ బాదటం కూడా మిధ్యే" అంటూ లేదాడు సోమశేఖరం. ఆ విధంగా కొట్టుకున్నారు. అయితే అప్పన్న కాస్త బలవంతుడవటంతో బావగార్ని నాలుగు ఎక్కువ బాదాడు


ఆ ఉక్రోషంతో సోమశేఖరం వెళ్ళి రాజావారికి తన బావమరిది చేసిన పని చెప్పేసేడు

ఆటంబాంబు పేలినట్టు పేలిపోయాడు రాజావారు. పూర్వపు ప్రతాపం, రాజసం తగ్గలేదు. ఇంకా రౌడీల్ని పెట్టి దైవజసిద్ధాంతిని చితకబాదించాడు. రెండ్రోజులయినా కోపం తగ్గలేదు. అంతలో ఉయ్యాల్లో శిశువు కనబడ్డాడు. తన తెలివి తక్కువ తనానికి తార్కాణంగా నవ్వుతున్నట్టు తోచాడు.

పూర్వకాలం కోపం వస్తే రాజులు అడవికి తీసుకెళ్ళి తలనరికి గుర్తుగా తెమ్మనేవారట. అంతకోపమూ వచ్చింది రాజుగారికి. "వీడ్ని తీసుకెళ్ళి పెంటకుప్ప మీద పడెయ్యండ్రా" అని ఆజ్ఞాపించాడు.

పూర్వకాలం అడవికి తీసుకెళ్ళిన సైనికుడికి ఆఖరి మినిట్లో కనికరం కలిగి పిల్లల్ని ఇంటికి తీసుకెళ్ళి పెంచి, రాజుగారికి మరేదో రక్తం గుర్తుగా చూపేవారట. ఈ రాజుగారి సేవకులకి అలాటి కనికరం ఏమీలేదు. తీసుకెళ్ళి పెంట దిబ్బమీద పారేసారు. తమకి జరిగిన అవమానానికి ఒక గుర్తుగా, అసహ్యంతో దూరంగా విసిరేసారు.

ఎవరో ఆడుకున్న ఆటలో పావై, ఎవరిక్రోధానికో అకారణమై, చదరంగపు మూడోగడిలో పడిన ఆ పసికందు మళ్లీ పెంటకుప్ప మీదకే చేరాడు. భుజంమీద మాయని గాయంతో, కడుపులో ఆకలితో, వంటిచుట్టూ చలితో ఆ రాత్రంతా వణు



కుతూ మనసులోనే అనుకున్నాడా 'అమ్మా- అమ్మా' అని లేక గర్భంలో వున్న వెచ్చదనం మరికొంత కాలం వరకూ కేవలం తల్లి పొత్తిళ్ళలోనే దొరుకుతుందని అది తనకిక లభ్యమయ్యే అవకాశం లేదనీ, మౌనంగా నిశ్చలంగా వుండిపోయాడా?

○ ○ ○ ○

ముందు చూపుడు వేలుతో జబ్బల్ని నొక్కి కండరాల బలం పరిశీలించాడు. తరువాత కాళ్ళ చురుకుదనం చూసాడు. సెకెండ్ హాండ్ వాహనం కొనుక్కునేటప్పుడు ఒకొక్క విభాగమూ పరీక్షించినట్టు అతడి కాళ్ళనీ చేతుల్నీ పరీక్షించాక, "పరుగెత్తరా" అన్నాడు రంగడు?

ఆ అయిదేళ్ళ కుర్రవాడికి రంగడి మాటలు అర్థం కాలేదు వెనుకనుంచి తాపు వచ్చి తగిలింది ముందుకు తూలి. పరుగెత్తటం ప్రారంభించాడు. వంద గజాలు పరుగెత్తాక "ఇకచాల్లే" అని వినిపించింది వెనుకనుంచి ఆగి వెనక్కొచ్చాడు.

"గెంతు"

"గెంతుబే"

కుర్రవాడు బయపడుతూ ఇట్నుంచి అటు గెంతాడు.

"మొగ్గెయ్యి?"

కుర్రాడు మెగ్గేశాడు?

రంగడు సంతృప్తి పడ్డట్టే కనిపించాడు, పక్కనున్నవాడివైపు తిరిగి "ఊఁ ఎంత కావాల్రా" అని అడిగాడు?

"మీ ఇష్టం బాబయ్యా"

రంగడు జేబులోంచి పందరూపాయల నోటు తీసిస్తూ, "ఊఁ తీసుకో" అన్నాడు.

పక్కనున్న వాడు దిగ్భ్రాంతితో "వందా" అన్నాడు.

రంగడి కళ్ళు ఎర్రబడ్డాయి. "ఈడు నీ కొడుకట్రా?"

"కా.... కాదు బాబూ"

"పెంటకుప్ప మీద దొరికినోడేగా"

"అవును"

"మరి- పెంటకుప్పమీద దొరికినోడికి అప్పనంగా వొంద వొస్తుంటే మొగం అట్టా పెడతావేందిరా?"

"అయిదేళ్ళ నుంచీ పెంచుతున్న బాబూ. మోళీ కట్టడం నేర్పిన. తాడు మీద నడవటం నేర్పిన. కఱ్రల్తో పాకటం నేర్పిన—"

"అందుకే కదర నీ దగ్గిర కొచ్చింది. ఇట్టాటోడే నాకు కావల్సింది."

మోళీవాడు ఏదో అనబోయి, రంగడి కళ్ళల్లో ఎరుపు చూసి ఏమీ అనలేక వంద తీసుకున్నాడు. అవును మరి. ఆ వూరి రౌడీని కాదని ఏ పేటలోనూ మోళీ కట్టలేడు.

రంగడు ఆ కుఱ్రాడిని తీసుకుని పది అడుగులు వేసి "అన్నట్టు ఈడి పేరేంట్రా?" అని అడిగాడు.

"ఆడికి పేరు లేదండీ. మీ ఇష్టం వచ్చిన పేరుతో పిలవొచ్చు." దూరం నుంచి మోళీవాడి మాటలు వినిపించాయి?

○ ○ ○ ○

అక్కణ్ణుంచి ఆ కుఱ్రవాడి కష్టాలు ప్రారంభమయ్యాయి. అంతే అంతకు ముందు లేవని కాదు. కానీ పోల్చిచూస్తే మోళీవాడు రంగడంత కర్కోటకుడు కాదు.

రంగడలా కాదు. ఆ కుఱ్రవాడిని కేవలం ఒక ఆటబొమ్మలా చూడసాగాడు. డబ్బులు సంపాదించబోయే బొమ్మ!

ఆర్నెల్లు ట్రెయినింగ్ ఇచ్చాడు. మోళీచేసే విద్యకన్నా వందరెట్లు భయంకరంగా వుండేది ఆ ట్రెయినింగు... మోచేతి చిప్పలు లేచిపోయేవి? మోకాళ్ళయితే రాళ్ళే అయ్యాయి.

గంటల తరబడి ఒకటే ప్రాక్టీసు!

వేగంగా పరుగెత్తి- నాలుగడుగుల తరువాత సర్రున జారటం.... పడి పడటంతోనే స్ప్రింగులా లేచి ఒక్క గెంతులో మళ్ళీ పక్కకి దూకటం.... ఈరెండు దూకడాలకీ మధ్యలో, చేతిలో సీసా మీద పోసుకోవటం.... అసలు ఇదంతా దేనికో, ఆ కుఱ్రవాడికి అర్థం అయ్యేదికాదు. కానీ రంగడు పక్కనే వుండేవాడు. ఏమాత్రం కాస్త 'తేలిగ్గా' చేసినా బెల్టుతో తాటవలిచేసేవాడు. వీపుమీద వాతలు తేలేవి. రాత్రంతా బాధతో పొర్లేవాడు. ఆ ఇంట్లో ఇద్దరే.... రంగడూ, వాడూ.... అంతే. రంగడు చీకటి పడేసరికి మందుబిగించి పడుకునేవాడు- ....ఆ పాకలో. అర్థరాత్రివేళ, ఆ ఆరేళ్ళ కుఱ్రవాడు నిద్రపట్టక అటూఇటూ పొర్లేవాడు. బోర్లా పడుకుంటే పొట్టమీద బెల్టు దెబ్బలు, వెల్లకిలా పడుకుంటే వీపుమీద బొబ్బలు మంట పెట్టేవి. మోకాళ్ళమీద కూర్చుని రాత్రంతా ఏడ్చేవాడు. ప్రొద్దున్నకిమళ్ళీ మామూలే.



రంగడు లేవగానే ప్రాక్టీసు మొదలయ్యేవి.

ఆ వయసులోనే ఆ కుఱ్రావాడు ప్రేమ, ఆప్యాయతలాటి పదాలని తన జీవితంలోనుంచి పూర్తిగా చెరిపివేసుకున్నాడు. అసలు మాట్లాడటానికే ఎవరూ వుండేవారు కాదు. చీకటి జీవితపు ఒంటరితనపు నిశ్శబ్దంలో ఒక్కడే, వెక్కిళ్ళ తోడుగా కాలం గడిపేవాడు. మిగతా కుఱ్రవాళ్ళు చక్కటి బట్టలేసుకుని ఇంట్లో కట్టిచ్చిన టిఫిను ప్యాకెట్టు పట్టుకుని 'టాటా' చెపుతూ స్కూలుకి వెళుతూంటే అతడు కళ్ళప్పగించిచూసేవాడు. పిల్లల్ని కాదు. చెయ్యి వూపే ఆ పిల్లల తల్లుల్ని! అప్పుడే ఆ కుఱ్రవాడిలో ఒక మార్పు క్రమంక్రమంగా రాసాగింది. కోపం, నవ్వు, ఆనందం, ఏడుపూలాటి భావాలకి అతీతమవటం.... ఏ స్థితిలో అయినా నిర్వికారంగా వుండేవాడు ఆ కుఱ్రవాడు. ఒక మరబొమ్మలాగా రంగడు చెప్పేపని చేసేవాడు. అతడితో ఎవరూ మాట్లాడేవారు కాదు కాబట్టి, అతడిని అంతగా పరిశీలించే అవసరం ఎవరికీ కలగలేదు కాబట్టి, ఈ విషయం బయటపడలేదు.

—చివరికి ఎదురు చూసిన రోజు రానేవచ్చింది.

కుఱ్రవాడిని రోడ్డుమీదకు తీసుకువెళ్తూ ఆఖరిపాఠం చెప్పాడు రంగడు- "నిజం దెబ్బ తగిలినా, అబద్ధం దెబ్బతగిలినా అట్టాగే పడుండాలి అర్థమైందా? మిగతాదంతా నేను చూసుకుంటాను."

కుఱ్రవాడికి అర్థంకాలేదు. అయినా ఆ విషయం చెప్పలేదు. రంగడు ఈసారి చేతిలో ఎఱ్ఱరంగు పోసాడు. అప్పుడు కాస్త అర్థమైంది.

"రెడియా?"

కుఱ్రాడు తలూపాడు.

"తొందరగానే తేలిపోవచ్చు. లేదా పెద్ద గొడవ అవ్వొచ్చు. ఏది ఏమైనా అంతసేపూ కదలకుండా పడుకోవాలి. తెలిసిందా?"

కుఱ్రాడు మళ్ళీ తలూపాడు.



పిచ్చి విలాసం

పిచ్చాసుపత్రి వార్డ్ బాయ్ ఒకడు పరుగుతో పొలం దున్నుకుంటున్న ఓరైతు దగ్గరకొచ్చాడు.

"ఏమయ్యా! మా ఆస్పత్రినుంచి ఓ పిచ్చాడు పారిపోయాడు - ఇటువేపు రావటం చూశావా?" అనడిగాడతను.

రైతు ఓ క్షణం ఆలోచించాడు "ఎలావుంటాడతను?"

"ఆరడుగుల ఎత్తు, బాగా లావు ముప్పైకిలోల బరువూ వుంటాడు అన్నాడు వార్డ్ బాయ్.

"ఆగాగు! ఆరడుగుల ఎత్తు బాగా లావూ వున్నవ్యక్తి బరువు ముప్పైకిలోలేనా? ఎవ్వరయినా నవ్వుతారు!" అన్నాడు రైతువెటకారంగా.

"వాడికి పిచ్చి అని చెప్తున్నాను కదయ్యా!" విసుక్కున్నాడు వార్డ్ బాయ్.

ఇంతలో దూరంగా కారు వస్తూ కనపడింది.

కుర్రవాడి భుజం మీద రంగడి చెయ్యి బిగిసింది. కారు వేగంగా వస్తూంది. ఊరిబయట పొలిమేర్లవటంచేత వేగంగా వస్తూవుంటాయి వాహనాలు. అక్కడ మలుపు వుండటంవల్ల కాస్త 'స్లో' అవుతాయి. సరిగ్గా ఆ ప్రదేశాన్ని ఎన్నుకున్నాడు రంగడు.


కారు దగ్గిరయింది. తెల్లరంగు ఫియట్ కారు.

"ఊ" అన్నాడు రంగడు కారు మరింత దగ్గిరకు రాగానే. కుర్రవాడు రోడుకు అడ్డంగా దూకాడు. కీచుమన్న శబ్దం.... కాస్త ఆలస్యంగా వచ్చింది. అయినా అంతకన్నా వేగంగా అటువైపుకి దూకేసాడు కుర్రవాడు. దూకుతూ మధ్యలో, చేతిలో వున్న ఎర్రరంగు కాలిమీద పోసుకున్నాడు. అన్నీ క్షణాల్లో జరిగిపోయినయ్! ఎన్నో దినాల కఠోరమైన పరిశ్రమ వుంటేతప్ప అంతవేగం పడటంలో మెలకువా సాధ్యంకాదు.

కారు నడుపుతూ ఉన్నది ఒకమ్మాయి! ఆమెభర్త పక్కనే కూర్చుని వున్నాడు. ఆమెకి బహుశ డ్రైవింగ్ లైసెన్స్ లేదనుకుంటా. ఊరు బయట కాబట్టి భర్త స్టీరింగ్ ఇచ్చివుంటాడు.

ఆమె వణికిపోతూ వుంది! మరీ అంత అధ్వానం కాకపోయినా భర్త పరిస్థితి కూడా దాదాపు అలాగేవుంది.

రంగడు రంగంలోకి దిగాడు. నలుగురూ పోగయ్యారు. దాదాపు అరగంట వాగ్వివాదం జరిగాక వెయ్యిరూపాయలకి బేరం సెటిల్ చేసాడు. ఆ సొమ్ము సమ



ర్పించుకుని 'బ్రతుకు జీవుడా' అంటూ వెళ్ళారు ఆ దంపతులు.

అంతసేపూ అలాగే పడివున్నాడు ఆ కుర్రవాడు.

కారు వెళ్ళిపోయాక వాడిని లేపాడు రంగడు. ఆరోజు చాలా ఆనందంగా వున్నాడు. పూటుగా సారా బిగించాడు. మంచిమూడ్‌లో వుండబట్టి కుర్రవాడిచేతిలో పదిపైసలు పెట్టి, 'ఏమైనా కొనుక్కోరా' అన్నాడు.

చాలా రోజులు ఇలా గడిచాయి. రంగడి ఆదాయం బాగానే వుంది. బాగానే ఏం ఖర్మ? ఊహించిన దానికన్నా పదిరెట్లు ఎక్కువే వుంది. కుర్రాడు కూడా దీనికి అలవాటు పడ్డాడు. రోడ్డుపక్కన అలాగే కదలకుండా పడుకుని జరిగే తంతు చూస్తూ వుండేవాడు.

ఉన్నట్టుండి ఊహించని పరిస్థితుల్లో ఇరుక్కుంటే మనుష్యులు ఎలా బెదిరిపోతారో, మొహంమీద పెంకులా వేసుకున్న గాంభీర్యపు ముసుగు ఫెళ్ళున విరిగిపోయి, అసలు రూపం ఎలా బయటపడుతుందో ప్రత్యక్షంగా గమనించేవాడు. బాగా ధైర్యవంతుల్లాగా కనపడేవారూ, రౌడీలా వున్న వారుకూడా ఆ సమయంలో షాక్‌లోకి వెళ్ళిపోయేవారు కొంతమందైతే ఏడ్చేసేవారు. మనుష్యుల్ని అంత చిన్న వయసులోనే గమనించటం నేర్చుకున్న ఆ కుర్రవాడికి, అప్పుడే మనుష్యుల బలహీనతలు అర్థమయ్యాయి. అంతేకాదు. మనుష్యుల్లో కేవలం నూటికి ఒకరిద్దరే ధైర్యవంతులుంటారు. పరిస్థితులు ఎంత ఎదురు తిరిగినా, ప్రపంచం వ్యతిరేకమైనా, కష్టాలన్నీ ఒక్కసారిగా ముంచుకువచ్చినా బెదరకుండా వుండగలిగేవాళ్ళు! ....అంత ప్రపంచమూ ఆ కుర్రవాడికి ఆ రోడ్డుమీద ఆ క్షణం కనపడేది. మనుష్యుల స్వరూపాలు నగ్నంగా బయటపడేవి. రోడ్డుమీద పడుకున్న ఆ పావుగంటలోనూ అతడు ఏ పాఠశాలా నేర్పలేని పాఠాలన్నీ నేర్చుకున్నాడు. ఆ పాఠాలన్నీ మనుష్యుల గురించి!.

ఆ సమయంలోనే అతడు ఒక విషయం నేర్చుకున్నాడు. ఈ మనుష్యులకి ఏ మాత్రం విలువ నివ్వక్కర్లేదు. చాలా అల్పప్రాణులు వీళ్ళు. తమ బలహీనతలు,

చెక్కేపే చెక్కా

ఓ అపీల్‌దేవ్ డాక్టర్ దగ్గర కొచ్చాడు.

"రోజూ రాత్రి క్రికెట్ కలలోకి రాక తప్పటం లేదండి! ఎప్పుడూ నేను టెస్ట్ మాచ్ ఆడుతూంటటమో, రంజీ ట్రోఫీ ఆడటమో, లేక వన్ - డే ఇంటర్నేషనల్ ఆడుతూంటటమో ఏదొకటి- కానీ కేవలం క్రికెట్ ఒక్కటే- కలలో కొస్తుంది. క్రికెట్, క్రికెట్, క్రికెట్ - రోజూ రాత్రుళ్ళు వరుసగా క్రికెట్! ఇదే నాకు వర్రీగా ఉంది!"

"బహుశా రాత్రింబగళ్ళు నువ్వు క్రికెట్ గురించి ఆలోచిస్తూండటం వల్లే అలా జరుగుతోంది! ఓ పని చేయండి! ఇవాళ్టినుంచీ నిద్రపోయే ముందు మీ ప్రియురాలిని తల్చుకోండి! దాంతో మీ ప్రియురాలే కలలోకి రావచ్చు!" అన్నాడు డాక్టర్.

"అపీల్ చిరాకుగా లేచి నిలబడ్డాడు."

"అలాగయితే - నేను బాటింగ్ చేసే ఛాన్స్ పోదూ ?"

తమ భయాలు. తమ ఆందోళనలు దాచుకోవటం కోసం ముసుగు వేసుకుని గంభీరంగానో, నవ్వుతూనో బ్రతుకుతూ వుంటారు. అవతలి వ్యక్తుల్లోని బలహీనతల్ని గుర్తించి, తాము అవతలి వాడికన్నా గొప్పవాడిమని సంతృప్తిపడుతూ వుంటారు.

ఈ విషయం తెలుసుకున్న తరువాత ఆ కుర్రవాడు నవ్వూ, ఏడుపూలాటి భావాలకి అతీతుడయ్యాడు. మానసికంగా బలిష్టుడయ్యాడు. దాన్ని నిరూపించే సంఘటన ఒకటి ఆర్నెల్ల తరువాత జరిగింది.

ఒకరోజు ఒక జీపు క్రింద దూకాడు.

జీపు ఆగింది.

అందులోంచి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దిగాడు....కొన్ని రోజులుగా ఒకేవిధమైన ఆక్సిడెంటు ఆ 'హై-వే' మీద జరగటంతో అతడు స్వయంగా పర్యవేక్షించటానికి వచ్చాడు. ఆ విషయం తెలియని ఇద్దరూ ట్రాప్‌లో ఇరుక్కుపోయారు.


ఒక పోలీసు లాఠీతో కొట్టి కుర్రాణ్ణి రోడ్డు మీదనుంచి లేపి లాక్కొచ్చాడు.

రంగడు మాయమైపోయాడు.

ఎంత వెతికినా దొరకలేదు. కుర్రవాణ్ణి పోలీసు స్టేషనుకి తీసుకెళ్ళారు. రంగడి ఆచూకి కోసం కొట్టారు. వాడు నోరు విప్పలేదు. లాఠీ విరిగింది. వాడు ఏడవలేదు.

మూడు రోజుల తరువాత, ఇంకేం చెయ్యలేక, శవంలా వున్న వాడిని బైటికి వదిలేసారు.

రంగడు వాడిని కౌగిలించుకున్నాడు. తన గురించి చెప్పనందుకు. వెన్ను



తట్టాడు. పొగిడాడు. కుర్రాడు మాత్రం నిర్వికారంగా అలాగే వుండిపోయాడు. తట్టులేచిన చెర్మం పెట్టే బాధకి, వెన్నుతట్టు ఇచ్చే అభినందనలకి అతీతంగా అప్పటికే వాడు వెళ్ళిపోయాడు.

మరొక్క సంఘటనతో అతడికి ఈ మనుష్యులమీద పూర్తిగా నమ్మకం పోయింది.

పోలీసు సంఘటన తరువాత రంగడు వాడిని కాస్త గౌరవంగా చూడటం మొదలు పెట్టాడు. ఒక్కసారి పడితే ఇంతకుముందు అయిదు రూపాయలు ఇచ్చేవాడు- ఇప్పుడు పది ఇస్తున్నాడు అదీ తేడా.

అప్పటికి మూడు రోజుల్నుంచి తుఫాను. సూర్యుడు బయటకు రావటంలేదు పగలు కూడా చీకటిగానే వుంది..

రంగడి బిజినెస్ పోయింది!

కార్లు తోలేవాళ్ళు చాలా నెమ్మదిగా నడుపుతున్నారు. అప్పటికి కుర్రవాడు రెండుమూడుసార్లు ప్రయత్నం చేసారు. కానీ వాళ్ళు బ్రేక్‌వేసి ప్రమాదాన్ని తప్పించి కుర్రాణ్ని తిట్టి వెళ్ళిపోయారు.

....మూడోరోజుకి రంగడికి పిచ్చెక్కింది, నరమాంసం రుచిమరిగిన పులికి మూడ్రోజులపాటు ఏమీ దొరక్కపోతే ఎలా అవుతుందో, డబ్బు రుచిమరిగిన రంగడి పరిస్థితి అలావుంది.

అంతలో వాళ్ళ అదృష్టాన్ని పరిశీలిస్తున్నట్టు ఎదురుగా ఒక వాహనం కనపడింది.

అది ఒకలారీ! కుర్రాడు రంగడి మొహంలోకి చూసాడు.

అంతకు ముందెప్పుడూ వాళ్ళు లారీమీద ప్రయోగం చెయ్యలేదు. లారీవాళ్ళ దగ్గిర అంతగా డబ్బులుండవు. అదీగాక లారీని ఇట్నుంచిఅటు దాటి వెళ్ళి పడటం కష్టం.

"నువ్వు ఎక్కడ చనిపోతావో, ఎలా చనిపోతావో, నిర్ణయించడం నీ చేతుల్లో లేదు.

కానీ, నువ్వు ఎలా బతకాలో నిర్ణయించు కోవడం మాత్రం నీ చేతుల్లోనే ఉంది."

"జోన్ బీజ్"

* * *

ఆ విమానంలో ప్రయాణం చేస్తున్న వాళ్ళెవ్వరూ, ఆ రోజున, అక్కడ, ఆ విధంగా మృత్యువుతో ముఖాముఖీ మంతనాలు జరప వలసి వస్తుందని కలలో కూడా అనుకుని ఉండరు.

మేఘాల్లో తుపాకి గుండులా దూసుకు పోతున్న ఆ విమానాన్ని హైజాక్ చెసి దారి మళ్ళించారు కొందరు. ఇరవైనాలుగు గంటల లోగా తాముచెప్పిన షరతులన్నిటికీ ఒప్పుకుని, పదికోట్ల రూపాయలు చెల్లించకపోతే విమానాన్ని సిబ్బందీ, ప్రయాణీకులతో సహా పేల్చేస్తామని అల్టిమేటమ్ ఇచ్చారు.

"మిమ్మల్ని చూస్తే చాలు– మనదేశమంతా కరువు కాటకాలతో నిండ పోయిందనుకుంటారు అందరూ!" అన్నాడు బెర్నార్డ్‌షాతో.

షా నవ్వేసి "నిజమే! అయితే మీ ఆకారం చూస్తే ఆ కరువు కాటకాలెందుకేర్పడ్డాయో వెంటనే తెలిసిపోతుంది వారికి..." అన్నాడు సీరియస్‌గా

రంగడు డబ్బుకోసం తహతహ లాడుతున్నాడు. దూకమన్నట్టు తలూపాడు వాడు దూకాడు.

తడిసిన రోడ్డుమీద బ్రేకులు పడలేదు. ఏవో విరిగిన చప్పుడు. పెద్ద ఆర్తనాదం....

లారీ ఆగకుండా వెళ్ళిపోయింది.

రంగడు తుప్పల్లోంచి బయటకొచ్చి, పరుగెత్తుకుంటూ రోడ్డుకు అవతలి వైపుకి వెళ్ళి చూసాడు.

రక్తపు ముద్దలో పడుకున్నాడు వాడు. వంగిచూసాడు. ఎనిమిది చోట్లకి తక్కువ కాకుండా విరిగివుంటాయి. ఎముకలు!!! శ్వాస ఆడుతూందో లేదో తెలీదు.

బ్రతికినా– ఆ కుంటి కాలితో– ఒంటి చేత్తో తనకి ఉపయోగపడని వాడు.

ఇప్పుడు ఆస్పత్రికి తీసుకెళ్తే, ఆ ఆక్సిడెంట్‌తో మొత్తం పోలీసులు కూపీ అంతా బయటకు లాగవచ్చు అందులో ఈ కుర్రవాడు వాళ్ళ రికార్డుల్లో ముందేవున్నాడు. అందుకని వీడిని ఆస్పత్రికి తీసుకు వెళ్ళటం తనకి ప్రమాదం.

అర్థ శాస్త్రంలో "కృతజ్ఞత" అన్నమాటకి అర్థంలేదు.

పోలీసులు ఎన్నికొట్టినా నోరు మెదపకుండా తనని రక్షించినవాడు ఈ కుర్రాడు. తనకింత కాలం సాయంచేసిన వాడు ఈ కుర్రవాడు. అయినా అటువంటి కృతజ్ఞతేమీ లేకుండా రంగడు వాడిని వదిలేసి వెళ్ళిపోయాడు... కేవలం తనకివాడు ఇకముందు ఉపయోగపడడు.... అంతే.

వర్షం కురుస్తూనే వుంది.

పకృతి రోదిస్తున్నట్టు...

మాత అయిన భూమాత వడిలో ఆ కుర్రాడు స్పృహతప్పి పడివున్నాడు. మల్టిపుల్ ఫ్రాక్చర్లతో, నీటితో తడిసిన రక్తం వంటిమీదనుంచి ప్రవహిస్తుండగా–

అలా రోడ్డుపక్క–

అర్థరాత్రి....

....రోడ్డుమీద వాహనాలు తిరుగుతూనే వున్నాయి. డొంకలో జీవచ్ఛవంలా పడివున్న ఆ కుర్రవాడిని ఎవరూ పట్టించుకోలేదు.

(ఇంకా వుంది)



తెలుగు చిత్ర సీమకి మరో టాలెంటెడ్ విలన్.

"అంధాకానూన్" హిందీ చిత్రంలో ఓ చిన్న విలన్ పాత్ర ద్వారా చలన చిత్ర సీమకు పరిచయం అయిన వేణూ బెనర్జీ, ఇంక్విలాబ్ హిందీ చిత్రంలో మరో ముఖ్య పాత్రను పోషించారు.

"నాయ్యం మీరేచెప్పాలి" చిత్రంలో ముఖ్య విలన్ పాత్రధారిగా తెలుగు చిత్ర రంగంలో ప్రవేశించి, చక్కటి హావ భావాలతో తన నటనా శక్తిని పూర్తిగా ప్రదర్శించారు. త్వరలో "టెర్రర్" చిత్రం, తాతినేని రామారావు దర్శకత్వంలో శ్రీ రాజ్య లక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రం, మరో రెండు చిత్రాల్లో నటిస్తున్న ఈ యువనటుడు తెలుగులో ప్రస్తుతం చక్కటి విలన్ లేని లోటును తీరుస్తాడని ఆశిద్దాం!

కంప్యూటర్ టీజింగ్

బహుమతి పొందిన ప్రశ్న.

వా(డేవు. ఎమ్. రాజు

బొంబాయి-89

* ప్ర. మన ముఖ్యమంత్రిగారూ వారి పార్టీలో ఉన్న ఇతరసినీనటులూ (వారికి రెమ్యూనరేషన్ లేకుండా) ఏడాదికి 3,4. సినిమాలుతీస్తూ ఆ ఆదాయంతో కొన్ని సంక్షేమకార్యక్రమాలు చేపట్టవచ్చుగదా?

○ జ. ఇప్పుడు వారు చేస్తోందదే! ఎటొచ్చీ షూటింగ్ లేని సినిమాలు.

ఈ. శ్రీనివాసరావ్, తెనాలి.

ప్ర వంద ఉత్తరాలు ప్రచురింపబడిన మా మిత్రుని సన్మానించాలనుకుంటున్నాము. ఏ బిరుదు ఇవ్వాలో?

○ జ. "ఈ. శ్రీనివాసరావ్" అన్న బిరుదు.

ఆర్. నరసింహారావు

నంద్యాల్.

* ప్ర. 15 పైసలూ + ప్రశ్నించే తెలివీ = బహుమతీ. నిజమేనా కంప్యూటర్?

○ జ. నిజమేకానీ, ప్రశ్నించే తెలివి కాదు. మంచి సమాధానం రాబట్టుకొనే తెలివి.

కోపూరి రవికుమార్, తెనాలి.

* ప్ర. సమాజంలోని సాంఘిక సమస్యలకు ఉదా: వరకట్నం, కులమత బేధాలు గురించి వ్రాస్తున్న మన రచయితలు, ఎంతవరకూ ఆచరిస్తారు?

○ జ. తమ రచనలకు ఇబ్బంది కలుగనంతవరకూ.

ఎ. శ్రీనివాసరావ్, నల్గొండ.

* ప్ర. ప్రజలంతా కాషాయ వస్త్రాలు ధరిస్తే?

○ జ. కాషాయ వస్త్రాలకు రేషన్ పెట్టాల్సి వస్తుంది.

వి. ప్రసాద్, ఏలూరు.

* ప్ర. వరకట్న సమస్య అంతమెప్పుడు?

○ జ. వరులు అంతరించినప్పుడు

బట్టు శ్రీనివాస్, జగిత్యాల.

* ప్ర. సినిమాలలో హీరోలు ముసలివాళ్ళు ఉంటారు. హీరోయిన్లు ముసలివాళ్ళుండరెందుకని?

○ జ. స్త్రీలు ముసలి వారు అవరు కాబట్టి....

వి. ఆంజనేయులు, ఏలూరు.

* ప్ర. ఈ విశ్వ'ం' యొక్క అంతం ఎక్కడ?

○ జ. 'సున్నా' దగ్గర.

ఎ. సత్యనారాయణ, ఖమ్మం.

* ప్ర. వకీలీ సెక్స్ స్పెషలిష్టులకి గుణపాఠం చెప్పేదెలా?

○ జ. సెక్స్‌ని జాతీయం చేయడం ద్వారా!

ఎమ్. వెంకటేశ్వరరావు,

ఖమ్మం.

* ప్ర. "సిగరెట్ స్మోకింగ్ ఈజ్ ఇంజూరియస్ టు హెల్త్" అనే హెచ్చరిక బదులు ప్రభుత్వం సిగరెట్ కంపెనీలను "Ban" చేయవచ్చుగదా?

○ జ. Ban చేసిన వస్తువులకు మన దేశంలో గిరాకీ ఎక్కువవుతుంది కాబట్టి.

బూర్లె సత్యనారాయణప్రసాద్

బాపట్ల.

* ప్ర. మనదేశంలో పార్టీలన్నీ "పేదలకే అంకితం" అంటున్నాయి గదా! అదే అమెరికాలోలా ఎక్కువమంది ధనవంతులైతే ఎవరికి అంకితమవుతాయి?

○ జ. అమెరికాకి.

వై. మురళీకృష్ణ, రాజమండ్రి.

* ప్ర. రాష్ట్రపతి అంటే ఎవరు? ఆయన ఏంచేస్తూ ఉంటారు?

○ జ. మన దేశం కోసం విదేశీ పర్యటన చేస్తూ ఉంటారు.

ఎ. కె. హుస్సేన్, తెనాలి-2.

* ప్ర. నేను, నీవు, అతడు, ఆమె అన్నట్లు... నీదేశం, అతని దేశం, ఆమె దేశం అంటూంటే రాబోయే కాలంలో మనదేశం ఎలా ఉంటుంది?

○ జ. ప్రస్తుతం మనదేశమున్నట్లు ●

● ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఒకటిఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డు వెనుక వ్రాయటం మర్చిపోకండి.

—ఎడిటర్

(1) డబ్బు - డబ్బు—	యండమూరి వీరేంద్రనాథ్.
(2) యుగాంతం—	" "
(3) హ్యూమరాలజీ—	యర్రంశెట్టి శాయి
(4) నవ్వూ నవ్వించు—	" "

కుక్కబుద్ధి

శంకరమంచి పార్థసారధి

లాయరు వినాయకరావు భోజనంపూర్తి చేసి, వాకింగ్ నెపం పై వీధిలో కొచ్చారు.

ఆయనకి లాయరుగా మంచి ప్రాక్టీసుంది. అందుచేత రెండు చేతులా సంపాదనవుంది. సిటికి నడిబొడ్డుసరెండు అంతస్థులభవనంవుంది ఇవికాక, ఒకకారు, ఇద్దరు భార్యలు, ముగ్గురు, పిల్లలు రెండో భార్య కింకా భాగ్యంకల్గలేదు) కూడా వున్నారు.

ఆయన ప్రతిరోజు రాత్రి ఎనిమిదింటి కల్లా మరుసటి రోజు కేసుల వివరాలన్నీ ఒక్కసారి చూసుకుని, భోజనం పూర్తి చేసి, అనింద్యుడి లాంటి అల్సేషన్ కుక్కని చేత్తో పుచ్చుకుచి, వాకింగుకని ఇంట్లో చెప్పి, చిన్నింటికి బయలుదేరుతాడు

అసలు చిన్నిల్లంటూ స్థాపించుకున్నది గూడ ఇటీవలనే. తన వద్దకొచ్చిన ఆస్థి తగాదా కేసుని చాకచక్యంగా నిర్వహించి భర్త లేని భానుమతికి ఆస్థి సంక్రమించేలా జేసేరు. అక్కడితో లాయరుగా తనపని పూర్తయినా, వినాయకరావుగా ఇంకా పని మిగిలున్నట్లు, సలహాలు సంప్రదింపుల నెపంతో చేరువయ్యి. ఆమెని దారిలోకి మళ్ళించుకున్నారు. ఆమెకి ఒక ఫ్లాటు కొనిచ్చి అప్పటినుంచి మంచి చెడ్డా చూడసాగేరు.

ఆయనకి తన ఇంటి నించి భానుమతి ఫ్లాటుకి ఇరవై నిముషాల నడక. దారి పొడుగునా అనేక మంది ఆయనేకి విష్ చేస్తుంటారు. వాటినన్నిటిని చిరునవ్వుతో స్వీకరిస్తు, అల్సేషన్‌తో అలా ముందుకు సాగిపోతుంటే ఎంతో గర్వంగా, హుందాగా వుంటుందాయనకి.

ఆ రోజు ఇస్త్రీలుంగీ, తెల్లటి లాల్చి ధరించారు నోటినిండా కిళ్ళి, ఒక చేతిలో కుక్కని బంధించిన గొలుసు, రెండో చేతిలో రాజు ప్రమాణపు [కింగ్ సైజు] సిగిరెట్టులతో మహరాజులా సాగి పోతున్నారు భానుమతి ఫ్లాటు ఇంకా పది గజాలుంది-

అంతలో..........


ఆయన చేతిలో వున్న అల్సేషన్ దృష్టి, ఆ ప్రక్కగా చెత్తకుండీ ప్రక్కన కడుపు నింపుకుంటున్న ఆ వీధి కుక్క పై పడింది. వెంటనే బలంగా గుంజుకుని, మొరుగుతూ దానివైపుగా పరిగెత్తింది. పరాకు చిత్తగిస్తున్న వినాయకరావు తేరుకునే సరికి గొలుసుతో సహా అల్సేషన్ ఆవీధి కుక్క పైబడి కుమ్మేస్తోంది.

ఆయన తెల్ల మొహం పెట్టి వెర్రిగా చూస్తున్నాడు.

వీధి కుక్క భయంతో పరిగెత్తింది. దాన్ని వెంటాడుతూ అల్సేషన్ ఒక క్షణంలో రెండూ కనుచూపు కందకుండా మాయమైనాయ్.

అప్పటికేమిగతా ఫ్లాట్సులోని పాత్రికేయులు జరుగుతున్న పార్సుని పరమానంద భరితంగా చూస్తు ఇటీవలి టి.వి ప్రోగాముల కన్నా ఇదే బ్రావుందన్న నిర్ణయాని కొచ్చేస్తున్నారు.

వినాయకరావు చాలా యిబ్బందిగా ఫీలయ్యి ఏం చెయ్యాలో తెలీక, మెల్లిగా



భానుమతి ఫ్లాటులో కెళ్ళి తలుపు మూసేరు....


ఒక గంట తర్వాత, వినాయకరావు బయటి కొచ్చి గృహస్ముఖులైనారు. పదడుగులువేసి దూరాన కన్పిస్తున్న దృశ్యాన్ని చూసి అలాగే నిల్చుండిపోయారు. గంటక్రితం అరుచుకుని, కాట్లాడుకుని, కుమ్ములాడుకున్న వీధి కుక్క, అల్సేషన్లు చాలా సామరస్యంగా దూరాన్నించి వస్తున్నాయ్. ఇంతకు మునుపటి ద్వేషం, వైరం, కన్పింతకి పోగా స్నేహం, ఆప్యాయత తృప్తి గమనించి ఆయన విసుగ్గా మొహం చిట్లించారు.


వీధి కుక్క కుండీ చాటుకి తప్పుకుంది అల్సేషన్ యజమాని దగ్గిర కొచ్చి, ఆయన పాదాలు నాకుతూ నిల్చుంది.

వినాయకరావుకి అది చేసిన గూండా పని అర్థమైంది. దాని మెడకున్న ఇనుప గొలుసుని తిరిగి చేతిలోకి తీసుకుంటూ, "వెధవ కుక్క బుద్ధి పోనిచ్చుకున్నావు గాదు" అంటూ దాన్ని బలంగా డొక్కలో ఒక తాపు తన్నేరు అది బాధ పల్ల "కుయ్యో కుయ్యో" మంది

దాని కుయ్యో మొర్రోలకికవీశ్వరులెవరైనా భాష్యం చెప్పగల్గితే, ఆయన పరిస్థితి ఏమయ్యేదో ఏమోమరి!

కాని అటువంటి ప్రమాదం సంభవించనందున ఆయన తిరిగి బింకంగా, హుందాగా, గౌరవంగా, అల్సేషన్ సమేతుడై ఇంటిదారి పట్టేరు. ○


* లవ్ సామ్రాజ్యం * మల్లిక్
అయ్ లవ్ య్యూ రా... రా... రా... రాధే కదూ !!
భార్యని ప్రేమించొచ్చు-తప్పులేదు గానీ సుబ్రావ్... మరీ అతిగా ప్రేమించకూడదోయ్...
నువ్వంటే మోజు తీరిపోయిందని ఎందుకనుకుంటున్నావో నాకర్థం కావట్లేదు అనూ...
ఆ ఎదురింటమ్మాయ్ నీకు కోడలౌతుంది నాన్నా....


* కోర్టు పక్షులు * మల్లిక్
ఆర్డర్... ఆర్డర్...
సర్లెండి... తమరడిగినంత ఫీజే ఇస్తాగానీ... కోర్టులో గూడా ఇట్టాగే వాదించండి మరి...
గీత మీద ప్రమాణం జేసి తమరు నిన్ను చెప్పమని నాతో చెప్పినట్టే చెప్తాను .... సొంతంగా యేవీ చెప్పను.
పెళ్లాం కూర్లో ఉప్పు ఎక్కువేస్తుందని చెప్పినంతమాత్రాన విడాకులిస్తారయ్యా...

అత్రంశెట్టి కాలని

శ్యామరావ్-28 బడ్జెట్ భాగోతం

మోపెడ్ అమ్మిన తరువాత కొద్ది రోజుల వరకూ శాయీరామ్ ఎవరికీ కనిపించ లేదు. కాలనీ మీటింగ్‌లు కూడా రెండు వారాలపాటు నిర్వహించకుండా వదిలేసాడు. రెండు ఆదివారాలపాటు మమ్మల్ని సుఖంగా నిద్రపోనిచ్చినందుకు మేమెంతో ఆనందించాం గానీ మా ఆనందం ఎక్కువ కాలం నిలవ లేదు. మూడో ఆదివారం కొంప మునిగిపోయినట్టు అందరిళ్ళకూ వెళ్ళి మీటింగ్‌కు తరుముకొచ్చాడు.

"ఇప్పుడు మీటింగ్ దేనికిట?" కోపం అణచుకుంటూ శాయీరామ్ నడిగాను.

"ఎందుకేమిటి? వచ్చే శనివారమే బడ్జెట్ వస్తోంది."

"అయితే మనకేమిటి హడావుడి?"

దానికి శాయీరామ్ జవాబు చెప్పకుండా మిగతా వాళ్ళందర్నీ పిలిచి, నన్నో తెలివి తక్కువ వాడిలా చూపిస్తూ "చూశారా! ఎడ్యుకేటెడ్ అయున్నా కూడా ఉదయార్కర్‌కు బడ్జెట్ విలువ తెలీదు మన కాలనీలో ఈ ఒక్క ఉదయార్కరే కాదు. ఇంకెంతోమంది అజ్ఞానులున్నారు. అలాంటి వాళ్ళను నిద్ర మేల్కొలపటానికే మనం ఇక్కడ సమావేశమయ్యాం!" అన్నాడు,

అందరూ నావేపు జాలిగా చూశారు

"బడ్జెట్ విలువ తెలీదా?" అన్నట్లు నవ్వారు.

నేనిక లాభం లేదని సైలెంటయిపోయాను. శాయీరామ్ మైక్ ముందు కొంచెం హడావుడి చేశాక రంగారెడ్డి ఉత్సాహంగా మైక్ అందుకున్నాడు.

"సోదర సోదరీమణులారా! ఇన్ని సంవత్సరాలుగా మనం ఎప్పుడూ బడ్జెట్ గురించి పట్టించుకోలేదు. అందువల్ల మనం ఎంత నష్టపోతున్నామో ఎలా నష్టపోతున్నామో మీకెవరికయినా తెలుసా? ఉదయార్కర్‌గారూ! మీకు తెలుసా?" అడిగాడు నన్ను.

"తెలీదు!" అన్నాను మొఖమాటం లేకుండా.

"గోపాల్రావ్‌గారూ, మీకు తెలుసా?"

"కొంచెం తెలుసుగానీ- మర్చిపోయాను" అన్నాడు గోపాల్రావ్ తప్పించుకుంటూ.

"జనార్ధన్‌గారూ మీకు తెలుసా!"

"తెలీదు-"

రంగారెడ్డి విజయ గర్వంగా అందరి వేపూ చూశాడు.

"కానీ నాకు తెలుసు!" అన్నాడు చిరునవ్వుతో. అందరం రంగారెడ్డివంక ఈర్ష్యగా చూశాము.

మాకు తెలీని విషయాలన్నీ అతనికెలా తెలిశాయా అని. "తెలుస్తే చెప్పు త్వరగా!" అన్నాడు.

"నాకు తెల్సిందదికాదు! మీకెవ్వరికీ ఏమీ తెలీదన్న విషయం నాకు తెలుసు. చిరునవ్వుతో అన్నాడు రెడ్డి.

"సంగతేమిటంటే మన కాలనీ శ్యామ్రావ్‌గారు ఏం చేశారనుకున్నారు? కిందటి బడ్జెట్ ముందురోజు గదినిండుగా సబ్బులు కొనుక్కొచ్చి ఇంట్లో పెట్టుకున్నారు. మర్నాడు బడ్జెట్ చూస్తే ఏం జరిగింది అనుకున్నారు? ఒకో సబ్బుమీద పావలా చొప్పున టాక్స్ పడింది. అంటే శ్యామ్రావ్‌కి ఎంత లాభం కలిగిందో మీరే చూడండి! గదినిండా ఉన్న సబ్బులన్నీ కొంచెం చౌక ధరకు మన కాలనీ వాళ్ళందరికీ అమ్మి వేల రూపాయలు సంపాదించాడు-"

అందరు మొఖ మొఖాలు చూచుకున్నాం.

శ్యామ్రావ్ సబ్బులమ్మితే కొన్నాం గానీ- దానివెనుక ఈ కథ ఉందని మాకు తెలీలేదు. తన అన్నకొడుకు సబ్బుల కంపెనీలో రిప్రజెంటేటివ్ అనీ అంచేత ఓ అయిదు పైసలు తక్కువకు కొనుకుతున్నాయనీ మా అందరికీ అర్ధం చెప్పాడు. అది మేము కూడా నమ్మేశాము.

"కనుక సోదరులారా! రేపు శనివారం వస్తున్న బడ్జెట్‌కి ముందే మనం కూడా తెలివిగా కొన్ని వస్తువులు కొనేసి స్టాక్ పెట్టినట్లయితే- మనందరికీ ఎంత లాభమో ఒక్కసారి ఆలోచించండి."

అందరూ ఒక్కసారి ఆలోచించే సరికి గుండెలు బాదుకో బుద్దేసింది ఆడాళ్ళల్లో పెద్ద ఎత్తున కలవరం చెలరేగింది.

"ఈ విషయం మనకు తెలీనే తెలీదు పిన్నిగారూ! చూశారా- మన కాలనీలో ఉండటం వల్ల మనకెన్ని విషయాలు తెలుస్తున్నాయో- నేనూ మా రెండు

బోంబే డయింగ్

వారు సమర్పిస్తున్న శీర్షిక



"అల్మారాల నిండుగా బట్టల సబ్బులు కొని పెట్టేస్తాను."

"నేను చింతపండు కొంటాను-"

"మీరేం కొంటారు పార్వతమ్మగారూ"

"స్టీలు గిన్నెలు." అందామె.

తమలో తాము చర్చించుకోవడం పూర్తయ్యాక జనార్ధన్ మైక్ ముందు కొచ్చాడు.

"నా ప్రియమైన తెలుగు ప్రజలారా!' అన్నాడు సినిమా ఫక్కీలో! మీకో విషయం చెప్పడం మర్చిపోయాను. జనార్ధన్ ఇటీవల కొంచెం ఎన్టీఆర్‌ని అనుకరిస్తూ మాట్లాడడం- హావభావాలు ప్రదర్శించటం చేస్తున్నాడు. అతనలా చేయడానికి కారణం ఏమిటంటే- ఎన్టీఆర్ ఎలాగూ సినిమా ఫీల్డు వదిలేశాడు కాబట్టి ఆ స్థానం అలా ఖాళీగానే ఉంది కాబట్టి సినిమాల్లో ఎన్టీఆర్ వేసే హీరోపాత్రలు తనకు లభించే అవకాశం ఉంటుందని ఎవరో చెప్పారుట,

"ముక్కు పచ్చలారని చిన్నారి ముద్దు బిడ్డలారా? తెలుగింటి వెలుగులు నా ప్రియమయిన ఆడపడుచులారా!"

ఆ మాటతో ఆడాళ్ళందరూ తప్పట్లు కొట్టారు.

మాకు మతి పోయినట్లయింది. ఒకే ఒక్క డైలాగ్‌తో మా కాలనీ ఆడాళ్ళందరి అభిమానం సంపాదించాడే అని.

"నేను మన కాలనీ ప్రసిడెంటు అయిన దగ్గర్నుంచీ అనుక్షణం, క్షణం క్షణం, ప్రతిక్షణం- మీకేం సేవ చేయగలనా అని ఆలోచనలు పునఃరాలోచనలు చేస్తున్నాను. ఇన్నాళ్టికి ఇప్పుడా అవకాశం లభించింది!"

మళ్ళీ ఆడాళ్ళందరూ తప్పట్లుకొట్టారు

"ఈ బడ్జెట్ పెరిగే ధరలు సాధారణంగా మనలాంటి మధ్యతరగతి ఫామిలీస్ అందరికీ శాపం! కానీ ఈ శాపాన్ని వరంగా మార్చుకునేందుకు నేను సహాయం చేస్తాను. ఢిల్లీలో ఫైనాన్స్‌మినిస్ట్రీ బడ్జెట్ సెల్‌లో మా పిన్ని కొడుకు పని చేస్తున్న విషయం మీకెవరికీ బహుశ తెలిసుండదు. నిన్నటివరకూ నాకూ తెలీదనుకోండి. అది వేరేవిషయం. వాడితో ఫోన్లో మాట్లాడాను. బడ్జెట్ ప్రజెంట్ చేయడానికి ఓ రోజు ముందు- అంటే



శుక్రవారం సాయంత్రం మనకు ఏమేం వస్తువుల ధరలు పెరుగనున్నదీ రహస్యంగా ఫోన్‌లో ఇన్‌ఫర్మేషన్ అందిస్తానని ప్రామిస్ చేసాడు. మనకా ఇన్‌ఫర్మేషన్ అందగానే మనమంతా ఆ వస్తువులు మన ఆర్థిక శక్తికొద్దీ కొని స్టాక్‌చేసి పారేస్తే- మనమూ వాడుకోవచ్చు- ఇంకా లాభానికి బయట అమ్ముకోవచ్చు కూడా-"

అందరూ తప్పట్లు కొట్టారు. ఈసారి మగాళ్ళందరూ కూడా తపట్లు కొట్టడం నాకు ఆశ్చరం కలిగించింది.

శుక్రవారం వరకూ కాలనీ వాళ్ళందరూ చాలా హడావుడిగా రోజులు గడిపారు. చాలామంది బ్యాంకుల్లో దాచుకున్న డబ్బంతా విత్‌డ్రాచేసి రడీగా పెట్టుకున్నారు. బ్యాంక్ బాలెన్స్ లేని వాళ్ళు నగలు బాంకులోపెట్టి డబ్బు తీసుకున్నారు.

ఇంకొంతమంది బంధువుల నుండి అప్పులు తీసుకున్నారు.

శుక్రవారం సాయంత్రం వచ్చేసింది.

గోపాల్రావ్, కాయీరామ్, రంగారెడ్డి యాదగిరీ, నేనూ, జనార్థన్ కలిసి మాకు తెలిసిన ఓ ఫోనవున్న ఓనర్ ఇంటికెళ్ళి కూర్చున్నాము.

సాయంత్రం ఏడుగంటల తర్వాతఢిల్లీ నుంచీ ఫోన్ వచ్చింది. జనార్థన్ ఫోన్ అందుకున్నాడు. ఓ చేతిలో పెన్నూ మరో చేతిలో అప్పుడే కొత్తగా కొన్న నోట్ పుస్తకం పట్టుకూర్చున్నాడు గోపాల్రావ్.


"రాసుకో." అన్నాడు జనార్థన్ హడావుడిగా. "టూత్‌పేస్ట్‌లు-'' గోపాల్రావ్ చకచక రాసేసాడు.

"నెక్ట్స్ టేబిల్ ఫాన్లు- ఆ తరువాత సబ్బులు- వనస్పతి- అయిదు నిమిషాల పాటు లిస్ట్ చదివాడు.

అందరం ఆలోచనలో పడ్డాం.

అప్పటికప్పుడే లిస్ట్ కాపీలు తయారయాయ్.

"ఇంక ఆలస్యం ఎందుకు పదండి- అన్నాడు కాయీరామ్. అందరం వెంటనే మార్కెట్‌కి పరుగెత్తాం.



నేను మాత్రం వీలయినంత టూత్ పేస్ట్‌స్టాక్ మా ఇంట్లో నింపేయాలని నిర్ణయించుకున్నాను

ఆ రాత్రి పదిగంటల వరకూ మా కాలనీలోకి రిక్షాల్లో రకరకాల వస్తువులు చేరుతూనే ఉన్నాయ్. మిగతా రాత్రి కూడా ఎవ్వరికీ నిద్ర పట్టినట్లు లేదు. అందరిళ్ళల్లోనుంచీ చాలా ఎగ్జయిటింగ్‌గా మాటలు వినబడుతూనే ఉన్నాయ్.

తెల్లారిపోయింది. అందరం ఆఫీస్‌కి శెలవు పెట్టి మధ్యాహ్నంనుంచీ రేడియో దగ్గరే కూర్చున్నాం.

సాయంత్రమయ్యేసరికి బడ్జెట్ వివరాలు ఒక్కొటొక్కటే బయటికొస్తుంటే అందరి గుండెల్లోనూ ఆందోళన మొదలయింది.

జనార్థన్‌కి ఫోన్‌లో వచ్చిన లిస్ట్‌లోని వస్తువుల ధరలేమాత్రం పెరగలేదు. అందరి మొఖాలు పాలిపోయాయ్ కొంతమంది ఆడంగులు గట్టిగా ఎవర్నో తిట్టడం; శాపనార్థాలు పెట్టటం స్పష్టంగా వినిపిస్తూనే ఉంది.

మా ఆవిడ దిగులుగా వచ్చింది టి.వి దగ్గర్నుంచీ!


"ఇప్పుడా రెండువేల రూపాయల టూత్ పేస్ట్ ఏమిటి చేయటం?" అంది గాబరాగా.

అప్పుడే జనార్థన్ భార్య వచ్చింది మా ఇంటికి.

వాళ్ళ పిన్నికొడుకు మాటలు నమ్మవద్దని మొత్తుకుంటూనే ఉన్నాను అక్కయ్య గారూ! వింటేనా? ఇరవై టేబుల్ ఫాన్లు కొనుక్కొచ్చి ఇంట్లో పడేశారు. ఓగదంతానిండి పోయాయవి. ఇల్లు ఇరుకయింది. ఇప్పుడా ఫాన్లు ఏం చేయాలి?" ఏడుపుఆపుకుంటూ అందామె.

మరి కాసేపటికి యాదగిరి వచ్చాడు.

"క్యాపరేషానీ హైయారో! జనార్థన్న మాట భరోసా మీదికెళ్ళి సబ్బులు కొనిపెట్టినా! నాభార్యేంచేసిందో ఇన్నావు? నీయవ్వ -నాకెరుకలేకుండ చింతపండు వందకిలోలు తెచ్చి స్టాక్ పెట్టింది! బడ్జెట్‌లో చింతపండు ధర ఏడయినా పెరుగుతాదివయ్యా?"



ఆరాత్రికల్లా మరెన్నో ఆసక్తికరమైన వివరాలందాయ్. చాలామంది కాలనీ ఆడాళ్ళు కాలనీలో చెలరేగిన పుకార్లు నమ్మి గాజులు, పౌడర్లు, స్నోలు, బొట్టు బిళ్ళలు. కొంతమంది కూరగాయలు కూడా కొనేసి స్టాక్ పెట్టారుట.'

జనార్థన్ ఎవరికీ కనిపించలేదు. ఎంతో మంది అతనింటికి వెళ్ళినా ఇంట్లో కనిపించలేదుట! ఎక్కడికెళ్ళాడు ఎవరికీ తెలీదన్నారు. మిగతా రాత్రంతా కూడా ఇంట్లో స్టాక్ ఏంచేసుకోవాలో తెలీక దిగులుతో ఎవ్వరూ నిద్రపోలేదు.

మర్నాడు ఉదయం శాయిరామ్ పరుగుతో వచ్చాడు.

"చూశావా గురూ! ఉప్పుధర తెగ పెరిగిపోయింది! మనం అదయినా స్టాక్ పెట్టి ఉంటే ఎంత బావుండేది?" అన్నాడు విచారంగా.

"ఉప్పుధర పెరుగుతుందని ఎవరనుకున్నారు?"" అన్నాన్నేను విరక్తిగా!

మనం కొన్న స్టాక్‌నంతా సాయంత్రం తీసుకెళ్ళి మళ్ళీ షాపుల వాళ్ళకిస్తే తీసుకుంటారేమో!" అన్నాడు రంగారెడ్డి.

సాయంత్రం అందరం బయల్దేరి మార్కెట్ చేరుకున్నాం.

మాకథంతా విని షాపువాడు చిరునవ్వు నవ్వాడు.

"ఏం ఫర్లేదుసార్! స్టాకంతా తీసుకొచ్చినాకిచ్చేయండి! సగం ధర ఇచ్చేస్తాను–" అన్నాడు.

శాయిరామ్ అదిరిపోయాడు "సగం ధరకా?"


"అవున్సార్! ఎంతో కాలంనుంచీ తెలిసినవారు కదా! అందుకని మీకు సగంధర ఇచ్చేస్తాను."

"అంటే మిగతా వాళ్ళకు అదికూడా ఇవ్వవా?"

"మిగతా వాళ్ళ దగ్గర అసలుకొనను సార్–"

"కానీ మరీ సగంధర అంటే మాకు సగానికిసగం నష్టం రాదూ?"

"బిజినెస్ అన్నాక అంతేసార్! ఒకోసారి ఇలాగే నష్టం వస్తూంటుంది!" జాలిగా అన్నాడు.



"కానీ మాది, మాది....బిజినెస్ కాదు కదా...."

"నష్టంవచ్చింది కాబట్టి ఇలా అంటున్నారు గురూజీ! ఇదే బడ్జెట్‌లో ఆ వస్తువు ధర ఒకోదానిమీద రూపాయి పెరిగిందనుకోండి! మీరు బిజినెస్ చేయరూ?"

అందరం ఇళ్ళకు తిరిగి వచ్చాం!

అర్జంటుగా అప్పటికప్పుడే కాలనీ మీటింగ్ ఏర్పాటు చేశాడు శాయీరామ్. ఆడా మొగా అందరూ వాడిపోయిన మొహాలతో కూర్చున్నాం.

''సోదర సోదరీమణులారా! అనుకోకుండా అందరం దెబ్బతిన్నాం! ఇప్పుడీ భయంకర పరిస్థితినుంచీ ఎలా బయట పడాలా అనేవిషయం. ఆలోచించాలి మనం-" అన్నాడు రంగారెడ్డి.

"నష్టానికి అమ్మేద్దాం!" అన్నాడు గోపాల్రావ్. అందరూ 'వద్దూ' అనికేకవేశారు.

"ఆ జనార్ధన్ పని పడతాను! మా ఇల్లంతా సర్వనాశనం చేశాడు-" అన్నాడు వెంకట్రావ్ కోపంగా.

"ఎందుకు? ఏంజరిగింది?" అడిగాడు శాయీరామ్.

"నేను రెండు క్వింటాళ్ళ వంకాయలు కొన్నాను-"

మా నిసార్‌గాడు జనంలో నుంచిలేచి మైక్ దగ్గరకొచ్చాడు.

"మీక్కావాలీ- తో- నేను ఒక్క అయిడియా చెప్తుయ్!" అన్నాడు చిరునవ్వుతో.

''చెప్పరా నాయినా! త్వరగా ఆఘోరించు" అరచాడు రంగారెడ్డి.

"బార్టర్ సిస్టమ్ మంచిగ ఉంటయ్! బాస్టర్ సిస్టమ్ బోలేతో మీకి సమజ్ అవుతుయ్ నా?"


మాకు అర్థమయింది. డబ్బు చలామణీలేని కాలంలో వాడే వాళ్ళది.

వస్తువుబదులు వస్తువు మార్చుకోవటం.

"ఒండర్‌ఫుల్ అ యి డి యా –' అన్నాడు యాదగిరి.

అందరం నిసార్‌ని కౌగలించుకున్నాం!

"ఇంతమంచి అయిడియా నీ కెట్ల



వచ్చిందన్నా?" అడిగాడు యాదగిరి.

"నేన్ వెయ్యీరూపాయల్ బ్లేడ్‌స్టాక్ ఇంట్లో పెట్టినయ్! అదీ చూస్తే అయిడియా వచ్చినయ్"

అప్పటికప్పుడే బార్టర్ సిస్టమ్ అమలు పరచటం ప్రారంభమయింది.

నాదగ్గరున్న టూత్ పేస్టులు కాలనీలో అందరికీ తలోకొన్ని అంటగట్టేశాను. మహా అయితే రెండొందలు నష్టంవచ్చి ఉంటుందంతే.

అలాగే శాయీరామ్. కాఫీ పొడి పాకెట్లు అందరికీ పంచాడు. నిసార్‌గాడి దగ్గరున్న బ్లేడ్‌స్టాక్ అందరం పంచుకున్నాం, వెంకట్రావ్ కొన్న వంకాయలు ఆరాత్రే అందరూ వచ్చినట్లు, సయించకపోయినా వండుకుతిన్నారు. పనిలో పని అని యాదగిరి భార్య చింతపండు అందరకూ పంచేసింది ఎటొచ్చీ గొడవంతా ఎక్కడొచ్చిందంటే డిటెక్టివ్ రచయిత్రి రాజేశ్వరి దగ్గర.

ఆమె న్యూస్ ప్రింట్ ధర పెరుగుతుందన్న నమ్మకంతో బోలెడు న్యూస్ ప్రింట్ కొనిపెట్టేసింది. అది ఎవ్వరూ పంచుకోడానికి ఇష్టపడలేదు.

"అసలు ఆ పాడు న్యూస్ ప్రింట్ ఎందుకు కొన్నట్లు?" చిరాగ్గా అడిగాడు రంగారెడ్డి.


"ధరలు పెరిగితే పబ్లిషర్లంతా న్యూస్ ప్రింట్‌కోసం 'క్యూ' కట్టి నేనడిగిన రేటిచ్చి కొనుక్కెళ్తారని అనుకున్నాను...." అందామె కన్నీళ్ళతో.

"అయినా అంత ఆశ ఉండకూడదు మరేనూ? అన్నాడు గోపాల్రావ్.

"నేను డబ్బుకోశం ఆశపడలేదు. న్యూస్ ప్రింట్ మామూలు ధరకే ఇచ్చి, అందుకు ప్రతిఫలంగా నా డిటెక్టివ్ నవలలు పబ్లిష్ చేయమని కోరదామనుకున్నాను-" అందామె అసలు విషయం బయట పెడుతూ.

చివరకు శాయీరామ ఓ అయిడియా ఇచ్చాడు.

"ఎలాగూ ప్రతి తెలుగు కుటుంబంలో ఓ కథారచయిత (త్రి) గానీ, గేయ రచయిత (త్రి) గానీ, నవలా రచయిత(త్రి)



గానీ, కార్టూనిస్ట్ గానీ ఉండక తప్పదు కదా. కనుక ఎవరి రచనలు వాళ్ళు రాజేశ్వరీదేవి న్యూస్‌ప్రింట్ కొనుక్కొని అచ్చువేసుకుంటే పది కాలాల పాటువాళ్ళ రచనలు నిలచి పోతాయ్"

ఆ మాట చెప్పాడో లేదో రాజేశ్వరి న్యూస్ ప్రింట్ అంతాఖర్చయిపోయింది.

బార్టర్ సిస్టమ్ అమలు చేయటం వల్ల కాలనీలో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురయ్యాయ్.

ఆ పద్ధతి ద్వారా నేను కొనాల్సి వచ్చిన-సిగరెట్లు, బీడీలు- అలవాటు లేకపోయినా తాగక తప్పటంలేదు.

అలాగే సాయిరామ్ అందరికీ తలో బాటిల్ విస్కీ ఇచ్చాడు అది మగాళ్ళకు బాగానేఉంది. అయితే చాలా మంది ఆడాళ్ళు దాన్ని వెంటనే పారబోసేశారని తెలిసింది.

జనార్ధన్ ఒక్కడికే చాలా ఎక్కువ నష్టం వచ్చింది కాలనీ మొత్తంలో.

టేబుల్ ఫ్యాన్లన్నీ అలానే ఉండి పోయాయ్. ఎవ్వరూ తీసుకోలేదు.

మర్నాడు మా ఆవిడ కూరగాయ లమ్మాయి దగ్గర తోట కూరకొంటూంటే కట్ట ఒక్కటీ పావలాకి అనటం విని పించిందినాకు.

"అదేమిటి- నిన్నేగా పావలాకి నాలుగు కట్టలిచ్చావ్;" అడిగిందామె ఆశ్చర్యంగా.

"బడిజెట్టంటమ్మా- అదేందో నాకెరుకలేదుగానీ- ధరలు పెరిగి నయ్యంట."

బడ్జెట్‌కీ తోటకూరకూ సంబంధం ఏమిటో నాకర్థంకాలేదు.


నేను ఇంకుబాటిల్ కొందామని మా కాలనీ దగ్గర్లోనే ఉన్న షాపుకెళ్ళాను.


"ఆరు రూపాయలు సార్." అన్నాడు షాపతను చిరునవ్వుతో ఇంక్‌బాటిల్ ఇస్తూ.

"అదేమిటి? మొన్నటివరకూ నాలుగు రూపాయిలేగా?"

"బడ్జెట్ కదా సార్. ధరపెరిగింది-"

"కానీ బడ్జెట్‌లో 'ఇంక్' ధరపెరగ లేదుగా?"





"బడ్జెట్ ఎఫెక్ట్‌కి కొన్ని ధరలు పెరుగుతాయ్."

"ఎఫెక్ట్ అంటే?"

"డిఫెక్ట్ సార్– మీకు తెలీదా?"

తెలీదంటే బావుండదని ఇంటి కొచ్చేశాను. ఆ పక్కనే ఉన్న హోటల్ ఆసామీ గట్టిగా అరుస్తున్నాడు "బడ్జెట్ గురించి పెరిగినాయివయ్యా రేట్లు- ఎందుకు పెరిగినాయంటే ఏమన్న మాట?"

అప్పుడే మా కాలనీముందు జనార్ధన్ రిక్షా దిగాడు. అతనితో పాటు ఓ మీసాల పెద్దమనిషి కూడా వచ్చాడు.

"నా దగ్గరున్న ఫాన్లు ఈయన కొంటానన్నారు గురూ! అందుకని తీసుకొచ్చాను-" అన్నాడు ఆనందంగా.

నేనూ రంగారెడ్డీ, యాదగిరీ కలసి జనార్ధన్ ఇంటికెళ్ళాం.

ఆ పెద్దమనిషి ఫాన్లన్నీ చూశాడు.

"ఎంత కమ్ముతావ్?" అనడిగాడు మీసాలు దువ్వుకుంటూ.

"నేను ఒకోటి నాలుగొందలకు కొన్నాను. మీరు మూడొందల పాతిక ఇస్తే చాలు-" అన్నాడు జనార్ధన్ దీనంగా.

మీసాల పెద్దమనిషి గట్టిగానవ్వాడు. తన జేబులోనుంచి ఆయిడెంటిటీ కార్డ్ తీసి చూపిస్తూ "మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాను-" అన్నాడు జనార్ధన్ భుజం తడుతూ.

అందరం అదిరిపడ్డాం! అతను మఫ్టీలో ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్.

"ఆ.... అరెస్టెందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్ధన్.

"ఎందుకేమిటి? బడ్జెట్ ముందురోజు ప్రజావసర వస్తువులను ఎక్కువధరకు అమ్మకోవడం కోసం స్టాక్ చేసినందుకు! దీనినే హోర్డింగ్ అంటారు" అన్నాడతను.

"కానీ.... కానీ.... ఇరవై ఫాన్లు కొన్నంతమాత్రాన హోర్డింగ్ ఎలా అవుతుంది?" అడిగాడు సాయీరామ్.

"అవునండీ! రేపు బడ్జెట్ అనగా పెట్రోల్ బంక్ వాళ్ళు పెట్రోల్ అమ్మకాలు ఆపేయటం, టి.వి, రేడియో, ఇంకా ఇతర పెద్దపెద్ద కంపెనీల వాళ్ళు తమ స్టాక్‌ని రిలీజ్ చేయకపోవటం- ఇవన్నీ హోర్డింగ్ కాదా?" ఆవేశంగా అడిగాడు రంగారెడ్డి.

"వాళ్ళు కోటీశ్వరులు కాబట్టి వాళ్ళ జోలి కెళ్ళటానికి మీకు దమ్ముల్లేవు-" అన్నాడు గోపాల్రావ్.

ఇన్‌స్పెక్టర్ మళ్ళీ మీసాలు దువ్వుకుంటూ చిరునవ్వు నవ్వాడు.


"ఆ చిన్నపిల్లల ప్రశ్నలన్నీ. రేపు కోర్టులో జడ్జీగారి నడగండి!"

చివరకు అందరం ఇన్‌స్పెక్టర్‌ని బతిమాలక తప్పలేదు.

"బాబ్బాబు! ఈ పాతిక రూపాయి లుంచుకోండి! మా వాడిని వదిలేయండి" అన్నాడు సాయీరామ్.

ఇన్‌స్పెక్టర్ మళ్ళీ మీసాలు దువ్వుకున్నాడు.

"పాతికా అహ్హహ్హ- వెధవ రాంగ్ సైడ్ పార్కింగ్ కేస్‌పట్టుకుంటేచాలు- యాభయ్ దొరుకుతుంది. ఇంత పెద్ద కేస్‌కి పాతికా!"



"పోనీ యాభయ్ తీసుకోండి."

"అహ్హహ్హ- సినిమా హాల్లో సిగిరెట్ తాగిన కేసుకే డెబ్భయ్ ఇస్తారు- ఇంత పెద్ద కేసుకి యాభయ్యా?"

"బాబ్బాబు- పిల్లలు, ఫాన్లుగలవాడు. వాడిని దయచూడండి. ఓ వంద తీసుకుని వదిలేయండి-"

"ఇదే కేసుకి నిన్నయితే వందే తీసుకునే వాడినయ్యా- ఇవాళకూడా వందే ఇస్తానంటే ఎలా? నూట యాభయ్ ఇవ్వండి"

"అదేమిటి? నిన్నటికీ ఇవాళ్టికి యాభయ్ పెంచారా!"

"అవునయ్యా- బడ్జెట్ వచ్చిందికదా, మామూళ్ళ ధరలు పెంచారు–"

"బడ్జెట్‌లో మామూళ్ళు పెంచారా?"

"బడ్జెట్‌లో అంటే మరో బడ్జెట్‌లో అని కాదు- బడ్జెట్ ఎఫెక్ట్ అంటారు దీనిని...."

"ఎఫెక్ట్ అంటే?...." అని అడగబోయి "తెలుసులెండి. డిఫెక్ట్" అన్నాను నేను.

కేసు మాఫీ అయిపోయింది. ○



మార్చి 10 వ తేదిని విశాఖసాహితి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగిన డా॥సో స షష్టి పూర్తి ఉత్సవం సందర్భంగా ప్రఖ్యాత కవి ఆరుద్ర ప్రసంగిస్తున్న దృశ్యం. శ్రీ సోమసుందర్, శ్రీ చాగంటి సోమయాజులు, శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజులను కూడా చిత్రంలో చూడవచ్చు,



హైదరాబాద్, అశోక్‌నగర్‌లోని పీపుల్స్‌హైస్కూల్ 20 వ వార్షికోత్సవ సందర్భంగా సావనీర్ విడుదల చేస్తున్న విద్యా విభాగ ముఖ్యకార్యదర్శి శ్రీ వి. పి. రామారావు. శ్రీమతి గాయత్రీ రామారావు. ప్రిన్సిపాల్ శ్రీమతి రాజామణి, స్కూల్ సెక్రటరీ శ్రీమీనన్:

గతానికి ఘటింయు వెట్లు

గోవిందరాజు సీతాదేవి


హైద్రాబాద్ నగరంలో -యెన్నెన్నో ప్రవేటు సంస్థలు. వాటిలో ఓ సంస్థలో శ్రీదేవికిటైపిస్టుగా వుద్యోగం వచ్చింది. ఒకవైపు వుద్యోగంవచ్చిందన్న సంతోషం మరొకవైపు ఆఫీసులో యెలా వుంటుదో అన్న భయంతో గుండె దడదడా కొట్టుకుంటూ వుండగా అడుగులో అడుగు వేస్తూ సెక్షన్ లోనికి వచ్చింది. మేనేజరు సెక్షన్‌లో ఒక్కొక్కరినీ పరిచయం చేయసాగాడు.

' ఈమె మిస్ శ్రీదేవి. '

"ఇతనుశ్రీధర్,ఆయన కుటుంబరావు ఆమె భవానీదేవి, యింకా ఒకరిద్దరు రాలేదువస్తారు. "

కుటుంబరావు అన్న ఆయన అందరి కన్న వయసులో, పెద్దవాడిలా, కన్పిస్తున్నాడు అంటే దాదాపు యేభై యేళ్ళు వుండవచ్చునన్నమాట చాలా మామూలు. బట్టలు అవీ సామాన్య గృహస్తుఅని చెప్పకనే చెప్తోంది. శ్రీధర్ యువకుడు అందంగా వున్నాడు అతని ముఖంలో షూషారు కన్నా హూందా తనం కన్పిస్తోంది.

నమస్కారం అన్నప్పుడు చిన్నగా నవ్వి ప్రతి నమస్కారం చెప్పి తర్వాత యింక యిటువైపు చూడకుండా పని చేసుకోసాగాడు. భవానీదేవి పొట్టిగా



శ్రీదేవి అందరికీ నమస్కారాలు చేసింది వారూ నమస్కారం చేశారు.

"భవానీదేవిగారూ శ్రీదేవిగారికిఅంతా కొత్త కదూ కాస్తమీరు ఆమెకి తెలియంది చెప్పండి."

అలాగే సార్ తీవ్రతగా అంది భవానీదేవి

ఆయన వెళ్ళిపోయాక శ్రీదేవికి చేయవల్సిన పని చెప్పి సీటు చూపించి శ్రీదేవి అక్కడున్న అంకెలో కలియ జూసింది.

లావుగా వుంది బిగువైన పొట్టిజడా ఆ జడలో ఓ ఎర్రముద్దమందారపు వ్వు మెడలో ముత్యాలు పగడాలు కలిసి నేసిన రెండు వరుసల దండా అగాక చేల్లిపూసల గొలుసూ ఇరుకుగావున్న జాకెట్టూ నైలెక్సు చీరలో ఆవిడ ఫ్రీగా లేకుండా అనీజీగా వున్నట్లు కన్పించ సాగింది.


పదకొండుగంటలు కావస్తూండగా వచ్చింది మరొకామె

ఆమె పేరు ఊర్వశి అని ఆవిడ ఎప్పుడూ ఆఫీసుకు ఆలశ్యంగా వస్తూంటుందనీ ఆఫీసరు ముందలిస్తే ఏడ్పిరాగాలు పెడుతుందనీ భవానీదేవి చెప్పింది.

ఊర్వశి దగ్గరకిరాగానే భవానీదేవి కబుర్లు చెప్పటం ఆపింది.

ఊర్వశి సరాసరి శ్రీదేవి దగ్గరగా వచ్చి తననితనే పరిచయం చేసుకుని అడిగింది.





● హూఁకు వేశాయెరా......

సీత, లతా చాలా రోజులతర్వాత సత్యన్నారాయణపురం రోడ్డుమీద కలుసుకున్నారు. సీత గర్భవతి అని తెలిసింది లతకు.

"నాకూ పాపాయి కావాలనే ఉంది సీతా! కానీ నా మొఖాన్న అంత అదృష్టం రాసిలేదు." దిగులుగా అంది లత.

"భలేదానివేలే! దానికంత దిగులెందుకు? మొదట్లో మా ఆయనకూడా ఇలాగే బాధపడ్డారు ఇప్పుడుచూడు. నా కిప్పుడే ఎనిమిదో నెల."

"ఎలా సాధించగలిగారు?" ఆసక్తిగా అడిగింది లత.

"నల్లకుంట దగ్గర ఆశ్రమంలో స్వాములారి దగ్గర కెళ్ళేసరి!"

"అదేమిటి! నేనూ మావారూ కూడా ఆరునెలల పాటు ఆ స్వామి దగ్గర కెళ్ళాంకదా?" ఆశ్చర్యంగా అడిగింది లత.

"ఏడ్చినట్లుంది! నువ్వొక్కర్తెవే వెళ్ళాలి!" చెప్పింది సీత చిరాకుగా.

" మీ పేరు ఏమిటి? "

" శ్రీదేవి "

ఊర్వశి కిసుక్కున నవ్వింది

ఎందుకలా నవ్వారు? శ్రీదేవికి కాస్త కోపం వచ్చింది

" శ్రీదేవి అనేసరికి .... సినిమా హీరోయిన్ గుర్తుకొచ్చి "

శ్రీదేవి మాట్లాడలేదు. కానీ ఊర్వశిని పరీక్షగా చూసింది మిగల ముగ్గిన జామ పండు రంగులో సన్నగా పొడుగ్గావుంది వాయిల్ చీరా జాకెట్టు చాల సామాన్యంగా కన్పిస్తోంది.

ఊర్వశి తన సీటు దగ్గరకి వెళ్ళి కూర్చుంది. భవానీదేవి శ్రీదేవికి ఏం చేయాలో చెప్పసాగింది శ్రీదేవి త్రైపు వర్కు చేయటంలో మునిగిపోయింది.

వారంరోజులు గడిచిపోయినా యి శ్రీధర్ రెండుమూడుసార్లు పలకరించాడు అదైనా ఆఫీసులో వున్నపుడు కాదు వెళ్ళిపోతున్నపుడూ ఒక సారి మార్కెట్‌లో కల్సినపుడూ మితభాషిలా అన్పిస్తాడు. అడిగినదానికి మాత్రమే జవాబిస్తాడు. కానీ ఒక ప్రశ్న వేయడు. ఎక్కడ కన్పించినా పల్కరింపుగా చిన్నగా నవ్వుతాడు అంతే పరిచయాన్ని పెంచుకోవాలన్న ధ్యాస కన్పించదు అతనిలో

ఎందుకింత గర్వం అతనికి. యెం.కాం అనా! ఓసారి ఊర్వశితో ఈ మాట అంది శ్రీదేవి.

"మీరు భలేవారు శ్రీధర్‌కి గర్వమా పొరబడ్డారు అతనికి గర్వం అసలులేదు శ్రీదేవి వూరుకుండి పోయింది. కానీ లోలోపల అనుకుంది ఊర్వశికి అతనంటే అభిమానమా! లేకనేను అర్థం చేసుకోలేక పోయానా ఒకవేళ ఈ మాట ఆవిడ అతనితో చెప్తే అతను అపార్థం చేసుకోడుకదా! శ్రీదేవి యింక జాగ్రత్తగా మాట్లాడసాగింది. రోజులు గడిచిపోతున్నాయి.

2

ఒకరోజు శ్రీదేవి అర్థగంట ఆలశ్యంగా ఆఫీసుకు వచ్చింది. ఎపుడూ నిశ్శబ్దంగా

వుండే సెక్షన్‌లో గలగలా నవ్వులూ మాటలూ విన్పిస్తూంటె ఆశ్చర పోయింది భవానీదేవి సీటు దగ్గర కూర్చుని యువకుడు కబుర్లు చెప్తున్నాడు అతని కబుర్లకే కాబోలు అందరూ నవ్వు తున్నారు.

శ్రీదేవిని చూస్తూనే భవానీదేవికబుర్లూ నవ్వుఆపి తన దగ్గర కూర్చున్న అతన్ని పరిచయం చేసింది. శ్రీదేవీ యితను శివకృష్ణ యిన్నాళ్ళూ శలవులో వూరు వెళ్ళాడు. శివకృష్ణా యీమె మిస్ శ్రీదేవి

శివకృష్ణ శ్రీదేవిని చూస్తూ నమస్కారమండీ అన్నాడు

నమస్కారం అంటూనే వెళ్ళి తన సీటులో కూర్చుంది.

భవానీదేవిగారు మనసెక్షన్ లోకి వచ్చి చేరిన శ్రీదేవి గారికి చిన్న టీపార్టీ ఇస్తాను కనుక మీరు నా యందు దయ వుంచి నా ఆతిధ్యాన్ని స్వీకరించమని ప్రార్థన అంటూ ప్యూన్‌ని పిలిచి టీ తెమ్మన్నాడు.

శ్రీదేవి యిబ్బందిగా చూసింది.

నే చేరి వారం అయిపోయింది.

ఫర్లేదు నేను ఆరోజున లేనుకనుక యీరోజు పార్టీ యిస్తున్నాను.

"టీ వచ్చింది అందరూ తాగారు. శ్రీదేవి బిల్లు యివ్వ బోయింది శివకృష్ణ యివ్వనీయలేదు.

ఇంతలో ఊర్వశి వచ్చింది ఆవిడకి యెదురు వెళ్ళి కుశల ప్రశ్నలు వేయ సాగాడు శివకృష్ణ ఊర్వశి గారూ బావున్నారా మీశ్రీవారు పిల్లలు మీ అత్త గారూ మామగారూ వగైరా అంతా క్షేమమేకదూ" నాటకీయంగా కన్పించ సాగింది అతని ధోరణి.

ఊర్వశి యీ అవకాశాన్ని వదులు కోకుండా తన సంసారంలో కష్టాలు ఏకరువు పెట్టసాగింది. శివకృష్ణ ఆవిడ చెప్పేదంతా విని సానుభూతి కురిపించేలా ఊర్వశిని ఓదార్చి తర్వాత కుటుంబరావు దగ్గరకి వెళ్ళాడు. యితనిలా కబుర్లు చెప్తుంటే శ్రీధర్ మాత్రం తనపనితను చూసుకుంటూ వుంటాడు. కానీ అన వసర ప్రసంగం చేయడు.

శ్రీధర్‌కి గర్వం అన్నమాట.విన్పిస్తూ వుంటుంది,


ఏం గొప్పట ఈయన శ్రీదేవి అను కుంటూవుంటుంది.

ఈ రోజు శివకృష్ణ శ్రీదేవి దగ్గరకి వచ్చి కూర్చున్నాడు, కబుర్లు చెప్పటానికి శ్రీదేవికి సంతోషంగా వుంది. తనని గుర్తించాడని అంతే తనూ కబుర్లు చెప్ప సాగింది.

ప్యూన్ వచ్చాడు.

అయ్యా ఆఫీసరుగారొచ్చారు. యిక్కడికే వస్తున్నారు శివకృష్ణ గభాలునవెళ్ళి తనసీటులో కూర్చున్నాడు. అందరూ ఫక్కున నవ్వారు శ్రీధర్ మాత్రం నవ్వలేదు, అతని దృష్టిఅంతా పనిమీదనే

రోజులు గడిచిపోతున్నాయి. శ్రీదేవి శివకృష్ణ పరిచయం క్రమంగా పెరగ సాగింది. సినిమాలు షికార్లు హోటళ్ళు శలవుల్లో వూరంతా తిరగేస్తూన్నారు యిద్దరూ యీవిషయం ఆఫీసులో ఆ నోటా ఆ నోటా పాకి పోతూవుంది. రకరకాల వ్యాఖ్యానాలు చేయ సాగారు అందరూ యిలా చేయటంలో ప్రథమ



రాలు భవానీదేవి

"ఈ కాలం ఆడపిల్లలూ పెళ్ళీ పెటాకులూ లేకుండా అడ్డమైన వాళ్ళతో తిరగటం సరదాలన్నీ తీర్చుకోవటం తర్వాత అమ్మమ్మలు కాబోయే వయస్సులో శిగ్గు లేకుండా పెళ్ళి అంటూ ఆర్భాటంగా చేసుకోవటం యిదంతా చూస్తూంటే నాకే శిగ్గుగా వుంది నాజాతి అని చెప్పుకోవటానికి"

లంచ్‌టైములో వుపన్యాసం దంచుతోంది భవానీదేవి. ఊర్వశి కుటుంబరావు 'నిజం నిజం అన్నట్లుగా తలలూపుతున్నారు శ్రీధర్ అయిష్టంగా ముఖం పెట్టాడు, చూడండీ వాళ్ళెద్దరూ లేనప్పుడిలా కామెంట్ చేయటం సభ్యత కాదు అన్నాడు."

భవానీదేవికి కోపం వచ్చింది మూతి మూడు వంకరలు తిప్పింది శ్రీధర్ చికాకుగా లేచాడు, ఇంతలో శ్రీదేవీ శివకృష్ణ అక్కడికి వచ్చారు.

'రండి రండి' మీరు లేకుంటే అసలు సందడే లేదు ఆత్మీయంగా ఆహ్వానిస్తోంది, భవానీదేవి.

శ్రీధర్ ఒక్క క్షణం ఆశ్చర్యపోయి అంతలోనే సర్దుకుని వెళ్ళి పోయాడు. శివకృష్ణని చూసి పలకరింపుగా నవ్వినా అతను నవ్వడు. గర్వంగా చూస్తాడు. యిందుకేయింక శివకృష్ణనిపలకరించటం మానేశాడు శ్రీధర్ కారణం లేకుండా యిద్దరి మధ్యనా యిలా ఎందుకు జరుగుతుందో అర్థంకాక ఆలోచించకూడదు అని మానేశాడు. ఇలా గడిచి పోతున్నాయి రోజులు నెలలు.

3

ఒకటి రెండుసార్లు సినిమా హాల్లో కన్పించారు శ్రీధర్‌కి శివకృష్ణ శ్రీదేవి వారిని పల్కరించే ప్రయత్నం చేశాడు. కానీ శివకృష్ణ చూడనట్లు తప్పించుకుని వెళ్ళిపోవటం కాస్త బాధ కల్గించింది. ఆ తర్వాత శ్రీధర్ అసలు వారిద్దరినీ పట్టించుకోవటం మానేశాడు.

హైదరాబాద్‌లో మతకలహాలు చెల రేగినాయి. సిటీ అంతా వుద్రిక్తంగావుంది ఎక్కడ చూసినా గొడవలుగా వున్నాయి

ఆఫీసులకి రావటం తిరిగి ఇళ్ళకి వెళ్ళటం ఆడవారికి చాలా యిబ్బందిగా భయంగా వుంది. ఎన్ని రోజులు శలవు పెట్టి ఇంట్లో కూర్చోగలరు

ఒకరోజు సాయంకాలం అయిదున్నర కావస్తుండగా ఆఫీసులు వదిలి బైటకి రాబోతున్నారు. అందరూ సిటీలో అల్లర్లు చెలరేగిన కారణంగా కర్ఫ్యూపెట్టేశారని తెల్సి శ్రీదేవి వాణికి పోయింది. తను వున్న ఏరియాలో కూడా కర్ఫ్యూవుంది చాలాదూరం తను ఒకర్తే వెళ్ళాలి. బస్సులులేవు ఆటోలులేవు ఎలా ఎలా! శివకృష్ణ కోసం చూసింది. అతను అప్పటికే వెళ్ళిపోయాడు రోడ్డు మీదకి వచ్చింది రోడ్డు నిర్మానుష్యంగా వుంది అంతక్రితం ఆ పరిసరాల్లో జరిగిన అల్లర్లకి సాక్ష్యం అన్నట్లుగా రాళ్ళు వగైరా చెల్లా చెదరగా పడి వున్నాయి. ఎక్కడ చూసినా పోలీసులు "వెళ్ళిపోండి ఇళ్ళకి వెళ్ళిపోండి" చెప్తున్నారు.

శ్రీదేవికి అసలే భయం దుఃఖం ముంచుకు వస్తుంది. ఆలోచనలు పరిపరి విధాలపోతున్నాయి. తను క్షేమంగా ఇల్లు చేరటం ఎలా ! కాళ్ళు వణుకుతున్నాయి. వళ్ళంతా చెమట పట్టేస్తుంది

ఈరోజు అసలు ఆఫీసుకి వెళ్ళద్దు అంది తల్లి ఆమె మాట వినకుండా తనే వచ్చింది యిప్పుడెలా శివకృష్ణ కనీసం మీరింటికి ఎలా వెడతారు అని అడగైనా అడకుండా తన క్షేమం తను చూసుకుని వెళ్ళి పోయాడు, అందుకు కోపం వస్తుంది.

చివరగా శ్రీధర్ తన పని అంతా పూర్తి చేసుకుని ఇంటికి వెళ్ళడానికి బైటకి వచ్చాడు, అతను శ్రీదేవిని చూడలేదు. తలవంచుకుని నడవసాగాడు.

'శ్రీధర్‌గారూ' బిగ్గరగా అరిచింది శ్రీదేవి

శ్రీధర్ వెనక్కి తిరిగి చూశాడు ఆగి 'ఏమిటి' ? అన్నట్లు ముఖం పెట్టాడు.

"సిటీలో చాలా అలజడులుగా వున్నాయని కర్ఫ్యూ పెట్టారు"

"ఔను అర్జెంట్ పని పూర్తి చేయవల్సి వుండిపోవల్సి వచ్చింది ఆఫీసులో ఔను మీరింకా ఎందుకున్నారో ?"


'నేనూ మీలానే వుండి పోవల్సి వచ్చింది. ఇంటికి యిప్పుడెలా వెళ్ళాలో తెలియకుండావుంది"

"వుండండి ఎక్కడన్నా ఆటో దొరుకుతుందేమో చూసి పిలుచుకువస్తాను శ్రీధర్ వెళ్ళబోయాడు. "

"ఒద్దు ఒద్దు లాభం లేదు ఆటో రాదు రాదు. నేను ఒక్కదాన్ని యిలా నిలుచోవాలంటే భయంగా వుంది దయ చేసి మీరు వెళ్ళిపోకండి, "

వెళ్ళను కానీ మనం యిలా యిక్కడ నిలబడటం మంచిది కాదు. చీకటి పడకుండా ఇల్లు చేరటం చాలా మంచిది పదండి నేనూ వస్తాను మీఇల్లెక్కడ ?

శ్రీదేవి చెప్పింది ఈ సమయంలో తను అడక్కుండా తనకితానుగా సహాయపడతానంటున్న శ్రీధర్ మీద కాస్త గౌరవభావం కల్గింది అంతే అతన్ని అనుసరించింది. మెయిన్‌రోడ్డు మీద నడుస్తూ అడ్డగించిన పోలీసులకి నెమ్మదిగా విషయం చెప్తున్నాడు. యింతలో సందుల్లోంచి గుంపులుగా చేరిన జనం ఏవేవో విసర సాగారు. పోలీసులు వారి వెంట పడ్డారు. అందినట్లుగా బాదుతున్నారు.



"ఆగండి శ్రీదేవిగారూ మనం యిప్పుడు ముందుకి వెళ్ళటం క్షేమం కాదు రండి వెనక్కి పోదాం" అంటూ చేతిని పట్టుకుని వెనక్కి తీసుకువచ్చేశాడు

'పరుగెత్తుతూ' రొప్పు సాగింది శ్రీదేవి

ఒద్దు ఒద్దు అలా పరుగెత్తటం ప్రమాదం! నడవసాగాడు శ్రీధర్ శ్రీధర్ చేతిలోవున్న శ్రీదేవి చెయ్యి వణుకుతుంది కానీ అతను ఆవిషయం పట్టించుకోవటంలేదు అతను తెలివిగా ఆలోచిస్తూ చుట్టూ కలయజూస్తూ శ్రీదేవిని సందుగొందులగుండా ఎలాగో తీసుకు వెళ్ళగలిగాడు.

'అమ్మయ్య అదే మాఇల్లు' వేలితో చూపించింది.

వెళ్ళిపోండి నేనిక్కడే వుంటాను తర్వగా వెళ్ళి తలుపు వేసుకోండి.

'మీరూ రండి'

"యిప్పుడా రాను రాలేను మాఅమ్మ నా కోసం ఖంగారు పడుతూ వుంటుంది మీరు వెళ్ళిపోండి

శ్రీదేవి ఇంటి ప్రహరీ గేటు దగ్గరకి చేరి వెనక్కి చూసింది చాలామంది రౌడీల గ్యాంగు శ్రీధర్ వున్న వైపే పరుగులు తీస్తున్నారు. లోపలి కిపరుగెత్తి కిటికీలో నించి చూసింది. శ్రీధర్ కన్పించలేదు కానీ ఏదో గొడవా పోలీసులు గందర గోళం

శ్రీదేవి తల్లి వచ్చి చప్పున కిటికి మూసేసి కూతుర్ని కౌగలించుకుని అంది అమ్మా నీ కోసం కోటి దేవుళ్ళకి మొక్కుకున్నాను ఎలా వచ్చావే" కూతురు చేతులు ముఖం తడుముతూ అంతక్రితం ఇరుగు పొరుగు వారి అమ్మాయిలు ఎంత యిబ్బందులు పడి ఇల్లు చేరారో చెప్పసాగింది. శ్రీదేవికి ఆ మాటలువిన్పించటం లేదు. శ్రీధర్ క్షేమంగా ఇల్లు చేరగలిగాడా! లేదా!

తర్వాత వరసగా మూడు రోజులు సిటీ అంతా కర్ఫ్యూ వుండటం వల్ల శ్రీదేవి ఆఫీసుకి వెళ్ళలేక పోయింది. నాలుగోరోజు వెళ్ళింది కానీ శ్రీధర్ రాలేదు.

ఆఫీసు నించి ఇంటికి వెడుతూన్న శ్రీధర్ అల్లరి మూకల మధ్యచిక్కుకు

పోవటంలో పోలీసులు చేసిన లాఠీ చార్జీలోగాయపడ్డాట మరో రెండు రోజులు సెలవు పెట్టాడట

యిది వినగానే శ్రీదేవి మనసు బాధ పడిపోయింది.

తనని సురక్షితంగా చేర్చినట్లు అతను ఎవరికీ చెప్పలేదులా వుంది పాపం శ్రీధర్ ఎలా వున్నాడో అన్య మనస్కంగానే పనిచేసుకోసాగింది. శివకృష్ణ వచ్చాడు.

" హాలో శ్రీదేవిగారూ " అంటూ

శ్రీదేవి మాట్లాడ లేదు సీటు దగ్గరగా వచ్చి చిన్నగా అడిగాడు

మీ అలుకకి కారణం

శ్రీదేవి చెప్పింది అతను చిన్నగా నవ్వేశాడు.

ఇంతేనా! ఆరోజు నేను అర్జెంట్ పనివుండి వెళ్ళాను తిరిగి. వచ్చాను మిమ్మల్నియింటికి తీసుకు వెళ్ళాలని కానీ మీరు అప్పటికి లేరు

'నిజమా' నమ్మదగిన మాటగా లేకున్న నమ్మేసింది

శివకృష్ణ అందరినీ పలకరించి తన సీటులో కూర్చున్నాడు

ఆ సాయంకాలం యిద్దరూ కల్సి ఆఫీసు నుంచి బయలుదేరారు. కాఫీ తాగుతూ అడిగింది శ్రీదేవి "మన పెళ్ళి యీనెల్లో జరిగిపోవాల్సి అన్నారు యింకెపుడు ?

'వచ్చేనెల చూద్దాం'

" వీల్లేదు మా అమ్మకి చెప్పేశాను. ఈ నెలలో జరగాలి మీరు చాలా వాయిదాలు వేస్తూన్నారు. యింక నేను టైము యివ్వను. వారం రోజుల్లో జరిగిపోవాలి మన పెళ్ళి. గుడిలో దేవుడి ముందు దండలు మార్చుకుందాం. అంతేచాలు కానీ ఓ నలుగురు స్నేహితులని పార్టీకి పిలుద్దాం.

" అలాగే కానీ"... యింకా నాకు టైము కావాలి.

'వీల్లేదు' యిప్పటికే ఆఫీసులో గుసగుసలాడుతూన్నారు. వాళ్ళ నోరు మూయించాలి. కనుక మన పెళ్ళిరోజు నిశ్చయించాను శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకి నేనే అన్ని ఏర్పాట్లూ చేస్తాను సరేకదూ

' మా వూరికి వెళ్ళి మా అమ్మకి కాస్త చెప్పిరావద్దూ'

"ఒద్దు చెప్తే ఈ పెళ్ళి జరగనీయరు"

" మా అమ్మ చాలా మంచిది నా మాట మన్నిస్తుంది."

" అయినా సరే ముందు వెళ్ళవద్దు పెళ్ళికాగానే వెడదాం యిద్దరం"

శ్రీదేవి అతన్ని మరోమాట మాట్లాడనీయలేదు.


"సరె అలాగే 'అని వెళ్ళి పోతుంటే మళ్ళీ అడిగింది

తప్పకుండా వస్తారు కదూ! యీ పెళ్ళి నాభవిష్యత్ జీవితానికి ముఖ్యమైన మలుపు గుర్తువుంచుకోండి.

'ఓ. కే' శివకృష్ణ వెళ్ళిపోయాడు.

శ్రీదేవి సంతోషంగా ఇల్లు చేరింది: తల్లికి చెప్పేసింది ఈ వార్త ఆ ముసలి తల్లి కళ్ళలో కోటిదీపాలు వెలిగాయి.

ఈ రోజుల్లో ఆడపిల్ల పెళ్ళి అంటే మాటలలో పని కాదమ్మా మూటలలో పని ఆ మూటలు మన దగ్గర లేకపోగా సీజీతం డబ్బుల్లో నేనూ బ్రతకవల్సి



వస్తుంది. మీనాన్న లేనందుకు ఆ కుర్రాడికి యింత మంచి మనసు ఆ దేవుడు యిచ్చినందుకు ఆదేవుడికి మరీ మరీ దణ్ణం పెట్టటం తప్ప నేనేం చేయగలనమ్మా

శ్రీదేవికి తల్లి మాటలు విన్పించటం లేదు. పెళ్ళి కోసం ఒక వంద రూపాయిలు మాత్రమే ఖర్చు చేయాలని ప్లాను చేసుకుంది. అదెలా చేయాలా అని ఆలోచించసాగింది.

4

శివకృష్ణకి బట్టలు తనకో పట్టుచీరా యిదివరకే కొని వుంచుకుంది. తన ఆఫీసులో వారిని అందరినీ స్వయంగా పెళ్ళికి పిలిచింది. కుటుంబరావు చాలా సంతోషించాడు, " తప్పక వస్తానమ్మా" అన్నాడు

" శ్రీధర్‌గారూ, మీకు ఎన్ని పనులున్నా ఈ నా పెళ్ళికి తప్పక రావాలి వస్తారుకదూ "

శుభలేఖలోకి చూస్తూ అన్నాడు " తప్పక వస్తాను "

ఊర్వసి శ్రీదేవి ముఖంలోకి అదోలా చూసింది ఏదో చెప్పాలని చెప్పబోయి ఆగి ముఖాన నవ్వు పులుముకుంది నేనే వచ్చి నిన్ను పెళ్ళి కూతురి అలంకరణ చేస్తాను శ్రీదేవి, థాంక్స్ ఔను భవానీదేవి ఆఫీసుకి రాలేదు ఎందుకూ! అడిగింది. తెలియదండి ఊర్వసి

ఇల్లు చేరింది శ్రీధర్ మరోసారి కలుస్తాన్నాడు కానీ కలువ లేదు. ఎందువల్ల రాలేదు ఆ తనేవస్తాడు, అనుకుని తన ప్రయత్నం తను చేసు కోసాగింది

పెళ్ళిరోజు రానే వచ్చింది ఊర్వసి. అన్నట్లుగానే శ్రీదేవిని పెళ్ళి కూతురిని చేసింది.

పెళ్ళికూతురి అలంకరణలో శ్రీదేవి మరీ అందంగాకన్పిస్తోంది కుటుంబరావు శ్రీధర్ వచ్చారు. వారికి ఊర్వసి కాఫీలు యిచ్చింది పూలదండలు రెడీగావున్నాయి

శ్రీధర్ చేతిలో ఏదో ప్రజంటేషన్ శ్రీదేవి ముఖంలోకి చూడసాగాడు శ్రీధర్

"శివకృష్ణ యింకా రాలేదేం శ్రీదేవి" కుటుంబరావు అడిగాడు.

"వస్తారు తప్పకుండా వస్తాడు"

టైము దాటి పోతూవుంది శివకృష్ణ రాలేదు. పదిన్నర అయింది. అతను రాలేదు అతిథుల ముఖాల్లో ఆందోళన కన్పిస్తోంది పదకొండు గంటలు అవుతూండగా ఆఫీసు జవాను వచ్చాడు ఓ చిన్న వుత్తరం శ్రీదేవి చేతిలో పెట్టాడు. ఆతురతగావిప్పింది వుత్తరాన్ని

సారీ శ్రీదేవి

నీకు మాట యిచ్చినట్లుగా నేను రాలేక పోయాను. అమ్మ వచ్చింది ఆమె కుదిర్చిన సంబంధం భవానీదేవి చెల్లెలి మెడలో మంగళ సూత్రం కట్టేశాను నన్ను అపార్థం చేసుకోకు.

శివకృష్ణ

శ్రీదేవి కాళ్ళకింద భూమి కదిలి పోతునట్లే వుంది తలగిర్రున తిరిగి పోయుంది మనసులో తుఫానుకి తట్టుకోలేకపోతూవుంది. కళ్ళు వర్షిస్తూన్నాయి

విషయం అక్కడున్న అందరికీ తెల్సి పోయింది.

"అయ్యో" అని జాలి చూపి వెళ్ళి పోయూరు. శ్రీధర్ వెళ్ళలేదు

"శ్రీదేవిగారూ ఒక్కరికి జీవితంలో అనుకున్నవి అనుకున్నట్లు జరగవు. దీనికి బాధ పడ కూడదు. మీరుధైర్యంగా వుండండి ఇంటికి పదండి."

శ్రీదేవికి దుఃఖం ఆగలేదీ ఓదార్పుకి వెక్కి వెక్కి ఏడవ సాగింది

శ్రీధర్ ఆమె దగ్గరగా వచ్చాడు

"మీరు మీరు కాస్త సంబాళించుకోవాలి. ఓ స్నేహితుడిగా చెప్తున్నాను"

"శ్రీధర్ గారూ యింత జరిగి ఈ పెళ్ళి ఆగితే ఈజన్మకి మరి నా పెళ్ళి కాదు"

యెందుకు కాదూ తప్పక అవుతుంది కొన్నాళ్ళు మీరు మనస్సుకి విశ్రాంతి యిస్తే

"కాదు కాదు యేపురుషుడు ముందుకు రాడు నన్ను పెళ్ళాడేందుకు"

యిప్పుడు యిందుకా మీరు బాధ పడుతూన్నారు

"శివకృష్ణ చేసిన మోసానికి మరింక జీవితంలో పెళ్ళి కామా మీలా మగాడినైతే నాకీ బాధా దుఃఖం వుండేది కాదు. యింక ఒక్కటే దారి చావటం ఒక్కటే దారి.

"ఛీ ఛీ మీలాంటి చదువు కున్న అమ్మాయిలు యిలా మాట్లాడకూడదు.


"స్త్రీ యెంత చదువుకున్నా వుద్యోగం చేస్తున్నా పెళ్ళి విషయం వచ్చేసరికి పురుష అహంకారానికి బలి అయి పోతూనేవుంది ఈ దేశంలో ఆడపిల్లగా పుట్టటం శాపం" యిప్పుడేం చేయను శివకృష్ణ చెప్పిన తియ్యటి మాటలకి మోసపోయాను. యిప్పుడు శిక్ష అనుభవిస్తాను. శ్రీధర్‌గారూ యిప్పుడేం చేయను. చూడండీ మీరు నా కోసాయం చెయ్యగలరా!"

"చెప్పండి తప్పక చేస్తాను"

"ఆరోడ్డు మీద ఎవరన్న పోతూన్నా ఆపి అడగండి. యీ గుడిలో ఓఆడపిల్ల పెళ్ళి ఆగిపోయి విలపిస్తోంది మీ లో ఎవరన్నా జాలిపడి ఆపిల్లనిపెళ్ళాడతారా! అయితే రండి" అని చెప్పండి

శ్రీధర్ చప్పున దగ్గరగా వచ్చి శ్రీదేవి చెయ్యి పట్టుకున్నాడు

"మీరు జరిగిన దానికి యింతలా



కదిలిపోకూడదు."

"నీకు తెలియదు నాస్థితి వెళ్ళండి ఎవరన్నా దొరికితే తీసుకురండి తలవంచి మూడు ముళ్ళు వేయించుకుంటాను."

"యిది పిచ్చి నిర్ణయం శివకృష్ణ చేసిన పనిని మీరు మిమ్మల్ని యిలా శిక్షించు కోవటం అవివేకం" కోపంగా అన్నాడు.

"అవివేకం అని నాకు తెల్సు. కానీ మరోదారిలేదు వెళ్ళండి వెతుక్కురండి పెళ్ళికొడుకుని"

"యెవరన్నా దొరికితే నేతీసుకువస్తాను మీరు తలవంచుతారు సరె ఆ తర్వాత హాయిగా బ్రతగ్గలరా"

కానీ మరోదారి లేదు.

శ్రీధర్ తల అడ్డంగా వూపుతూ

"ఈ విషయం వదిలెయ్యండి ముందు జరగవల్సిన విషయంలో సరైన నిర్ణయం తీసుకోండి. జీవితంలో యిలాంటివి జరిగినప్పుడు ఆవేశం కాదు కావల్సింది ఆలోచన"

"నిజమే కానీ నాకేం ఆలోచన తోచటం లేదు."

"నేను చెప్తాను వినండి. గతానికి గడియ పెట్టండి మనసుని సమాధాన పర్చుకోండి అప్పుడు నాదగ్గరకిరండి నేను మిమ్మలి పెళ్ళి చేసుకుంటాను."

"శ్రీధర్‌గారూ" శ్రీదేవి నీళ్ళునిండిన కళ్ళు యెత్తి శ్రీధర్ వైపు చూడసాగింది ఆమె కళ్ళలో "నమ్మకం" కాదు ఆశ్చర్యం కన్పిస్తోంది!

"నిజంగా చెప్తున్నాను. "నిజంగా చెప్తున్నాను" మనస్ఫూర్తిగా చెప్తున్నాను

నా విషయం అంతా తెల్సిన మీరు ఈ నిర్ణయానికి యెలా రాగలిగారు! ఇది కలా నిజమా!

కలకాదు నిజం చెప్పాను కదూ గతానికి గడియపెట్టండి. ఇద్దరం కల్సి "వర్తమానం అనే వాకిలి తెరుద్దాం"

శ్రీదేవి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు శ్రీధర్. ○

SOME భాషణాలు

జ్యోతి మే 63 సంచికనుంచి పునర్ముద్రిస్తున్నాము

—కొడవటిగంటి కుటుంబరావు.
—రావికొండలరావు.

శ్రార్ధక్రియ



—పరీక్షలొస్తున్నాయి, కాస్త శ్రద్ధగా చదవరా!
—చదివి
—పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకో
—తెచ్చుకుని?
—మంచి ఉద్యోగం సులువుగా సంపాదించుకో
—సంపాదించుకుని!
—డబ్బు గడించుకో
—గడించుకుని?
—పెళ్ళాం పిల్లల్ని పోషించుకో
—పోషించుకుని?
—(విసుగెత్తి) నీ యిష్టం వచ్చినట్టు చావు!
—చచ్చి?......

అగ్నిపరీక్ష

—అబ్బాయ్, ఒక చిన్న సలహా చెప్పు
—ఓ, ఏ విషయం?
—నా దగ్గర ఒక అయిదువేలు చేరింది. ఏం చేస్తే బావుంటుంది అంటావు?
—ఏదన్నా పెట్టుబడి చేస్తేసరి
—అదేగా నిన్నడుగుతూంటా?
—ఇళ్ళస్థలం కొనిపారెయ్యి,
—పారెయ్యమన్నావు కావు నయం. చేతిలో ఉన్న డబ్బు కాస్తా పోతుంది. స్థలం స్థలంగానే ఉంటుంది?
—ఇల్లు కట్టి అద్దెకియ్యి.
—ఇల్లు కట్టడానికి డబ్బేది? మనకొచ్చే అద్దెకన్నా అప్పుమీద వడ్డీ జాస్తి అవుతుంది
—వడ్డీ కావాలంటే ఎవరికన్న అప్పుపెట్టు.
—బాగా చెప్పావులే! వాడు కాస్తా ఎగ్గొడితే కోర్టుచుట్టూ తిరగలేక చావాలి,


—అయితే సేవింగ్స్ బాండ్లో, సర్టిఫికెట్లో కొను.
—పావలా వడ్డీరాదు. ఇదేనా నీ సలహా?
—పోనీ ఏదన్నా వ్యాపారం చెయ్యి.
—నష్టం వస్తే?
—నీకు నష్టం రాకూడదు, మంచి వడ్డీ గిట్టుబాటు కావాలి, వడ్డీలకివ్వగూడదు, డబ్బు స్థిరాస్తిగా మారరాదు, చరాస్తిగాను ఉండరాదు. ఇంక నేను నీకేం చెప్పనూ?
—నేను నువ్వేదో చెబుతావుగదా అనుకుంటే, నువ్వు నన్నే అడుగుతున్నావూ? సరిపోయింది!......

అనుమాన పిశాచి



—ఈ చీనా వాళ్ళున్నారే-
—ఏ చీనావాళ్ళు?
—ఏ చీనా వాళ్ళేమిటి? నా శ్రాద్ధం!
—సిల్కులమ్మే చీనావాళ్ళా? షర్ట్సు కట్టే చీనావాళ్ళా? రంగుకాగితాల చుట్టలూ, విసన కర్రలూ చేసే చీనావాళ్ళా? హోటళ్ళు నడిపే చీనావాళ్ళా....
—వీళ్ళ మాట కాదోయ్. రాజకీయాల మాట చెబుతున్నాను!
—రాజకీయంగా అయినా హాంకాంగ్‌లో చీనా వాళ్ళున్నారు. మలయాలో ఉన్నారు, ఇండోచీనాలో ఉన్నారు. కొరియాలో ఉన్నారు, తాయివాన్‌లో వున్నారు- అమెరికాలో ఉన్నారు- ఎవరని?
—మన సరిహద్దున అఘోరిస్తున్న వాళ్ళు!
—ఏది మన సరిహద్దు? నీఫా సరిహద్దా, లడాఖ్ సరిహద్దా, సింకియాంగ్, సరిహద్దా, నేపాల్ సరిహద్దా, భూతాను సరిహద్దా- ఏ సరిహద్దు?
—మాక్ మహాన్ సరిహద్దు మాటోయ్-
—అదెక్కడ వుంది? ఎవరికీ స్పష్టంగా తెలీటంలేదుగా? వాళ్ళొకటంటున్నారు. మనవొకటంటున్నాం! వాళ్ళది నిజమా? మనది నిజమా? చర్చలు సాగితేగాని తేల్దు. చర్చలింకా జరగలేదు. అప్పుడే జరిగేట్టులేవు. మనమప్పుడే మక్‌మహాన్ సరిహద్దంటే ఎలాగా?
—నీతో మాట్లాడ్డమే బుద్ధి పొరపాటూ?
—ఎంచేత బుద్ధిపొరపాటూ?
—నా బొందచేత!
—నా బొంద అంటే అర్థమేమిటి? ఆ మాట నిఘంటువులో కూడా లేదే?...

రైల్వే జంక్షన్



రంశెట్టి సాయి

ఇద్దరూ లేచి థియేటర్ దగ్గరకెళ్ళి నిలబడ్డారు. మరి కొద్దిసేపట్లో డాక్టరు రాంజీరావ్ థియేటర్‌లోనుంచి ఇవతలకు వచ్చాడు.

అతనిమొఖం పాలి పోయిఉంది. కళ్ళల్లో ఏదో నిర్లిప్తత నిరాసక్తత- స్వప్న ఆదుర్దాగా అతని దగ్గరకు నడిచింది.

"డాక్టరుగారూ! సుహాసిని కెలాఉంది?" అంది కలవర పాటుతో.

"మరో అయిదారు గంటలు గడిస్తే గానీ చెప్ప లేము."

స్వప్నకు కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయ్.

"మనం వెంటనే వెళ్ళి సుహాసిని పేరెంట్స్‌ని తీసుకొస్తే బావుంటుంది." అంది భవానీ శంకర్‌తో. "యస్! దటీజ్ బెటర్" అన్నాడు రావ్.

వాళ్ళిద్దరు వడివడిగా అక్కడినుంచి నడుస్తూ వెళ్ళిపోయారు.

రాంజీరావ్ పైప్‌వెలిగించుకున్నాడు. రావ్‌కి స్టేషన్ కెళ్ళాలంటే చిరాగ్గాఉంది. జనరల్ మేనేజర్‌ని కల్లోలమయిన మనసుతో, ఇలాంటి సైక్లోన్ గొడవ మధ్యలో కలుసుకోవటానికి ఏ మాత్రం మనస్కరించటం లేదు.

"మనం ఇంకస్టేషన్ కెళ్దామా?" అడిగాడు రాంజీరావ్.

"ఓ. కె! లెటజ్‌గో-" అంటూ అయిష్టంగా బయల్దేరాడు రావ్.

కారు హాస్పిటల్ దగ్గరకొచ్చేసరికి మహీధర్ వాళ్ళ జీప్ ఎదురుగ్గా వచ్చి ఆగింది. మహీధర్ దిగి రావ్ దగ్గర కొచ్చాడు.

"ఆర్మీ జవాన్లు తప్పమిగతావాళ్ళందరూ వచ్చేశారండీ!" చెప్పాడతను.

"ఓ. కె! లెటజ్ గోటూస్టేషన్! జనరల్ మేనేజర్ వచ్చారట!"

మహీధర్‌లో సహనం నశించిపోయింది. జనరల్ మేనేజర్ వచ్చాడంటే తను మరో పది పన్నెండు గంటలవరకూ స్టేషన్ వదలటానికి వీలుండదు.

"ఊహూ! తనవల్ల కాదది! ఇప్పటికే తను చాలా విలువయిన సమయం పోగొట్టుకున్నాడు. తనకు తులసిముఖ్యం! తీయని అనుభూతి ముఖ్యంగానీ తన జీవితాన్ని ఓ గానుగెద్దు జీవితంలా చేసే ఈ ఉద్యోగం కాదు!"

"అయామ్‌సారీ సార్? నేను అర్జెంటుగా ఇంటికెళ్ళాలి!"

రావ్ అతని సమాధానానికి ఆశ్చర్యపోయాడు.

"నేను ఇంటికెళ్ళాలి మహీధర్! నాకూపనుంది! కానీ అవతల జనరల్ మేనేజర్ వచ్చాడు కాబట్టి..."

"ఎవరయినా రానీండి! నాకు రెస్ట్‌కావాలి ముందు!"

"కానీ జనరల్ మేనేజర్ విషయం మీకు బాగా తెలుసు! వెంటనే ఆయనను కలుసుకోలేకపోతే లేని పోని సమస్యల్లో ఇరుక్కోవల్సివస్తుంది-"

"అయామ్ ప్రిపేర్డ్ ఫర్ ఎనిథింగ్ సార్!"

రావ్ కేంమాట్లాడాలో తెలీటంలేదు. జనరల్ మేనేజర్‌ని లెఖ్ఖ చేయని మొదటి ఆఫీసర్‌ని చూస్తున్నాడు తను.

తను కూడా మహీధర్‌లాగానే- తెగించి ఇంటికెళ్ళిపోతే బాగుండునన్నుంది. కానీ ఆతెగింపు ఎంచేతో రావటంలేదు.

"జనరల్ మేనేజర్ రాగానే రంగనాయకుల్ని డిస్‌మిస్ చేసిన విషయం మీకు తెలుసా?" అడిగాడు రావ్.

"నన్ను డిస్‌మిస్ చేసినా- అయ్ డోంట్ కేర్ సర్-"

అనేసి మోకాలు లోతు నీళ్ళల్లోనుండి వడివడిగా నడుస్తూ వెళ్ళిపోసాగాడు.

రావ్ నిశ్చేష్టుడయాడు. ఎక్కడిదీ తెగింపు అతనికి?

చేసేది లేక కారు స్టార్ట్ చేశాడతను.

○ ○ ○ ○

మహీధర్ రిక్షాదిగి, జేబులోనుంచి చేతికందిన నోటు తీసి రిక్షావాడి చేతిలో పెట్టి త్వర త్వరగా తన క్వార్టర్స్‌వేపు పరుగెత్తాడు. గానీ ఆఖరి మెట్టుమీదే చటుక్కున ఆగిపోయాడు. తలుపుకి తాళంకప్ప కనబడుతోంది.

ఒక్కసారిగా, నిరాశా, నిస్పృహలు ఆవరించినాయతనిని. కొద్ది క్షణాలు అక్కడే శిలాప్రతిమలా నిలబడిపోయాడు, తనమీద తనకే కోపం వస్తోంది. తనే చేతులారా చేసుకున్నాడిది.

"అంకుల్ ...."

వెనక్కు తిరిగి చూశాడు మహీధర్.

ఎదుటి క్వార్టర్స్‌లో ఉండే కుర్రాడు కింద మెట్టుమీద నిలబడి ఉన్నాడు.

"ఆంటీ ఈ తాళంచెవి మీరొస్తే ఇమ్మంది అంకుల్!" అన్నాడతను తాళం చెవి అందిస్తూ.

"ఆంటీ వెళ్ళిపోయి ఎంతసేపయింది?" ఆత్రుతగా అడిగాడు మహీధర్.

"ఇప్పుడే అంకుల్! అయిదు నిముషాలవుతుందేమో...."

మహీధర్ ఇంక ఆలస్యం చేయలేదు. ఇంచుమించుగా పరుగెడుతున్నట్లు రోడ్డుమీదకొచ్చాడు. తను వచ్చిన రిక్షాయే ఖాళీగా తిరిగి వెళ్తోంది.

"ఏయ్ రిక్షా...." నీళ్ళల్లోనే పరుగెడుతూ రిక్షా చేరుకుని, ఎక్కి కూర్చుని "త్వరగా బస్‌స్టాండ్ పోని" అన్నాడు ఒగరుస్తూ.

రిక్షా నెమ్మదిగా నీళ్ళల్లో కదలసాగింది.


"తులసి తప్పక బస్‌స్టాండ్‌లో ఉంటుంది." అనుకున్నాడు తను ఆశగా

○ ○ ○ ○

రావ్ మెయిన్ ప్లాట్‌ఫారం మీద కొచ్చేసరికి అక్కడి పరిస్థితి భయంకరంగా కనిపించింది. వర్షం, గాలీ కూడా తగ్గిపోవటంతో ప్రయాణీకులంతా కాఫీ ఫలహారాల కోసం ఎగబడ్డారు.

రిఫ్రెష్‌మెంట్స్ రూమ్‌లన్నీ జనంతో క్రిక్కిరిసి పోయినయ్. రాత్రి ప్రైవేట్ హోటల్‌కి ఆర్డర్ చేసిన ఫలహారాలేమయిపోయాయో అర్థం కావటం లేదతనికి.

రావ్ చూస్తుండగనే "ఫలహారాలు అయిపోయినవి" అన్న బోర్డురాసి కౌంటర్



మీద పెట్టారు బేరర్లు.

అందరినీ తోసుకుంటూ స్టేషన్ సూపరింటెండెంట్ రూమ్ చేరుకున్నాడు రావ్. ఆ రూమ్‌కూడా ప్రయాణీకులతో నిండిపోయి ఉంది. జనరల్ మేనేజర్‌కి అతనిని చూడగానే ఆకలిగా ఉన్న సింహానికి మేకపిల్ల దొరికినట్లయింది

"కమాన్ రావ్! కమాన్! ఆపే హీ కా ఇంతెజార్ హై!" అన్నాడు కసిగా

రావ్ ఆతనికెదురుగ్గా ఉన్న కుర్చీలో అనీజీగా కూర్చున్నాడు. ఓ పక్క రంగనాయకులు దిగాలుపడిన మొహంతో నిలబడి ఉన్నాడు.

"ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందీ కలుగకూడదని నేను నిన్నే మీకు చెప్పాను. మీరేం చేస్తున్నట్టు? ఇక్కడున్న ప్రయాణీకులలో మూడొంతుల మందికి ఫలహారాలు దొరకలేదట! దీనికి మీరేం చెస్తారు?" ఇంగ్లీష్ సింహంలా అరిచాడు జనరల్ మేనేజర్.

రావ్ తను చేసిన ఏర్పాట్లగురించి ఏదో చెప్పబోయాడుగానీ ఆయన వినిపించుకోలేదు.

"రావ్! బి రెడీ! యూ ఆర్ జాయినింగ్ టూ నార్త్ ఫ్రాంటియర్ రైల్వే-"

రావ్ గుండె ఝల్లుమంది.

సరిగ్గా అప్పుడే డి.సి.యస్ రాజగోపాలన్ ప్రయాణీకులందరినీ తోసుకుంటూ లోపలికొచ్చాడు హడావిడిగా!

"సార్! మనం ఆర్డర్ చేసిన ఫలహారాలు వచ్చేసినయ్."

రావ్ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"ఆల్‌రైట్ ప్లాట్‌ఫారంమీద మన రిఫ్రెష్‌మెంట్ స్టాల్స్‌ద్వారా సేల్స్ మొదలు పెట్టమని చెప్పండి! క్విక్-" చెప్పాడు రావ్.

రాజగోపాలన్ వెళ్ళిపోయాడు. అతనితో పాటు చాలామంది ప్రయాణీకులు



కళ్ళులేని బ్రతుకొక నరకం...

రాజేశ్వరమ్మ గారు ఉమన్స్ క్లబ్ నుంచి బయటికొచ్చి అక్కడ అడుక్కుంటున్న ఓ కుంటి బిచ్చగాడిని చూసి తెగజాలిపడి ఓ పావలా బిళ్ళ వేశారు.

అతగాడ్ని కొంచెం సంతోషపరచాలని కూడా అనిపించి "కుంటివాడిగా బ్రతకటం చాలా కష్టమేరా అబ్బీ! కాని గుడ్డివాళ్ళకు ఇంకెంత కష్టమో కొంచెం ఆలోచించు! అందుచేత నువ్వు గుడ్డివాడు కానందుకు ఎంతో సంతృప్తి పొందాలి." అందామె.

" అవునమ్మగారు! " ఒప్పుకున్నాడువాడు. "నేను గుడ్డివాడిగా ఉన్నప్పుడు అందరూ చెల్లని నాణాలే వేస్తూండేవారు,"

రిఫ్రెష్‌మెంట్ స్టాల్స్‌వేపు నడవసాగారు.

మరోనిముషంలో ఎనౌన్స్‌మెంట్ కూడా వినిపించసాగింది.

ప్రయాణీకులకు మనవి!

"రైల్వే రిఫ్రెష్‌మెంట్ స్టాల్స్‌లో ఫలహారాల సప్లయ్ ప్రారంభమయ్యింది. కావలిసినవారు దగ్గరలో ఉన్న స్టాల్స్‌కి చేరుకోవలసిందిగా కోరుతున్నాము."

జనరల్ మేనేజర్ కొంచె శాంతించాడు.

"వాటెబౌట్ ది ట్రాక్ పొజిషన్ రావ్? ఎనీ న్యూస్?''

"వైజాగ్‌సైడు మెడ్రాస్ డైరక్షన్‌లో చాలా క్లియర్ అయ్యాయ్ సార్! ఖాజీపేట డైరక్షన్‌లో డి.ఇ.యన్ రాధాకృష్ణ ట్రాలీమీదకు వెళ్ళారు. ఆయన తిరిగి వస్తేగానీ పొజిషన్ తెలీదు."

"ఏదేమైనా ఢిల్లీట్రైన్స్ ఈ సాయంత్రానికల్లా స్టార్ట్ అవాలి మిస్టర్ రావ్! త్వరగా అప్రయత్నాలు ప్రారంభించండి!"

"యస్సార్!"

రావ్ అక్కడినుంచి లేచి ఏ ఎస్సెమ్ ఆఫీసువేపు నడిచాడు.

ం ం ం ం

మహీధర్ బస్‌స్టాండ్‌ముందు రిక్షాదిగి లోపలకు పరుగెత్తాడు. బస్‌లన్నీ ఎక్కడపడితే అక్కడ అస్తవ్యస్తంగా నిలబడి ఉన్నాయి. ప్రయాణీకులు వెయిటింగ్ హాలంతా నిండిపోయి ఉన్నారు. ఎంక్వయిరీ కౌంటర్ దగ్గర పెద్దగుంపు చేరిపోయింది.

"సాయంత్రం వరకూ ఏ బస్సు వెళ్ళదండీ! ఏ డిపోనుంచయినా బస్‌లువస్తే ఆ రూట్లో మా బస్‌లు బయల్దేరతాయి. అంతవరకూ మేమేమీ చెయ్యలేం?" అంటూ

అందరికీ పదే పదే చెప్తున్నాడు ఎంక్వయిరీ క్లర్క్.

పావుగంటలో బస్‌స్టాండంతా వెతకటం పూర్తయిపోయింది గానీ ఆమెజాడ తెలీలేదు మహీధర్‌కి.

బస్‌లేమీ బయల్దేరవని తెలిసి- ఒకవేళ- స్టేషన్‌కివెళ్ళిందేమో!

ఆ ఆలోచన రాగానే రిక్షాలో స్టేషన్‌కి బయలుదేరాడతను.

ఆ క్షణంలో అతని మనస్సులో మరో ఆలోచన లేదు. కేవలం తులసే మనసంతా నిండిపోయి ఉంది.

స్టేషన్ దగ్గర దిగ్గానే వెయిటింగ్ హాల్‌లో క్రిక్కిరిసిపోయున్న ప్రయాణీకుల్ని చూస్తూనే ఏంచేయడానికి తోచక నిలబడి పోయాడు.

ఇంతమందిలో తులసిని కనుక్కోగలడా తను?

అంతలోనే రోషం, పట్టుదల పొంగుకొచ్చినయ్. ఆమెను ఎలాగైనా సరే కనుక్కోగలడు! కలుసుకో గలడు! అంతే!

జనంలోకి జొరబడ్డాడతను. స్త్రీలందరినీ పరీక్షగా చూస్తూ వెతకటం ప్రారంభించాడు.

అరగంటసేపు పట్టింది ఆ గాలింపు పూర్తయేసరికి.

అక్కడ లేకపోతే నెంబర్ ఫైవ్ ప్లాట్‌ఫారంమీద ఉండి ఉండాలి! లేడీస్ వెయిటింగ్ రూమ్‌కూడా అక్కడే ఉంది.

ఇంచుమించుగా పరుగుతోనడిచాడు నెంబర్ ఫైవ్ ప్లాట్‌ఫారంచేరుకున్నాడు.

అక్కడే ఇసుకవేస్తే రాలని జనం- సముద్రపు ఘోషలా ఉంది శబ్దం!

ఆ రెండు ప్లాట్‌ఫారాలూ వెతకాలంటే గంటకు తక్కువ పట్టదు.

జనంలోకి చొచ్చుకుంటూ, వెతుకుతూ ముందుకి నడవసాగాడతను. కొంత దూరం నడిచాడోలేదో సడెన్‌బ్రేకులు వేసినట్లు ఆగిపోయాడతను.

ఎదురుగ్గా-

చిరునవ్వుతో-

ఆప్యాయంగా పలుకరిస్తూ కనిపించాడు రావ్.

"థ్యాంక్యూ మహీధర్! త్వరగా వచ్చేశారు-" ఆనందంగా అన్నాడు రావ్. "జనరల్ మేనేజర్‌తో మాట్లాడాను. అర్జంటుగా ఢిల్లీ డైరక్షన్ ట్రైన్స్ స్టార్ట్ చేయా అంటున్నారాయన. మీరు ఆ వ్యవహారాలు చూచుకుంటే..."

మహీధర్‌కి మతి పోయినట్లయింది. కోపం కూడా ముంచుకొచ్చింది గానీ బయటకు కనబడనీకుండా హఠాత్తుగా పక్కకు తిరిగి జనంలోకి దూసుకుపోతూ క్షణాల్లో రావ్‌కి కనిపించకుండా మాయమయి పోయాడు.

రావ్ అతనివెనుకే "మహీధర్" అని పిలుస్తూ రెండడుగులు వేసి అతని జాడ తెలీక నిలబడిపోయాడు.

నవ్వూ కోపం రెండూ వచ్చినాయతనికి.

○ ○ ○ ○ ○



డి. ఇ. యన్ రాధాకృష్ణ ట్రాలీలో రాయనపాడు చేరుకున్నాడు. డబల్ లైన్‌లో- ఒకటి- రైళ్ళు నడప డానికి ఏమాత్రం వీల్లేనంతగా దెబ్బతింది. రెండో లైన్‌కి మాత్రం రెండు చోట్ల గట్లు తెగిపోయినయ్. అప్పటికప్పుడు రెండు మూడు వాగన్ల కోల్‌యాష్ అక్కడికి చేరిస్తే అది రిపేర్ అయిపోతుంది. రాయన పాడ్ చేరుకుంటూండగానే కొండపల్లి వేపునుంచి పర్మనెంట్ వే ఇనిస్పెక్టర్ ట్రాలీ మీద ఎదురొచ్చాడు.

"గుడ్‌మార్నింగ్ సార్!" అన్నాడుతను రాధాకృష్ణను చూడగానే ట్రాలీ దిగి.

"ఎలావుంది ట్రాక్?"

"నో డామేజ్‌సార్! ఖాజీపేట వరకూ బాగానే ఉంది!"

రాధాకృష్ణ చకచక ఆలోచించాడు.

"ఆల్‌రైట్! మీకు దగ్గర్లో ఉన్న రెండు గాంగ్‌లు తీసుకుని రాయన్‌పాడ్- విజయవాడమధ్య చిన్న రిపేర్స్ ఎటెండవండి! నేను విజయవాడ వెళ్ళి వెంటనే కోల్‌యాష్ వాగన్స్ పంపిస్తాను-"

"ఓ. కే. సార్!"

ట్రాలీ వెనక్కు తిప్పి విజయవాడ వేపు బయల్దేరాడతను.

○ ○ ○ ○ ○

స్టేషన్ మాస్టర్ ఆఫీసంతా జనంతో నిండి పోయిఉంది

అందరూ రైళ్ళ రాకపోకల గురించి ఆత్రుతగా ప్రశ్నించే వారే! వాళ్ళందరినీ నెట్టుకుంటూ లోపలకు చేరుకున్నాడు రావ్.

రాధాకృష్ణ వైర్‌లెస్‌లో యార్డ్‌మాస్టర్‌తో మాట్లాడుతున్నాడు.

"ఖాళీ వాగన్లు అర్జంటుగా గ్రూప్ చేయండి కోల్‌యాష్ నింపాల్సి ఉంటుంది నేను పది నిమిషాల్లో అక్కడికొస్తున్నాను గాంగ్ తీసుకొని...."

ఫోన్ డిస్కనెక్ట్ చేసి రావ్ దగ్గర కొచ్చాడతను.

"ట్రాక్ చెక్ చేసి వచ్చానండీ! ఖాజీపేట డైరక్షన్‌లో సాయంత్రాని కల్లా ట్రైన్స్ స్టార్ట్‌చేయవచ్చు-"

రావ్ గుండెల్లో రాయిపడింది.

అంటే చంద్రకళ సాయంత్రాని కల్లా బయల్దేరుతుంది!

"నేను యార్డ్‌లో కెళ్ళి కోల్ యాష్ వాగన్స్ స్పాట్‌కి తీసుకెళ్తున్నా సార్! మా పి. డబ్ల్యూ. ఐ లందరూ గాంగ్స్‌ని తీసుకొని బయల్దేరా రప్పుడే!"

రాధాకృష్ణ వెళ్ళిపోయాడు.

రావ్ మనసంతా పాడయిపోయింది. చంద్రకళతో పాటు- ఆసాయంత్రం తనఆశలూ, తన కోరికలూ, తన ప్రేమా-తన భవిష్యత్తూ-అన్నీ తనను వదలి వెళ్ళిపోతాయ్.

మళ్ళీ దుర్భరమైన ఒంటరిజీవితం మొదలు-

సాయంత్రం అయిదు గంటలనుంచీ ఉదయం తొమ్మిది గంటల వరకూ- ఒక్కడే ఇంట్లో కూర్చొని ఆలోచిస్తూ- అర్థ రాత్రుళ్ళు మెలుకువ వచ్చినప్పుడు- మళ్ళీనిద్రపట్టక స్లీపింగ్‌పిల్స్ వేసుకుంటూ- తన భార్య పోయిన తర్వాత మళ్ళీ కాలం స్త్రీస్పర్శలేకపోవటం వల్ల అప్పుడప్పుడూ ఎదురుతిరిగే యవ్వనాన్ని చల్లని షవర్‌బాత్‌తో చల్లబరుస్తూ-

ఎలా ఈ జీవితంగడపడం? ఎందుకిలాంటి జీవితం గడపటం?

అక్కడే అప్రయత్నంగా కూర్చుండిపోయాడు రావ్.

అతనిచేతులు అతనికి తెలీకుండానే ఎదురుగ్గా ఉన్నఫోన్ అందుకుని రింగ్ చేసినయ్.

"హలో-" చంద్రకళ గొంతు.

"చంద్రకళా! నేను... రావ్‌ని...."

"గుడ్ గాడ్! వచ్చేశారన్నమాట! ఆ ట్రైన్‌లో ఉన్న వాళ్ళందరూ క్షేమంగానే ఉన్నారా?" ఆత్రుతతో అడిగిందామె.

"ఓ అందరినీ అంతకు ముందే హెలికాప్టర్స్‌లో విజయవాడకు తీసుకొచ్చాము."

"అమ్మానాన్నా కూడా ఇంతకుముందే వచ్చేశారు. అన్నట్టు ఢిల్లీ డైరక్షన్ ట్రైన్స్ ఎప్పుడు స్టార్ట్‌చేస్తున్నారు?"

"సాయింత్రానికి స్టార్ట్ అవుతాయనుకుంటున్నాము."

"బ్రతికించారు! అంటే రేపు సాయింత్రానికల్లా ఢిల్లీచేరుకోవచ్చు! కదూ?"

"చంద్రకళా! నువ్వు ఎక్కడికి వెళ్ళటం లేదు! ఇక్కడే- నాతోనే- శాశ్వతంగా ఉండిపోతున్నావ్! ప్లీజ్! కాదనకు!"

బరువైన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వినబడినయ్ ఫోన్‌లో.

"రావ్! నన్నుక్షమించు! నేను బొమ్మనుకాదు! హఠాత్తుగా స్థానం మార్చ



డానికి?

ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది.

రావ్ లేచి బయటికొచ్చాడు. మనసంతా వ్యథతో నిండిపోయింది.

ప్రయాణీకుల హడావుడి మరింత ఎక్కువయిపోయింది.

ఎనౌన్సర్‌గొంతు వాళ్ళ రొదలో అస్పష్టంగా వినబడుతోంది.

"ప్రయాణీకులకు విజ్ఞప్తి!"

మద్రాసునుండి ఢిల్లీ వెళ్ళు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు సాయింత్రం షుమారుఅయిదు గంటలకు బయల్దేరనున్నవి.

ఢిల్లీ నుండి మద్రాస్ వెళ్ళవలసిన రైళ్ళనుకూడా-రైలుకట్టకు గండ్లు పడిన కారణంగా- సికింద్రాబాద్, వాడిమీదుగా మళ్ళించడం జరుగుతుంది. అవి కూడా సాయింత్రం అయిదుగంటల తర్వాత బయల్దేరనున్నవి.

ప్రయాణీకులకు మరొక మనవి!

"అన్ని ప్లాట్‌ఫారాలమీద భోజనం విక్రయించే కౌంటర్లు మరికొద్ది సేపట్లో తెరవ బడతాయి.

ం ం ం ం ం

మహీధర్ లేడీస్ వెయిటింగ్ రూమ్‌దగ్గర ఛటుక్కున ఆగిపోయాడు. లోపల తులసి వారపత్రిక చదువుతోంది

అతని హృదయం ఆనందంతో పొంగిపోయింది. వడివడిగా నడిచి ఆమె కెదురుగ్గా నిలబడి "తులసీ" అంటూ పిలిచాడు ప్రేమగా ఆప్యాయంగా.

ఆమె చటుక్కున పత్రికలోంచి తలెత్తి అతనివేపు చూసింది.

మహీధర్ విస్తుపోయాడు.

ఆమె తులసి కాదు! తనెలా పొరబాటుపడ్డాడో తెలీటంలేదు. బహుశా చీర రంగునిచూచి- అలా అనుకున్నాడేమో!

కానీ తనకు ఆమె మొఖం స్పష్టంగా కనిపించినట్లనిపించిందే!


"ఎవర్ని" ప్రశ్నార్థకంగా మహీధర్ వేపు చూసిందామె.

"సారీ మిమ్మల్ని చూచి మా వాళ్ళనుకున్నాను...." అనేసి బయటకొచ్చేశాడతను. "ఎవరో ఒంటరిగా ఉందని వెధవ్వేషాలేయడానికి వచ్చినట్లున్నాడు" ఆమె మరో స్త్రీతో అంటోంది. మళ్లీ గాలింపు ప్రారంభమయిపోయింది.

ఈసారి నడుస్తుంటే వళ్ళంతా తేలిపోతున్నట్లనిపించసాగిందతనికి. ఎందుకలా అవుతుందో తెలీటంలేదు. ప్లాట్‌ఫారం చిట్టచివరి కొచ్చేశాడు. వర్షపు చినుకులు ఉండుండి పడుతూనే ఉన్నాయ్.

మరొక్కసారి ప్లాట్‌ఫారం రెండోవేపు నడవాలి!

హఠాత్తుగా అతనికి గుర్తుకొచ్చింది! అవును! తను భోజనం చేయలేదు. రాత్రీ మధ్యాహ్నం అసలు ఆకలే తెలీలేదు తనకు! తులసిని ఏ క్షణానికా క్షణం చేరుకోగలనన్న ఆశ ఆకలి దప్పులను పూర్తిగా మరిపించింది.



నెమ్మదిగా నడవసాగాడతను.

రిఫ్రెష్‌మెంట్ స్టాల్‌లో కూడా వెతికి బయటికొస్తూంటగా హఠాత్తుగా ఎదురుగ్గా వచ్చాడు జనరల్ మేనేజర్ పాయ్.

అతని వెనుకే ,స్టేషన్ సూపరింటెండ్ రంగనాయకులూ మరో ఇద్దరు ఆఫీసర్లుకూడా ఉన్నారు.

హఠాత్తుగా ఎదురవటంతో అప్రయత్నంగా "గుడ్‌మార్నింగ్ సార్!'' అన్నాడు మహీధర్ విష్ చేస్తూ.

"గుడ్‌మార్నింగ్! వేర్‌ఆర్ యూ ఆల్ దిస్ టైమ్?" చిరాకుగా అడిగాడతను.

మహీధర్‌కేం చెప్పాలో తెలీలేదు. ఎలాగోలా తప్పించుకోవాలిప్పుడు! లేకపోతే తులసిని వెతికే అవకాశం కూడా వదులుకోవాల్సి వస్తుంది. మహీధర్ మెదడు వేగంగా పనిచేసింది.

మరుక్షణంలో అతని శ్రమ ఫలించింది.

"అయామ్ సారీసార్! నేను మహీధర్ని కాదు! అయామ్ హిజ్ యంగరు బ్రదర్! నా పేరు గిరిధర్! నేనూ మా బ్రదర్‌ని కలుసుకోడానికే వచ్చాను-"

పాయ్ ఆశ్చర్యపోయాడు. అతని మాటలు నమ్మాలో నమ్మకూడదో కూడా తెలీటం లేదు.

"ఓ! అయామ్ సారీ!" అన్నాడు అనుమానంగా.

"దట్సాల్‌రైట్ సర్! మా ఇద్దరికీ చాలా పోలికలుండటం మూలాన చాలా మంది ఇలాగే పొరబాటు పడుతుంటారు-''

పాయ్ కాంటీన్‌వేపు నడిచాడు. అందరూ ఆయనను అనుసరించారు. రంగనాయకులు మాత్రం మరోసారి మహీధర్‌వేపు అనుమానంగా చూశాడు. మహీధర్ ఇంకొక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా మళ్లీ తులసికోసం గాలింపు

మొదలు పెట్టాడు.

ం ం ం ం

రావ్ పూర్తిగా బిజీ అయిపోయాడిప్పుడు.

కలెక్టర్‌తో మాట్లాడి మెడ్రాస్ డైరక్షన్‌లో రోడ్ పరిస్థితి తెలుసుకున్నాడు, ఒకే ఒక్కచోట బ్రిడ్జి కొట్టుకుపోయినట్లు వార్త అందింది. అంతవరకూ వెళ్ళాల్సిన ప్రయాణీకులందరినీ పంపించటానికి ఆర్టీసీ బస్‌లను ఏర్పాటు చేశాడు.

జనరల్ మేనేజర్‌కూడా ప్లాట్‌ఫారంమీదే ఉన్నాడని తెలియటంతో పనులన్నీ చాలా వేగంగా జరిగి పోతున్నాయ్.

సాయంత్రం అవుతుండగా డి.ఇ.యస్ రాధాకృష్ణ తిరిగి వచ్చాడు.

"డౌన్ డైరక్షన్ ట్రాక్ రిస్టార్టెడ్ సార్! టెంపరరీ సింగిల్ లైన్‌వర్కింగ్ ఇంట్రడ్యూస్ చేసి ట్రైన్స్ స్టార్ట్ చేయవచ్చు-" అన్నాడు రాధాకృష్ణ.

రావ్ మొఖంలో కళ పోయింది.

"ఆల్‌రైట్! నేనిప్పుడే జి యమ్‌ని కన్సల్ట్‌చేసి వస్తాను!" అంటూ లేచి బయటకొచ్చాడు

ప్లాట్ ఫారమంతా కేకలు- అరుపులు- మధ్యలో ఎనౌన్స్‌మెంట్స్- తోపులాట జరిగి పోతోంది. ఎక్కడచూసినా చిందరవందరగా పరుగెత్తుతూ- కిటకిటలాడి పోతూ జనం- కొంతమంది భోజనం పాకెట్లు తీసుకునీ, కొంతమంది పంపులోనుంచి నీళ్లు తీసుకునీ- రావ్ టైమ్ చూచుకున్నాడు.

అయిదుంబావు-

అంటే ఇంకో గంటా,'గంటన్నరలో చంద్రకళ వెళ్లిపోతుంది. అతని మన సంతా బాధతో నిండిపోయింది.

ఈ కొద్దిగంటల్లో ఆమెమీద ఆశలూ, కోరికలూ, ప్రేమా- హిమాలాయల్లా పెరిగి పోయాయ్.

ఆమె తన స్వంతమవుతుందని ఎందుకంత నమ్మకం కలిగింది తనకు? తన మనసులోని ఆవేదనంతా ఎవరయినా ఆత్మీయులముందు చెప్పుకోవాలనుంది. తన తరపున ఎవరయినా మాటాడితే బావుండుననుంది.

"హలో సార్!"

రావ్ ఆలోచనల్లోనుంచి తేరు కున్నాడు.


ఎదురుగ్గా భవానీశంకర్ చిరునవ్వుతో కనిపించాడు.

"థ్యాంక్స్ సార్! మీరు స్కూల్ పిల్లలకోసం ఏర్పాటు చేసిన బస్ ఇప్పుడే వచ్చింది రేనీసిస్టర్, స్వప్నామీకు పరసొనల్‌గా 'థ్యాంక్స్' చెప్పడానికొచ్చారు...."

"ఓ! ఎక్కడున్నారు వాళ్ళు?"

"స్టేషన్ మాస్టర్ ఆఫీసు దగ్గర...."

ఇద్దరూ ఆఫీస్‌కి చేరుకున్నారు. రేనీసిస్టర్, స్వప్నా ధన్యవాదాలు చెప్తూ,



ఏమిటేమిటో మాట్లాడుతూనే ఉన్నారు గానీ మనసు మాత్రం అక్కడలేదు.

చంద్రకళ దగ్గరే పరిభ్రమిస్తోంది. ఎలా? తన హృదయంలో ఎన్ని అగ్ని పర్వతాలు 'లావా' ప్రవహింప జేస్తున్నాయో చంద్రకళ కెవరు తెలియ జేస్తారు. ఆమెకు వివరించే శక్తి తనకు లేదిప్పుడు. అదీ ఈ ఆఖరి క్షణంలో-

"థ్యాంక్యూ వెరీమచ్ సర్!" అన్నాడు భవానీశంకర్‌కూడా శెలవుతీసుకుంటూ

"మిస్టర్ భవానీ!" మీతో రెండునిముషాలు మాట్లాడాలి...." అన్నాడురావ్.

"మాట్లాడండి సార్! అయామ్ ఎట్ యువర్ సర్వీస్!"

"పదండి- అలా ప్లాట్ ఫారం చివరికెళ్ళి మాట్లాడుకుందాం!"

ఇద్దరూ నడిచి చివరకు చేరుకున్నారు. అక్కడ ప్రయాణీకుల సమ్మర్దం చాలా తక్కువగా ఉంది.

"నాకు మీ సలహా కావాలి మిస్టర్ భవానీ!- ప్రేమ విషయంలో-"

ఆ తరువాత చెప్పడానికి సిగ్గుపడ్డాడు రావ్.

"చెప్పండి సార్! ప్రాబ్లెమ్ ఏమిటి?" ఉత్సాహంగా అడిగాడు భవానీశంకర్.

"అదే- సంగతేమిటంటే- నా మిసెస్ పోయి చాలా కాలమయింది. ఇంత కాలం తర్వాత ఇప్పుడు చంద్రకళ మా ఇంటికొచ్చింది, ఎందుకో ఆమెను చూడ గానే- నాకు ఆమె తోడు జీవితాంతం కావాలన్పించింది...."

"కొంచెం ఆగండి సార్! చంద్రకళ ఎవరు?"

"మా ఫామిలీ ఫ్రెండ్- నాకు పెళ్ళవక ముందునుంచీ కూడా మేము ఫామిలీ ఫ్రెండ్స్!.... ఇప్పుడామెకు రేపో ఎల్లుండో ఢిల్లీలో వివాహం అవబోతున్నది. నేను ఎంత ప్రాధేయపడినా ఆమె ఒప్పుకోవటం లేదు. "ఇటీజ్ టూ లేట్" అంటూ కొట్టి పారేస్తుంది."

"మన దేశంలో ఆడ జనాభాతో ఇదే పెద్ద చిక్కు సార్! ఎవరిదయినా ఓ ఫోటో చూపించి "వీడే నీభర్త" అని చెప్తేచాలు- జీవితాంతం వాడు కనబడకపోయినా

ఏమి హాయిలే హలా...



ఓ వరహాల్రావ్‌కి ఎలాగయితేనేం – ఉద్యోగం దొరికింది.

అది ఆడపిల్లల హాస్టల్లో వార్డెన్ ఉద్యోగం. హాస్టల్ అధికారి అతనికి వార్డెన్ ఉద్యోగం తాలూకు వివరాలన్నీ చెప్పి, హాస్టల్లోని అన్నిగదుల తాళం చేతులు అతనిచేతికిచ్చాడు.

"ఇక జీతం విషయానికొద్దాం! నెలకు మూడొందల యాభై రూపాయలు ఫరవాలేదనుకుంటాను కదూ?" అడిగాడతను.

వరహాల్రావ్ ఓ క్షణం ఆలోచించి "అంత డబ్బు కట్టడం నాకొంచెం కష్టమవుతుందేమోనండి! ఏమయినా తగ్గించగలరా?" అనడిగాడు దిగులుగా.

ఆ ఫొటోకి పూజలుచేస్తూ రిటైరయిపోతారు–'' నవ్వుతూ అన్నాడతను.

"చంద్రకళ వెళ్ళిపోవడానికి ఇంకో గంట టయిముంది. నాకేం చేయడానికీ తోచడం లేదోయ్–" దిగులుగా అన్నాడు రావ్.

భవానీశంకర్‌కి రావ్‌మీద జాలికలిగింది. ఇంత అందం, హోదా, ఆస్తి అన్నీ ఉండికూడా ఇలా నిరాకరింప బడటం దారుణం అనిపించింది.

"సార్! మీకు ధైర్యం ఉందా" ఛటుక్కున అడిగాడతను.

రావ్ ఆశ్చర్యపోయాడు. "ఎందుకలా అడిగావ్?"

"ఈ గంట వ్యవధిలో మీకు ఒకేఒక్క అవకాశం ఉంది. మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి...."

"ఏమిటది?" త్రంగా అడిగాడు రావ్.

"ఆమెను ఎవ్వరూ లేనిచోట గాఢంగా ముద్దుపెట్టుకోండి. ఆమె ముందు కొంత వ్యతిరేకత చూపినా తప్పక మనసు మార్చుకునే అవకాశం ఉంది. మనసు మీద వత్తిడి తేగలిగేది శరీరస్పర్శ ఒక్కటేసార్...."

రావ్‌కి నోటమాట రాలేదు.


అతను తమాషాకి మాట్లాడుతున్నాడో, సీరియస్‌గా మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదు. నిజంగా 'కౌగిలి' అంత ప్రభావం కలుగజేస్తుందా? ఏమో! తనకు తెలీదు. తనెప్పుడూ అలాంటి ప్రయత్నం ఎక్కడా చేయలేదు!

"ఆలోచించకండి సార్! టైమ్ అట్టేలేదు! త్వరగా రంగంలోకి దూకండి! విష్‌యూ బెస్టాఫ్ లక్–"

"థ్యాంక్యూ మిస్టర్ భవానీ...."

అతను వెళ్ళిపోయాడు. రావ్ టైమ్ చూసుకున్నాడు.

అయిదున్నర!



"మైగాడ్!'' అనుకుంటూ వడి వడిగా జనరల్ మేనేజర్‌తో మాట్లాడ్డానికి బయల్దేరాడతను.

ం ం ం ం

"ముందు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ చేయండి!'' చెప్పాడు జనరల్ మేనేజర్.

"ఓ.కే సార్!"

"మీరు చేసిన మిగతా ఏర్పాట్లుకూడా నాకు సంతృప్తి కలిగించినాయి మిస్టర్ రావ్!''

"థాంక్యూసర్!"

"కానీ నాకు చాలా అసంతృప్తి కలిగించిన విషయం కూడా ఒకటుంది...."

"ఏమిటండీ అది?"

"మీ క్రింది ఆఫీసర్లు పనిచేసే తీరు! మీకు వాళ్ళమీద కంట్రోల్ ఉన్నట్లు లేదు—మీ డిఎమ్, ఓ. సైక్లోన్ తగ్గే వరకూ స్టేషన్‌కి రాలేదు. మీ సీనియర్ డి. వో, యస్. ఇంతవరకూ నాక్కనిపించలేదు. మీ సీనియర్ డి. ఇ. యస్ ఎక్కడున్నాడో తెలీదు."

"యస్సార్!"

"మీ సీనియర్ డి, వో. యస్ ఎక్కడా?''

"ఇంతకుముందే యాక్సిడెంట్ స్పాట్ నుంచి వచ్చి ఇంటికెళ్ళారు సార్!"

"వాట్ ఫర్!"

"........."

"పరిస్థితు లిలాఉండే ఇంటికెందుకెళ్ళినట్లు? ఆఫీసర్స్-ఇక్కడ పరిస్థితు లన్నీ నార్మల్ అయేంత వరకూ రౌండ్ దిక్లాక్ డ్యూటీలో ఉండాలని తెలీదా?''

"........."

"ఆల్‌రైట్ ఇంకొన్ని రోజులపాటు ఇంట్లోనే ఉండేట్లు చేస్తానతనిని మీరు మాత్రం ట్రైన్స్ వర్కింగ్ నార్మల్ అయేవరకూ ఇక్కడే ఉండండి!''

''యస్సార్......"

రావ్ ఆఫీస్‌లోనుంచి బయటికొచ్చి ఏ ఎస్సెమ్ ఆఫీస్ వేపు నడిచాడు.

వెంకటేశ్వర రావ్ అతనిని చూడాగానే లేచి నిలబడ్డాడు.

కోటేశ్వర్రావ్! ఇంకో అరగంటలో మనం జి.టి. ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ చేస్తున్నాం! ఈ విషయం ఎనౌన్స్ చేయించండి! ఆ ట్రైన్ స్టార్ట్ చేయడానికి మిగతా ఏర్పాట్లన్నీ కూడా చేయండి! అయితే నేను చెప్పేవరకూ స్టార్ట్ చేయవద్దు,

"యస్సార్"

రావ్ వడివడిగా స్టేషన్ బయటకు నడిచి జీప్‌లో కూర్చున్నాడు.

"త్వరగా ఇంటికిపోనీ!" అన్నాడు డ్రైవర్‌తో.

జీప్ నీళ్ళ ప్రవాహాన్ని చీల్చుకుంటూ బయల్దేరింది,

(ఇంకావుంది)

ఆచార్యదేవోభవ



రాత్రి పది గంటలు కావస్తోంది.

ఏలూరు రోడ్డు మీద

స్కూటర్ వేగంగా పోనిస్తూ

ఆ సినిమా హాలు జంక్షను దగ్గర ఏదో స్వల్పమైన అలజడిని గమనించి

వేగం తగ్గించాను.

"నమస్తే మాష్టారు." అన్నాడు స్కూటర్ ఆపమన్నట్టు సంజ్ఞచేస్తూ, ఓ అబ్బాయి.

తేరిచూస్తే—

నా స్టూడెంటు, మోహనకృష్ణ.

"ఏంటి, గొడవ!" అన్నాను.

"జగన్నాథం మేష్టారుసార్." అని పక్కకి చూపించాడు.

కొద్ది దూరంలో వున్నాడు నా సహాధ్యాయి జగన్నాథం.

కళ్ళు నావైపు తిప్పాడు కాని అంతలోనే పక్కనున్న రిక్షా కమ్మ పట్టుకున్నాడు.

"ఏంటి, అసలింతకీ?" అని అడిగాను.

రిక్షా అబ్బితో తగువు. ఆ జంక్షన్ నుంచి మారుతీనగర్‌కి రూపాయి ఇస్తానంటాట్ట జగన్నాథం. రిక్షా అబ్బాయేమో రెండు రూపాయలిస్తేగాని రానంటున్నాడట.

"అయితే నన్నేం చెయ్యమంటావు?" అన్నాను; మళ్ళీస్కూటర్ స్టార్ట్ చేస్తూ

"అదికాదు మేష్టారు. వార్ని మీ స్కూటర్ మీద డ్రాప్ చేసేండి సార్; ఎట్లాగూ మాచవరం దాకా మీరెళ్ళాలిగా" అన్నాడు మోహనకృష్ణ.

మోహనకృష్ణ నాతో మాట్లాడుతున్నప్పుడల్లా నా వైపు సరాసరి చూడకుండా పక్కకి తిరిగి మాట్లాడ్డం గమనించాను. సన్నగా వాసన కూడా తగుల్తోంది.

నా సహోద్యోగి; బాటనీ లెక్చరర్ జగన్నాథంతన స్టూడెంటు మోహనకృష్ణ-బహుశా మరికొంత మంది కూడా కలిసి; ఆ జంక్షన్‌కి కొద్దిగా లోపలవున్న ఒక బార్‌లో ఇప్పటి వరకు గడిపి వుంటారని ఊహించాను.

తీసి కెళ్లానికైతేనాకేం అభ్యంతరం లేదు గానీ; అతడు పడిపోకుండా కూర్చో గలడా అని!" అన్నాను:

"ఎట్లాగో కూర్చుంటాడులే" అని సద్దుకు పోడానికి ధైర్యం చాలడం లేదు; జగన్నాథం వూగుతూవున్న పరిస్థితిని చూస్తే-

"మా మంచి మాట అడిగినావు బాబు; నీయమ్మకడుపుసల్లగ. మామూలు మడిసిని తీసికెల్లానికీ తాగినోణ్ణి తీసికెల్లానికీ తేడా లేదా? అందుకే రెండ్రూపాయలడిగినాం."

"మాటలు తిన్నగా రానీ. ఏంటదీ, తాగినోడు ఆడూ యీడూ అంటావ్?" అని మోహనకృష్ణ రిక్షా అబ్బి మీద

భమిడిపాటి రామగోపాలం

లేచాడు.

"పోన్లే బాబు, తాగినోడు గాకపోతే తాగినయ్య గోరు-" అని రిక్షా అబ్బి పక్కకి తిరిగి కన్ను గీటాడు.

"పైగానట రెండ్రూపాయలడిగినాం- అని. నీకేమో రోయల్ పీ- అదేదో మహారాజు డైలాగు లాగా," అని మోహనకృష్ణ మరింత లేచాడు.

"సర్లే సర్లే. సరిగ్గా కూర్చోగలడేమో చూడు." అని మోహనకృష్ణని ఆ వాదన లోంచి తప్పించాను.

o o o

తలుపు తీస్తూనే గంయ్యిమంది, జగన్నాథం యిల్లాలు నామీద! అసలు రోడ్డుమీద వాళ్ళింటికెదురుగా స్కూటర్ నిలబెట్టి ఇంజన్ ఆన్లోవుంచిన- "ఇల్లొచ్చింది దిగిలోపలికెళ్ళు బ్రదర్" అన పలసింది.

కాని అట్లా వదిలేస్తే. అతను ఇంట్లో పలివరకు వెళ్ళలేడనీ, సైడుకాలవలో పడిపోయి అక్కడే నిద్రలోకి జారి పోతాడనీ అనిపించింది. అందుచేత- జగన్నాథం అలా వెనక సీట్లో కూర్చుని వుండగానే స్కూటర్ ఆపి స్టాండు కూడా వేశాను.

చెయ్యి ఆసరా ఇచ్చి అతన్ని కిందికి దింపాను.

గేటు వరకు నడిపించాను.

అతని భుజంమీద ఓ చెయ్యి వుంచి రెండో చేత్తోగేటు తలుపు లోపలివైపున్న గడియను తప్పించాను.

అలాగే అతన్ని వీధి గది తలుపు వరకు నడిపించుకెళ్ళి కాలింగ్ బెల్ మ్రోగించాను.

"అద్దమైన వేళవలూ సాయింకాలం అయ్యేసరికి ఎచ్చి తీసుకు పోవడం; పీకమొయ్యా తాగించేడమూనూ. ఏ అర్థ రాత్రప్పుడో ఈన్ని ఇంటికి తీసుకొచ్చి నా యదాన్ని కొట్టకపోతే పొద్దుచే పంప రాదోయేమో? ఇప్పుడీయన్తో నేను బడే తిప్పలెవరిగ్గావాలి?- సర్లే. వొదిలి పెట్టం డామ్మన్ను. నే దీన్స్ కెడతా లోనకి!"

అదీ, జగన్నాథం భార్య నాకు చేసిన సన్మానం

పాపం!- అనిపించింది.

తన మొగుడు సత్యహరిశ్చంద్రుడూ శ్రీరామ చంద్రుడూ వశిష్ఠుడూ అను కుంటూంది. ఎవరో ఇతరులు చెడగొట్టక పోతే అట్లాగే మిగిలేవాడని ఈ మహా పాపం అంతా మిగిలిన వాళ్ళదే అని నమ్ముతోంది యిల్లాలు.

o o o


మర్నాడు కాలేజీలో-

జగన్నాథానికి నాకూ కూడా ఖాళీగా వుండే సమయాన్ని వెతికి పట్టుకుని జగన్నాథాన్ని కలుసుకున్నాను.

"సారీ బ్రదర్. నీకు చాలా శ్రమ యిచ్చేను, రాత్రి." అన్నాడు జగన్నాథం; అదేదో గర్వం యిచ్చిన తృప్తిలో లాగా చిరునవ్వు విసురుతూ.

"దానికేంలే, మనం ఇద్దరం ఓ చోట పని చెయ్యడమే కాకుండా ఓ కాలేజీలో చదువుకున్నాం కూడా కదా. అంచేత ఇల్లాంటి చిన్న చిన్న శ్రమలు లెక్క లోకి రావులే." అన్నాను.

"థాంక్యు. ఇంటికి దిగ బెట్టేక మా ఆవిడ కూడా నీకు థాంక్స్ చెప్పడం పోయి నీమీద కోప్పడినట్టుంది. అందు కూడా నేను సారీ చెప్పాలి." అన్నాడు జగన్నాథం.



"ఆ చీవడ్లెపీ నాకు చెందవులే. అందుకని దానికి నేనేం బాధ పడలేదు." అని చెప్పాను.

"ఏదో, అలా అయిపోతూ వుంటుంది అప్పుడప్పుడు" జగన్నాథం.

"నాకు బాధ కలిగింది అందు క్కాదు. మనం చదువు కున్నప్పటికీ యిప్పటికీ ఎంత తేడా వచ్చిందనేది తల్చుకుంటే మాత్రం బాధ కలుగు తుంది. ఆరోజుల్ని నువ్వింత త్వరగా మర్చిపోయావని తెలిసినందుకూనూ!"

జగన్నాథం మాట్లాడలేదు.

"గాంధీ గారికి 1969తో నూరేళ్ళు నిండి పోవడం కాదుగానీ ఈ తాగుడొచ్చి మన మధ్య తరగతిని కూడా మధ్య తర గతిగా మార్చేసినందుక్కూడా నేను చాలా విచారిస్తున్నాను!.... అంతకు ముందంతా పుష్కలంగా డబ్బున్నవాళ్ళు పర్మిట్లు తెచ్చుకుని వైద్య సలహాలతో ఔషధాన్ని సేవించేవారు. పేదవాళ్ళేమో కల్లో, దొంగ సారాయో సంపాదించి తాగేవారు. ఈ ప్రొహిబిషన్ ఎత్తేదం వల్ల ఈ వ్యసనానికి మధ్య తరగతికూడా బానిసైపోవడం చాలా దుర్భరంగా వుంది బ్రదర్." అన్నాను.

"ఇంత తాగన్లేవయ్యా. మందు మీద బోలెడు టాక్సులు వేసేసి ధర్లు పెంచే శారుగా." అని నవ్వాడు జగన్నాథం.

"తాగితే తాగు! ఎవడొద్దన్నాడు? ఇవాళంటే ప్రయివేట్లు నిషేధించి నీ ఆదాయం మీద ఆంక్షలు పెట్టేరుగాని నిన్నటి వరకూ రోజుకి పది గంటల పాటు ప్రయివేట్లు చెప్పి బాగానే సంపాదించే వుగా. అదంతా కరిగే వరకూ తాగు!

వద్దంటానికి నేనెవర్ని మధ్యన? ఐతే మనం చదువుకున్న నాటికీ యిప్పటికీ గురుశిష్య సంబంధాలు ఎంతగా దెబ్బ తిన్నాయో తల్చుకుంటూ వుంటే గుండె చెరువై పోతోంది!" అన్నాను.

బి. ఎస్సీలో జగన్నాథం బాటనీ మెయిన్ కెళ్ళాడు.

అయితే ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీషులోనూ, తెనుగులోనూ కూడా ఫస్టుమార్కు లతనివే.-ఎమ్మెస్సీ పాసై



చుట్టాలొస్తున్నారు జాగ్రత్త

ఇంటికొచ్చిన చుట్టం నెలరోజు లయినా వెళ్ళకపోయేసరికి భార్యాభర్తలు ఓ ప్లాన్ ఆలోచించారు.

"ఇవాళ రాత్రికి అతను భోజనానికొచ్చినప్పుడు మనిద్దరం ఏదొక విషయంలో పేచీ పెట్టుకుని పోట్లాడుకుందాం; అతను మనిద్దరిలో ఎవరొకరి వేపు మాట్లాడతాడు కదా; అప్పుడు రెండో వారు అతనిని "గెటౌట్" అని తరిమేయవచ్చు;" అన్నాడు భర్త.

రాత్రి భోజనం చేసే సమయంలో కూరలో ఉప్పు ఎక్కువయిందన్నాడు భర్త. "సరిపోయింది. ఎక్కువవలేదు" అంది భార్య. ఇద్దరూ మాటలు పెంచేసి పెద్ద ఎత్తున పోట్లాడుతూ ప్లాన్ ప్రకారం తలొంచుకుని భోజనం చేస్తున్న చుట్టంతో "మీరే చెప్పండి; ఉప్పు ఎక్కువయిందా, లేదా? అనడిగారు.

చుట్టం తలెత్తకుండా భోజనం చేస్తూనే "నాకేం తెలియదు; నేనింకో రెండువారాలు ఇక్కడే ఉండదల్చుకున్నాను." అన్నాడు నెమ్మదిగా.

లెక్చరర్ అయినాక శిష్యులకి ప్రయివేట్లు చెబుతున్నాడుగాని;

ఇంటర్మీడియట్‌లో ఉండగానే అతని సహాధ్యాయులమైన నాకూ రామయ్యకీ ఇంగ్లీషు ప్రయివేటు చెప్ప గలిగేటంతటి జ్ఞానం ఆతనిది!

అతను పేద విద్యార్థి కావడాన్ని నేనూ రామయ్యా అతనికి డబ్బు కూడా యిచ్చే వాళ్ళం, ప్రయివేట్ చెప్పినందుకు.

ఇంటర్మీడియట్ రెండో యేడాది హాఫ్ఇయర్లీ పరీక్షలై; సంక్రాంతి శలవుల తరవాత కాలేజీ తెరిచిన నాడు-

గొప్ప పండితుడూ అంతకన్నా గొప్ప అధ్యాపకుడూ అయిన మా తెలుగు మేష్టారు శివకామయ్య గారు క్లాసుకి వస్తూనే-

"నేనీ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను!" అని హాఫియర్లీ పరీక్షలఆన్సర్ పేపర్లు టేబిల్ కేసి కొట్టారు.

"ఆదేం?" అన్నట్టుగా మేమంతా హాహాకారాలు చేసేం.

"జగన్నాథానికి తెలుగులో తొమ్మిది మార్కు లొచ్చేయి. ఇంకా నేనెందుకు చెయ్యాలీవుద్యోగం?" అని గట్టిగా అరిచేరు శివకామయ్య మేష్టారు. ఆ మాటలంటూ ఆయన జగన్నాథం వేపుచూసిన చూపు నిప్పులు కురిసింది. అది శివకామయ్య గారి చూపు కాదు. శివుడు కామయ్య వైపు చూసిన తృతీయ నేత్ర దృష్టే.

హాఫియర్లీ పరీక్షల మధ్యలో పడింది; యూనివర్శిటీకి ఇంటర్మీడియట్ పరీక్షకి డబ్బు కట్టడానికి నిర్ణయించిన చివరి తేది.

జగన్నాథం ఆ పరీక్షకి చెల్లించవలసిన డబ్బు పోగుచేసుకునే పనిలో దేన్నీ లెక్క చేయడానికి వీల్లేకపోయింది.

సరిగ్గా తెలుగు పరీక్ష రోజునే: జగన్నాథాన్ని ఒక వ్యాపార వేత్త తనని కలవమన్నాడు; అదీ; ఉదయం పదకొండు గంటల లోపున; తనషాప్‌లో పరీక్ష ఫీజంతా తానే యిస్తానన్నాడు.

పదిగంటలకి తెలుగు పరీక్షఆరంభం. కనీసం అరగంట అయినా పేపరుప్రాయకుండా పరీక్ష హాల్లోంచి బయటికి పంపరు; నాకేం రాయటానికి చాతాగాలేదన్నా సరే.

అట్లా షదిన్నరవరకు చేతికొచ్చిందేదో గొలికి బయట పడ్డాడు జగన్నాథం. చెప్పిన టైముకి చెప్పినచోట ఆ వ్యాపారవేత్తను కలుసుకొని డబ్బు తెచ్చుకుని పరీక్ష ఫీజు కట్టేశాడు.

జగన్నాథం ఇంచుమించు ఏడుస్తూ ఆ సమాచారం అంతా నిండు క్లాసులో నిలబడి తలవంచుకు చెప్పాడు.

అప్పటికీ శివకామయ్య మేష్టారు శాంతించలేదు. "నీకంత ఇబ్బందని నాకెందుకు చెప్పలేదు? ఆ డబ్బు నేనే యిచ్చే వాణ్ణి, అర్హతగల ఒక పేద విద్యార్థికి తోడ్పడ్డానని గర్వపడేవాణ్ణి." అనికూకలేశాయి.

ఆ తరవాత జరిగిన రెండేళ్ళ బి.ఎస్సీ చదువులో; జగన్నాథానికి అనేకమంది అధ్యాపకులే ఆర్థికంగా తోడ్పడ్డారు.

"పద్ధతిలో మనం ఇప్పుడు ఏశిష్యుణ్ణయినా అభిమానించ గలుగుతున్నామా అనినాకుఆవేదన కలుగుతూ వుంటుంది. అప్పటి కన్నా యిప్పుడు కాలేజీలు సంఖ్యలో పెరిగాయి. బలంలో ఎదిగాయి సీట్లు మూడేసి రెట్లయ్యాయి. అయితే ఏ విద్యార్థి బ్యాక్‌గ్రౌండ్‌మిటో మనకు తెలియదు కదా. అటుంతా అలావుంచు. వాళ్ళను వ్యసనాలకు దూరంగా వుంచి వాళ్ళను సత్ప్రవర్తనలో ఉంచవలసింది పోయి, వాళ్ళతో బాటు మనమూ వెళ్ళి తాగటమా?" అన్నాను.

జగన్నాథం వాచీచూసుకొని "సర్లే చెప్పావుగా. వస్తాను. క్లాసుంది." అని లేచాడు.

ం . ం

సరిగ్గా వారం గడిచింది.

ఈ సారీ రాత్రి పదిగంటలే-

ఈ మారూ నేను సినిమా నుంచే వస్తున్నాను.

ఇప్పుడూ ఆ జంక్షనే.

ఇవాళకూడా అక్కడ తూలుతూ రిక్షా బేరమాడుతున్నది జగన్నాథమే.

అయితే-

అతనికూడావున్నది మోహనకృష్ణ కాదు. గంగయ్యా చెంగయ్యా.

నాకూడా వెనక్కాల సీట్లో మా ఆవిడ-

ఒక మెరుపుచూపుతో జగన్నాథంనన్ను గమనించి స్కూటర్‌కి చెయ్యి అడ్డం పెట్టాడు.

"సారీబ్రదర్; మా ఆవిడుంది." అన్నాను స్కూటర్ స్లో చేసి.

"ఇట్సాల్‌రైట్. క్యారీ ఆన్." అన్నాడు జగన్నాథం.

నేను గేర్ మార్చి స్కూటర్ ముందుకి పోనిచ్చాను.

"ఎవరండీ; అట్లా తూలుకుంటూ వొచ్చి స్కూటర్ ఆపాడు?" అంది మా ఆవిడ కొంచెం ముందుకి వంగి.

"గురు శిష్య న్యాయం అని-ఆదొక పదార్థం. ఇప్పుడు తూల్తోంది. కాసే పట్లో సోల్తుంది గావును." అన్నాను అస్పష్టంగా.

ముందాటు ముందాటు అంటే!

"సూర్య"



"పుడ్‌యూ మైండ్ హెల్పింగ్
మి ఇన్ ట్రాన్స్ఫరింగ్ మై యస్‌బి అకౌంట్ ఫ్రమ్ యువర్ చెంబూర్ బ్రాంచ్ టు సయాన్ బ్రాంచ్ ప్లీజ్" అన్నాడు సేవింగ్స్ బ్యాంక్ పాస్‌బుక్ అందిస్తూ ఆ కౌంటరులో కూర్చున్న అమ్మాయితో. ష్యూర్! అంటూ నా చేతిలో పుస్తకాన్ని అందుకుని మొదటి పేజీలో మా నానమ్మ పెట్టిన నా పేరు చూసి నవ్వుతూ "తెలుగులో మాట్లాడొచ్చండీ" అంది ఆ అమ్మాయి సయాన్‌లో తెలుగూస్ లేరన్న గూస్ ఎవరనబోయి మా గురువుగారు ముళ్ళపూడివారు రాయల్టీ అడుగుతారేమోనన్న అనుమానం వచ్చి "ఓహో! తెలుగువారన్నమాట" అన్నాను.

"అన్నమాట, అమ్మమాటలకేంగానీ తెలుగువారమ్మాయినే. బొంబాయిలో స్థిరపడ్డాం. పేరు మాధురి" అంది.
కాస్త చురుకుపాలు ఎక్కువ తాగినట్టుందని అనుకుంటూ "బాగా చురుగ్గా ఉన్నారే" అన్నాను

"మనం బొంబాయిలో ఉన్నాంసార్! బొబ్బర్లంకలో కాదుగా కాస్త కలివిడిగా ఉండాలికదా దానికి తోడు తెలుగువారు కనిపించారన్న ఆనందం" అంది మాధురి.

....

"మాధురిగారూ" నాకు చాలాబ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. అది నేరంటకదా అంచేత అవన్నీఎలా మూసేయాలో చెప్పండి'. "కొంచెం ఆగండి చాలా పన్లున్నాయి ఊపిరి ఆడటంలేదు అయినా వారంలో ఇన్నిసార్లు వస్తున్నారేమిటి వేరే పన్లు లేవా?"

"అబ్బే! పనులు లేకేం, ఇది ముఖ్యమైన పని కదా పోన్లెండి మళ్ళీ వస్తాను"

....

"మధూ! మంచి సలహా ఇవ్వండి. మీ బ్యాంకు డిపాజిట్లలో డబ్బు వేయడం మంచిదా, కంపెనీలలో డబ్బు వెయ్యడం మంచిదా? లాభాలు, నష్టాలువెంటనే చెప్పండి.

"అబ్బా! మా మేనేజర్ దగ్గరకు వెళ్ళి అడగండి-కాఫీ ఇచ్చి మరీ చెబుతాడు నా కాలం వృధా చెయ్యకుండా ఉండే ధన్యరాల్ని."

"దాని సంగతి వదిలెయ్యండి. ఎప్పుడూ అలా కుర్చీని అతుక్కు కూర్చుంటారు. కనీసం క్యాషియర్‌దాకా నడవడంమాడ లేదు. రోజంతా అలా కూర్చుని పని చెయ్యాలంటే విసుగు పుట్టదూ మీకు?"

"మేం ఇలా పని చెయ్యవలసినవాళ్ళమే ఇలా పని చేసినా బ్యాంకు ఉద్యోగులకు పనిలేదు. జీతాలెక్కువ అని మీరు గొడవపెడతారు కదా అయినా కొందరి జీవితాలు అంతేలెండి. నాకిదేఅలవాటయిపోయింది."

"అయ్యయ్యో" అంతలోనే వేదాంతమా తల్లీ! క్షమించి తశ్శాంతికై తమర్ని కాఫీ త్రాగడానికై ఈ జీవి ప్రార్థిస్తున్నాడు."

"అమ్మో! ఇవాళ వనజా నారాయణ్ కూడా రాలేదు పనివత్తిడి ఎక్కువగా ఉంది ఏమీ అనుకోకండి"

....

ఇంకోరోజు నేను బ్యాంకులో ప్రవేశించేసరికి వనజ, మాధురి ఏదో మాట్లాడుకుంటున్నారు, మాధురి నవ్వుతూ షేమ్ షేమ్ అంటోంది. వాళ్ళ సంభాషణకు అంతరాయంకలిగిస్తూ "సల్మాన్ రుష్దే" అన్నాను నేను.

"మీ విజ్ఞానానికి సంతోషించాం కాని ఇలా దయచేసారేం! మీ జీతం ఇంకా మా బ్యాంకుకు రాలేదు.

"ఏం నేను వస్తే అంత ఇబ్బందిగా ఉందా? ఏదో పోన్లే కదా పాపం ఫిక్సిడ్ డిపాజిట్ తీసుకుందామని వచ్చాను. మీరు ఇలాబ్యాంక్‌కేరావద్దంటున్నారని మీ మేనేజర్‌కి చెప్పినా జనార్ధన్ పూజారికి ఉత్తరం రాసినా మీ ఉద్యోగం ఊడిపోతుంది. అసలే డిపాజిట్లు లేవో అన్ని మీ బ్యాంకులవాళ్ళు గొడవపడిపోతున్నారాయే! దాని సంగతి వదిలేయండి. ఇవాలయినా కాఫీకి వస్తారా లేదా మీ కుర్చీకి ఎవరయినా అవాల్డయిటు పట్టించారా?

"ఇవాళ అస్సలు కుదరదండీ! మా క్యాషియరు కూడా రాలేదు. ఇవాళ కష్టమర్సు ఎంతమంది ఉన్నారో చూశారా, మొదటివారం కదా?"

"పోనీలెండి. మీ పేరు చెప్పి రెండు కాఫీలు త్రాగుతాను"

....

"మధూ!"

"ఏమిటి మహానుభావా?"

"మంచి ఆలోచన వచ్చింది"

"చెప్పండి మరి"

"మనిద్దరం పెళ్ళి చేసుకుంటే"

"అమ్మో! అంత హఠాత్తుగా చెప్పేస్తే ఎలా? అయినా నా గురించి ఏం తెలుసని మీరు ఆ నిర్ణయానికి వచ్చారు?"

"ఇంకేం తెలియాలి. ఏంచక్కా ఉన్నారు. బాపు బొమ్మలా లేకపోయినా, ఉద్యోగం చేస్తున్నారు అయినా ప్రేమ గుడ్డిదటకదా, తొలి చూపులో నే వలచాను నిన్ను,మరు చూపులోనేమరచాను నిన్ను" అంటూ చిన్నగా పాట మొదలు పెట్టాను,

"వరస కుదిరింది కానీ అర్థం తప్పుగా ఉన్నట్లుందండీ"

"అర్థంకేముందిలెండి అదే సర్దుకుపోతుంది ఇంతకూ ఏమిటంటారు?"

"కొంచెం ఆలోచించుకోనీయండి"

"ఒక పనిచెయ్యండి – శనివారం మీకు తొందరగా అయిపోతుంది కదా, నేను శలవు పెట్టుకువస్తాను. మా నాన్నగారితో చెప్పడం అయింది. మనం ముందర హోటల్‌కి వెళ్ళి కాఫీ మొక్కు చెల్లించుకుని తర్వాత మా ఇంటికి వెళ్ళడం"

"ఖంగారు పెట్టేస్తున్నారు బాబూ?"

"కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగవుట"

....

"హమ్మయ్య శనివారం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూడ్డంతో గురువారంనుంచీ నిద్రపట్టలేదు బ్యాంక్‌కే శలవు పెడతారని భయపడ్డాను. ఇంక ఆలశ్యందేనికి నడవండి,"

"ఒక్క నిముషం ఉండండి" అని మాధురి వంగి క్రింద ఉన్న రెండు కర్రలు తీసుకుని వాటి సాయంతో లేచి మెల్లిగా నడవడం మొదలుపెట్టింది మతిపోయింది నాకు. ఇంతకాలం కుర్చీలోంచి అస్సలు కదలడమే చూడలేకపోవడానికి కారణంఇదన్నమాటఅనుకుని ఖంగారుగా "మాధురిగారూ! ఇవాళ శనివారంకదా! ఇంకా రాహుకాలం ఉన్నట్లుంది తర్వాత వర్షం వచ్చేలా ఉంది. మళ్ళీ వారం వస్తాను" అని హడావిడగా బయటకు పరిగెత్తాను. ఇంక మళ్ళీ ఆ బ్యాంకుకు వెడితే వట్టు,

ఆ రోజు నేను బ్యాంకునుంచి బయటకు రాగానే...రెండు కర్రలూ కిందపడేసి గట్టిగా నవ్వుతున్న మాధురిని చూసి వనజ "అదేమిటే పాపం! ఎర్రగా, బుర్రగా ఉన్నాడు కుర్రాడు. మంచి ఉద్యోగంలో ఉన్నాడు అలా ఏడిపించావెందుకు" అంది. మాధురి నవ్వడం ఆపి "లేకపోతే ఏమిటి, మాకు పరిచయం అయి నెలకూడా అవలేదా?" ఒకళ్ళ గురించి ఒకళ్ళకు ఏం తెలుసని? ఏదో తెలుగువాడు కదా అని సరదాగా మాట్లాడితే పెళ్ళంటాడా? ఇలాంటి వాణ్ణే వెసకటికొకళ్ళ మంచాడు మంచాడు అంటే మంచం ఎక్కి సుస్సూ చేసాట్ట" అంది అని చాలాకాలం తర్వాత బస్‌స్టాపులో కనిపించిన వనజచెబితే ఓరి ఫూల్ అనుకోడం కంటె నేను చేసేది ఏముంది *





పద్ధతి

జగదీష్‌తో నాకెక్కువగా పరిచయముండే అవకాశం లేదు. నేను రాష్ట్రప్రభుత్వోద్యోగిని. అతడు కొత్తగా కంట్రాక్టులు ప్రారంభించాడు. నాది సీటుకదలక్కర్లేని వుద్యోగం. అతడిది సీకకడగా ఒకచోట ఉండలేనిపని. నేను అర్థంలేదని తెలిసినా మధ్యతరగతి నిజాయితీకి విలువనిచ్చేమనిషిని. మనిషి పతనానికి నిజాయితీయే కారణమని అతడు నమ్ముతాడు. వున్నదానితో నాకు తృప్తివుంది. లేనిదానిపై అతడికాశ వుంది.

అయినా మా యిద్దరికీ బాగా పరిచయమైంది.

జగదీష్‌ని నేను మొదటిసారిగా మా ఆఫీసులోనే కలిసాను. ఏదో పనిమీద అక్కడికొచ్చి ఎంక్వయిరీకి నా సీట్లో కొచ్చాడు. మాటల సందర్భంలో అతడి అన్నయ్యా నేను క్లాస్‌మేట్సమని తేలింది. మాటవరుసకి ఇంటి కాహ్వానించాను. అతను వచ్చేశాడు.

నా శ్రీమతి మంచి చొరవైన మనిషి. నేనేమో ముభావంగా వుంటాను. జగదీష్ రాక ఆమెకు చాలా సంతోషం కలిగించింది. మొదటిరోజునే ఇద్దరు ఎన్నో యేళ్ళ పరిచయమున్న వాళ్ళకులా చాలా సేపుమాట్లాడేసుకుంటే నాకాశ్చర్యం కూడా కలిగించి. అతడు వెళ్ళిపోయేక శ్రీమతి నాతో—ఇన్నాళ్ళకు కనీసం ఓమంచి స్నేహితునైనా సంపాదించారు. మిమ్మల్ని మెచ్చుకోవచ్చు-అంది.

జగదీష్‌కి వివాహమైంది కానీ ప్రస్తుతం భార్య ఊళ్ళోలేదు పురిటికి పుట్టింటి కెళ్ళింది. అతడెలాంటి కంట్రాక్టులు చేస్తున్నాడో ఏమోగానీ వారానికి నాలుగు సార్లైనా విధిగా మాయింటికి వచ్చి వెడుతున్నాడు. అతడిరాక ఒక విధంగా నాకు చిరాకునే కలిగిస్తోంది. ఎందుకంటే చాలా విషయాల్లోమా అభిరుచులు కలవ్వు.

కానీ అతడికి కారుంది. మాయింటికి కార్లోనే వస్తాడు. నాకూ కార్లో ఇంటి కొచ్చే స్నేహితుడు వుండడం వల్ల ఇరుగు పొరుగుల్లో నా హోదా పెరిగింది. ఓసారి కార్లో అతడు నన్ను, శ్రీమతినీ ఊరంతా తిప్పాడు. మరోసారి కార్లోనే మేముగ్గురం సినిమా చూసి వచ్చాం.

జగదీష్‌కి నేనంటే చాలా యిష్టం ఏర్పడింది. శ్రీమతి గురించి నేనూ అతడిపట్ల అయిష్టాన్ని ప్రకటించలేక పోయాను.

జగదీష్ శ్రీమతి అందచందాల్ని గుణగణాల్ని, వంటల్ని విపరీతంగా పొగిడేసేవాడు. వాటిలో నిజమున్నా లేకపోయినా ఆపొగడ్తలు జగదీష్‌పట్ల శ్రీమతికి అభిమానాన్ని పెంచేశాయి.


అతడు నా జీవితవిధానం పట్ల అసంతృప్తిని ప్రకటించాడు. కావాలంటే శ్రీమతికుద్యోగం వేయిస్తానన్నాడు.

"ఆయనకి వేమీ నచ్చవన్నయ్యా-" అంది శ్రీమతి జగదీష్‌తో

"ఆయనకెందుకు చెబుతారన్నయ్యా-ఇలాంటిమాటలాయన ఈ చెవిలోంచి విని ఆ చెవి లోంచి వదిలేస్తారు-" అంది శ్రీమతి నిష్ఠూరంగా.

నేను నవ్వి ఊరు కున్నాను. నా మనస్తత్వపు పరిమితులు నాకు తెలుసు. అందుకే నేను పెద్ద పరుగులు పెట్టను

అప్పుడుజగదీష్ శ్రీమతితో-"మీరేమీ అనుకోకపోతే నాలుగు రోజుల పాటు వారిని మీవారిని పూర్తిగా నాకొదిలి



"అంతే నీకు నచ్చాయన్నమాటే కదా-" అన్నానేనతను కాస్త బాధగా

"ఎందుకునచ్చవండీ? ఎందుకూపనికి రానివాడు రాజకీయ నాయకుడవుతున్నాడు. పది మంది పొట్టకొట్టేవాడు వాడికి బాసటగా నిలుస్తున్నాడు. వాళ్ళిద్దరూ కలిసి తయారు చేసిన చట్టాన్ని గుడ్డిగా నమ్మేవాడు మేకులా ఎదుగూ బొదుగూ లేకుండా ఉండి పోతున్నాడు—" అన్నాడు జగదీష్.

నేనేం మాట్లాడలేదు.

వసుంధర

పెట్టండి. అప్పుడాయనెలా మారిపోతాడో చూడండి-" అన్నాడు.

నేను భయంగా శ్రీమతి వంక చూశాను. ఆఫీసు తర్వాత యిల్లే నా ప్రపంచం ఆ ప్రపంచానికి దూరం కావడం నాకిష్టంలేదు.

"నేనొదలడానికాయనేమైనా చంటి పిల్లడా? ఆయనలో మార్పు తెచ్చావంటే నేను మీకు ఋణపడి ఉంటాను-" అంది శ్రీమతి.

ఆవిధంగా నేను జగదీష్‌తో తిరగడం ప్రారంభమైంది

జగదీష్ ముందుగా ఓ ధర్మ సూత్రం చెప్పాడు నాకు.

ఎన్నికల్లో నెగ్గడం కోసం రాజకీయ నాయకుడు నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తాడు. అవి నిజంకాదని ప్రజలకు తెలిసినా అతడికి ఓట్లేస్తారు. తను చెప్పేది నిజం కాదని ప్రజలకు తెలుసునని రాజకీయ నాయకుడికీ తెలుసు. అయినా అతడలా చెప్పడానికి సిగ్గుపడడు.

రాజకీయాల్లో కానీ, వ్యాపారంలో కానీ, జీవితంలో కానీ పైకి పోవాలంటే సిగ్గు వదలి పెట్టాలి. ఎదుటివాడు మన గురించి ఏమనుకుంటున్నాడూ అని పట్టించుకోకూడదు

జగదీష్ ముందీ ధర్మ సూత్రం వివరించేక నన్ను కొందరు గొప్పవాళ్ళ యిళ్ళకు తీసుకుని వెళ్ళాడు. అతడి పరిచయాలు చూసేక అతడి ముందు నేనెంత చిన్నవాణ్ణో అనిపించింది.

"జీవితంలో పైకి పోవడానికి సిగ్గు వదిలిపెట్టడం మొదటి పాయింటు. పరిచయాలు రెండోపాయింటు. గొప్ప గొప్ప వాళ్ళ పరిచయాలు మనహోదానూ పెంచుతాయి. అవసరాలను తీరుస్తాయి-" అన్నాడు జగదీష్.

"అదినిజమే-కానీ ఆ పరిచయాలెలా ఏర్పడతాయి?" అన్నాను.

"అందుకు ఆడవాళ్ళనే పట్టాలి. వాళ్ళు పొగడ్తలకు సులభంగా లొంగిపోతారు. ఒకసారి ఆడవాళ్ళు మనద్వారికి నచ్చేక మగవాళ్ళ చేత ఏ పనులైన చేయించుకోవచ్చు-" అన్నాడు జగదీష్.

అప్రయత్నంగా నాకు జగదీష్ శ్రీమతిని పొగడ్డం గుర్తుకొచ్చింది. కొంపదీసి జగదీష్ నా నుంచే ప్రయోజనాన్నో ఆశించడం లేదుకదా! నేనుగొప్పవాణ్ణి కాకపోవచ్చు కానీ ఆఫీసులో నాకు కొంతపలుకుబడి ఉంది. అది జగదీష్‌కు ఉపయోగ పడగలదు.

జగదీష్ తనరహస్యాన్నినాకెందుకు చెప్పేశాడు? నేను తనని అనుమానిస్తానని భయంలేదా? లేక అతడికి నానుంచి ఏ ప్రయోజనమూలేదా?

అయితే జగదీష్ చెప్పనే చెప్పాడు. సిగ్గువదిలిన వాడు తన రహస్యం ఎదుటి వాళ్ళకు తెలిసినా పట్టించుకోరని! కానీ నేను జగదీష్‌ని నిలదీసి అడగడానికి మొహమాటం అడ్డు వచ్చింది.

"మిస్టర్ జగదీష్! నువ్వు నానుంచి ఏదైనా ప్రయోజనం ఆశిస్తూంటే అందుకు పరిచయం సహకరించదు. మన పరిచయాన్ని కొనసాగించేముందు నీవిషయం గుర్తుంచుకోవాలి-" అతడికి చెప్పాలనుకున్నాను కానీ అంత సూటిగా చెప్పలేకపోయాను.

ఆ తర్వాత జగదీష్ పెద్ద వాళ్ళ యిళ్ళకు వెళ్ళినప్పుడల్లా కూడా చిరు కానుకలు తీసుకుని వెడుతూండేవాడు.



వాటిగురించి కూడా నాతో చెప్పాడు.

"ఆఫీసులో వందలూ, వేలు అడిగే అధికారిని ఈ చిన్న చిన్న కానుకలు మొహమాటపెడుతుంటాయి. అందుకే ఆడ వాళ్ళ పరిచయమన్నాను. వాళ్ళు కానుక ఎంత చిన్నదైనా పుచ్చుకుంటారు. మగాళ్ళకైతే ప్రిస్టేజి బాధ ఉంటుంది ఆడాళ్ళకు పుచ్చుకోవడం దగ్గర ప్రిస్టేజి బాధ ఉండదు..." అని జగదిష్ వివరించగానే అతడి పద్ధతి నాకు పూర్తిగా అర్థమయింది.

అలా కొన్నాళ్ళు తనతో తిప్పుకున్నాక జగదీష్ ఒకరోజున నాతో—"నేను చాలా మొహమాటస్థుణ్ణి. ఎవరినైనా సాయం కావలిస్తే సూటిగా అడగలేను. డొంక తిరుగుడు పద్ధతిలో చెబుతాను. తెలివైన వాళ్ళు అర్థంచేసుకుని నాకు సాయపడి వాళ్ళు బాగుపడతారు. అయినా ప్రయోజనం లేనిదే నేనెవరితోనూ పరిచయం పెంచుకోనని నా పరిచయస్థులందరికీ తెలుసు. అందువల్ల సాధారణంగా వాళ్ళే నా అవసరమేమిటో అడిగి తెలుసుకుంటూంటారు-" అని చెప్పాడు.

అప్పుడు నాకు జగదీష్ పూర్తిగా అర్థమయ్యాడు. నానుంచి ఏదో ప్రయోజనాన్నాశిస్తున్న విషయం చెప్పడానికే ఇంత కాలమూ అతడు నన్ను తనతో తిప్పుకుని పద్ధతులు తెలియబరిచాడు. నేనిప్పుడతడి అవసరం తెలుసుకుని సాయపడాలని సూచిస్తున్నాడు.

"మిస్టర్ జగదీష్! నేనూ మొహమాటస్థుణ్ణే. కానీ అన్నీ కాకపోయినా ఇప్పుడు మీనుంచి కొన్ని నేర్చుకున్నాను. నా మనసులోమాట నేను సూటిగా చెప్పలేను. ఎలా చెప్పాలా అనుకుంటే పద్ధతి మీరే తెలియజెప్పారు. పదండి— మాయింటికి వెళ్ళి మాట్లాడుకుందాం." అన్నాను.

అప్పుడు జగదీష్ మొహం వికసించింది. నాతో ఉత్సాహంగా యింటికి బయల్దేరి వచ్చాడు.

అతణ్ణి కూర్చో బెట్టి కాఫీ యిచ్చేక— నేను లోపలకు వెళ్ళాను. జగదీష్ ఉత్సాహంగా శ్రీమతితో మా డ్రాయింగ్ రూం అలంకరణ గురించి మాట్లాడుతున్నాడు.

నేను తిరిగి వచ్చి-"మిస్టర్! జగదీష్! మీరు నాతో పరిచయం కొనసాగించాలనుకుంటే ఇది వెనక్కు తీసుకోండి-" అన్నాను.

జగదీష్ నా చేతిలోని ఒత్తిడి ఫ్లవర్ వాజ్‌ను చూసి ఉలిక్కి పడ్డాడు. అది అతడు ఓరోజున శ్రీమతికి కానుకగా ఇచ్చాడు.

జగదీష్ నావంకా, నా చేతిలోని ఫ్లవర్ వాజ్ వంకా చూస్తున్నాడు.

"నా మనసులోని మాట నేనూ సూటిగా చెప్పలేను. ఎలా చెప్పాలా అనుకుంటే పద్ధతి మీరే తెలియజెప్పారు-" అన్న నా మాటలు అతడి చెవుల్లో గింగురుమంటూండి ఉండాలి.

అప్పుడు జగదీష్ ఫ్లవర్ వాజ్ తీసుకోనూ లేదు. ఆ తర్వాత నాతో పరిచయం కొనసాగించనూ లేదు. జగదీష్ ధర్మమా అని ఆ తర్వాతెన్నడూ నేను శ్రీమతికి నన్నాఫీసులో అవినీతికి ప్రోత్సహించే అవకాశం మాత్రం యివ్వలేదు. *



వెంకటలక్ష్మి పరిష్కారం

పి. అరుణా రవిశంకర్

కళ్ళు మూస్తే శశిరేఖ.

కళ్ళు తెరిస్తే వెంకటలక్ష్మి.


చిత్రమైన సమస్యే. కనుచూపు మేరలో దీనికి పరిష్కారం ఏదీ? అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోలేదు కానీ అంతకంటే ఎక్కువగానే బాధపడిపోయాడు రాజారావ్.


సెలవుల్లో శశిరేఖను వదిలి ఆ వూర్నించి కదలాలంటే రాజారావ్‌కు మనస్కరించ లేదు. అతి కష్టం మీదనే శశిరేఖ చేతిని వదిలాడు. తర్వాత వారానికో ఉత్తరాన్ని ఒకరికొకరు విడకుండా రాసుకునే షరతు మీద.

శశిరేఖ కూడా ఆ షరతును వుల్లంఘించ లేదు. ముందుగా రాజారావే ఉత్తరాన్ని రాశాడు. ఆ రాత్రి అతడి తల్లి గాఢ నిద్రలో మునిగిపోయిందని నిర్ధారణ చేసుకున్న తర్వాత...

ఆ ఉత్తరం చేరగానే శశిరేఖ వెంటనే ఉత్తరం తిరుగు టపాలోనే రాసింది.

అదృష్టమే- పోస్టుమేన్ శశిరేఖ రాసిన ఆ ఉత్తరాన్ని భద్రంగా మోసుకొచ్చినప్పుడు రాజారావ్ ఒక్కడే





ఇంట్లో వున్నాడు. అతడి తల్లి ఎవరింటికో వెళ్ళింది.

హుషారుగా శశిరేఖ రాసిన ఆ ప్రణయ లేఖను చదువుకున్నాడు రాజారావ్.

మై డియర్ రాజా

నీ ఉత్తరం అందింది. నాకు దూరంగా నువ్వెంత వేదనను అనుభవిస్తున్నావో పూర్తిగా అలాంటి బాధనే నేనూ అనుభవిస్తున్నాను. నాకు పిచ్చెక్కినట్టుగా వుంటోంది నిన్ను చూడకుండా క్షణం కూడా జీవించలేనని అనిపిస్తోంది. ప్లీజ్.... త్వరలోనే నిన్ను కలుసుకోవాలి... నిన్ను చూడాలి.... ఇందుకోసం ఏదయినా ఏర్పాటు చూడు.... నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తూ ఉంటాను-

ఆ ఉత్తరాన్ని ఐదుసార్లు చదివాడు రాజారావ్.

అతను ఆ ఉత్తరాన్ని జాగ్రత్తగా దాచిన తర్వాత తల్లి వచ్చి "పోస్ట్‌మేన్ చెప్పాడు.... ఎక్కడి నించి ఉత్తరం

వచ్చిందట?" అనడిగింది. ఉలిక్కి పడ్డాడు రాజారావు.

ఆమెకి అనుమానం బాగానే ఎక్కువ. ప్రతి చిన్న విషయాన్నీ అనుమానించటమే ఆమె ధ్యేయం. ముందు అనుమానం పుట్టి తర్వాత ఆమె పుట్టిందని రాజారావ్‌తో ఎవరో ఇంతకు ముందో సారి చెప్పారు.

అందుకే- "మనక్కాదు.... ముందు మన ఉత్తరం అనుకుని నాకిచ్చాడు. తర్వాత మనది కాదని దాన్ని అతనికే ఇచ్చేశాను" అన్నాడు రాజారావ్ సమయస్ఫూర్తిగా-

అప్పుడామె ఉత్తరం అందే మీ మామయ్య దగ్గర్నించి వచ్చిందేమో అనుకున్నాను" అన్నది అనుమానంగానే చూస్తూ.

మామయ్య అనేసరికి చిన్నగానే ఉలిక్కిపడ్డాడు.

ఆ మామయ్య కూతురే వెంకటలక్ష్మి ఇప్పుడామె తరచుగా రాజారావ్ కళ్ళ ముందే కదులుతోంది.

వెంకటలక్ష్మి పేరు చెప్పి తల్లి రాజారావును రోజుకో చాలాసార్లు భయపెడుతూనే ఉంది.

శశిరేఖ కాలేజీకో చదువుతున్నప్పుడు అతడి జీవితం లోకి ప్రవేశించకుండా ఉండే రాజారావు- వెంకటలక్ష్మి గురించి అంతగా భయపడేవాడు కాదు.

ఒక వరలో రెండు కత్తులా?

ఒకటి- శశిరేఖ

రెండు- వెంకటలక్ష్మి.

శశిరేఖ- రాజారావ్ హృదయాన్ని దోచుకుని అందులో తన స్థానాన్ని శాశ్వతం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ఓ అందమైన పువ్వులాంటి యువతి-

వెంకటలక్ష్మి- అతడి తల్లి మనసును ప్రేమను- ఇష్టాన్ని చూరగొని ఆ ఇంటి కోడలిగా రావడానికి ఆమె మనసులో ఓ స్థానాన్ని యేర్పరచుకున్న అందాల బొమ్మ....

ఇంతకీ ఆ యింటి దీపం ఎవరు?

శశిరేఖా?

వెంకటలక్ష్మా?

ఎవరు? ఎవరు?

ఈ సమస్య రాజారావుకే- అతడి తల్లి కేమీ కాదు. అందుకే ఏనాడూ తన మాట కాదన్న కొడుకు వెంకటలక్ష్మిని- తన తమ్ముడి కూతుర్నే ఆ ఇంటి ముంగిట ముత్యాలముగ్గు వెయ్యడానికి కొంగు ముడి వేసుకుని తీసుకువస్తాడనే పూర్తి నమ్మకంతో ఉన్నది.


కాని- ఇక్కడ- మరోవైపు- రాజారావ్ ఆమె ఆశలన్నింటినీ సమూలంగా ఆమెకి తెలీకుండానే నరికివేస్తూ శశిరేఖను రంగుల కలల్లో ఇరికించుకుని ఎక్కడో దూరంగా నదీతీరాల్లో, ఉద్యానవనాల్లో విహారాలు చేస్తున్నాడు.

ఇంతకీ జరిగేదేమిటి?

అతడికీ సస్పెన్స్‌గానే ఉంది.

ముందుగా ఈ సస్పెన్స్ గురించి శశిరేఖతో చెబితే ఎలా వుంటుందో అనుకున్నాడు. ఆమె నుంచి ఉత్తరం అందుకున్న ఆ రాత్రి డాబా మీద ఆరుబయట గుడ్డి వెన్నెల్లో పడుకుని-

కాని- ఆమె బాధపడదూ? ఈ కథంతా తెలిసి పక్కా ఫార్ములా తెలుగు సినిమాలో లాగా అర్థంలేని మూర్ఖ



త్యాగాన్ని చేస్తు ఏ గుడ్డి వెధవనో పెళ్ళి చేసుకుని ఎటో వెళ్ళిపోతే?

ఇలా అనుకున్న తర్వాత వెంకటలక్ష్మి గురించి శశిరేఖతో చెప్పాలనిపించ లేదు.

మరేమిటి చెయ్యటం!

వెంకటలక్ష్మి మీద అతడికేమీ ప్రేమ లేదు- ఇష్టం లేదు- కాని ఉన్నదంతా అతని తల్లికే వున్నది. తల్లి మాటను కాదనే ధైర్యం- ధైర్యం కాదు గానీ, మనసు మాత్రం రాజారావుకు లేదు.

ఎందుకంటే చిన్నతనంలోనే తండ్రి ఈ లోకంతో బంధాలన్నింటినీ తెంచుకుని చుక్కల లోకానికి ఎగిరిపోతే ఆమె అతడికి తండ్రి ప్రేమను కూడా చూపించింది, ఒక మనిషిలోనే టూ-ఇన్-వన్‌లా ఇద్దరి మనుషుల ప్రేమలను అతడికి చూపించిన తల్లి కోరికను నిర్దాక్షిణ్యంగా కాలదన్నడం అతనికి ఏ మాత్రం న్యాయమనిపించలేదు.

మరి- మనసుకి నచ్చిన అమ్మాయిని వదిలి మరో మనిషి కోసం వెంకటలక్ష్మిని తన లైఫ్ పార్టనర్‌గా చేసుకోగలడా?

మరి శశిరేఖ సంగతేమిటి?

ఎంతగా ఆలోచించినా కథ మళ్ళీ మొదటికొస్తోంది... భూమి గుండ్రమని పదే పదే తెలుస్తోంది....

ఈ కథలో శశిరేఖ పాత్ర ఏమిటి?

ఒకవేళ శశిరేఖకే పూర్తి ఇంపార్టెన్స్ ఇస్తే వెంకటలక్ష్మి సంగతేమిటి?


అతను ఆ రాత్రి నిద్రకు దూరమైనాడు.

శశిరేఖ- తను కలుసుకునే ఏర్పాటు గురించి ఆమెకు క్లియర్‌గా ఓ ఉత్తరం రాసేశాడు....

ఓ మూడు రోజులపాటు ఊహించకుండానే రాజారావు తల్లి ఓ మాదిరి తీవ్రమయిన అనారోగ్యానికి గురయ్యింది.

"మామయ్యకు కబురు చెయ్యమంటావా?" అడిగాడు రాజారావ్.

రచయితలున్నారు జాగ్రత్త!



ఒక పెద్దపేరున్న రచయిత తన స్నేహితుడికి తన గురించి చెప్తున్నాడు.

"తమాషా ఏమిటంటే- పదేళ్ళ తరువాత- నాకు తెలిసొచ్చింది- అదేంటంటే నాకసలు రాయటం రాదనీ, నేను రచయితను కాలేననీనూ!"

"అప్పుడు మరిరచనలు చేయటం మానేశావా?" ఆత్రుతగా అడిగాడతని స్నేహితుడు.

"ఎలా మానటం? అప్పటికే నాకు మరీ పేరు ప్రఖ్యాతులొచ్చేశాయ్ కదా!"

"వద్దులే... రెండ్రోజుల్లో అంతా సర్దుకుంటుంది.... వయసు ముదురుతోంది కదా... ఇలాంటి వొడుదుడుకులు మామూలే. నువ్వు కంగారుపడకు" అన్నది.

ఆరోజే - ఆ రోజునే రాజారావు - శశిరేఖను కలుసుకుంటానని ఉత్తరంలో రాసిన రోజు.

రాసినట్టుగానే ఆఊరికి ఓ మైలున్నర దూరంలో ఉన్న చిన్న టవున్లో ఉదయం పదిన్నర కావస్తున్నప్పుడు అతను శశిరేఖను కలుసుకున్నాడు. అతణ్ని చూడడంతోనే శశిరేఖ కళ్ళు నక్షత్రాల్లా మెరిశాయి.... మొహం విప్పారింది.

బావుండదని ఊరుకుంది గానీ లేకపోతే చాలా రోజులకు కలుసుకున్న ప్రేమికులు సినిమాల్లో ఎలా ప్రవర్తిస్తారో అలాగే తనూ చెయ్యాలనుకుంది శశిరేఖ...

మై గాడ్.... ఎన్నో రోజులయినట్టుంది నిన్ను చూసి.... నిజంగా హెల్ ...నువ్వెలా వుండగలిగావో... నాకయితే ఇప్పుడే నీతో మీ ఊరు వచ్చి శాశ్వతంగా నీతోనే వుండిపోవాలని అనిపిస్తోంది..."

నవ్వాడు రాజారావ్.

ఈ శశిరేఖకు ఆ వెంకటలక్ష్మి గురించి తెలిస్తే ఇలా మాట్లాడగలదా? అనిపించింది....

ఈ మనుషులు ఎంత చిత్రమైనవాళ్ళు! హ్యూమన్ రిలేషన్స్ చాలా దారుణమైనవి.... అవి మనుషులను ఎన్నో రకాల సమస్యల్లోకి నెట్టి నవ్వుకుంటూ ఉంటాయి- అనుకున్నాడు...

లేకపోతే- సిటీలో ఉండి అన్నేళ్ళు కాలేజీలో చదివిన తను ఏదో ఓ అమ్మాయితో ప్రేమాయణం సాగించి ఉండవచ్చుననే ఆలోచన తన తల్లికి పొరపాటున కూడా ఎందుకు రాలేదు?

వెంకటలక్ష్మిని తన ఇంటి కోడలుగా చెయ్యాలని తన తల్లి గాఢంగా కోరుకుంటుందని తెలిసి కూడా తను శశిరేఖ ప్రేమలో ఎందుకు పడిపోయాడు?

ఈ సమస్యకు అసలు కారణం ఇద్దరిలో ఎవరు?

ఒక రకంగా తనే—

ఐనా ఇప్పుడు చెయ్యగలిగింది ఏముంది?

శశిరేఖ ఓ రెండు గంటలపాటు ఏవో కబుర్లు చెప్పింది. అన్ని గంటల కబుర్ల సారాంశం ఒక్కటే.

డియర్ రాజా- నువ్వు లేకుండా నేను బతకలేను. వీలయినంత త్వరలో నన్ను నీదాన్నిగా చేసుకో. లేకపోతే నా అంతట నేనే నీ ఇంటి కొచ్చేస్తాను- ఇదీ....

శశిరేఖను ఓ స్కెక్కించి తనూ ఇంటి కొచ్చాడు.

"ఎక్కడికెళ్ళావ్?" తల్లి అడిగింది.

ఎవరో ఫ్రెండ్‌ను కలవటానికి వెళ్ళి నట్టుగా చెప్పాడు.

ఆ రాత్రి రాజారావ్ తల్లి ఆరోగ్యం మళ్ళీ దెబ్బ తిన్నది. అతను భయ పడ్డాడు.... అతనే కాదు. ఆమె కూడా భయపడింది భయపడే తన తమ్ముడికి కబురు చెయ్యమన్నది. కబురు చెయ్య మన్నదే కానీ ఆయనొచ్చే వరకు ఆమె ప్రాణం నిలవలేదు ఎగిరిపోయింది.... తల్లి మీద పడి విలపించాడు రాజారావ్.

మామయ్యొచ్చాడు. ఒక్కడే రాలేదు. భార్యతో కూతురు వెంకటలక్ష్మితో వచ్చాడు.... అంతా కలసి రాజారావ్‌ను ఓదార్చే ప్రయత్నాలు బాగానే చేశారు.

ఇప్పుడో రకంగా రాజారావ్ సమ స్యకు పరిష్కారం దొరికింది. ఐతే అది నిజంగా పరిష్కారమని అతను అనుకోలేదు. అలా చేస్తే తన తల్లి ఆత్మకు శాంతి లేకుండా చెయ్యటమే.

రాజారావ్ తల్లి ఊరికే చావ లేదు. వెంకటలక్ష్మి కూడా అతడిని చేసుకో వాలని వుందనీ అందువల్ల ఆ అమ్మా యినే అతడు పెళ్ళి చేసుకోవాలనీ- అలాగని అతడి దగ్గర మాట తీసుకున్న తర్వాతనే ఆమె ప్రాణాలు విడిచింది.

తల్లి పోయిందని తనిలా మాట తప్పాలనుకోడం న్యాయమా?

రాజారావ్ తల్లి చనిపోయింది.

కాని సమస్య అలాగే వుంది... ఆ సమస్యను ఆమె చావనివ్వకుండా మరింత ఊపిరి పోసి మరీ పోయింది.

భగవాన్! ఏమిటీ సమస్య? అని ఎదురుగా లేని భగవాన్ని నిలదీసి అడి గాడు రాజారావు.

తను తల్లిలేని వాడైనాడని శశిరేఖకు రాయలేదు రాజారావ్. ఎందుకంటే తనని ఓదార్చటానికి తప్పకుండా వస్తుందనీ అలా వచ్చి శశిరేఖ మరో కొత్త రకం సమస్యను సృష్టించడం ఇష్టం లేకనే అతనామెకు రాయలేదు.

కర్మకాండలన్నీ సక్రమంగానే జరిగి పోయాయి.


ఆఖరి రోజు— రాత్రి... ఆ రాత్రి బాగా చీకటిగా వుంది రాజారావ్ హృద యం లాగే-

డాబా మీద ఒంటరిగా చీకట్లో ఓ మూలగా విసిరేసిన బొమ్మలా కూర్చుని పోయాడు రాజారావు. అప్పుడు కూడా అతను ఈ ఒక వరలో రెండు కత్తుల సమస్య గురించే ఆలోచిస్తున్నాడు,

సరిగ్గా అప్పుడే- ఏమంత పాదాల చప్పుడు లేకుండా అతడి దగ్గరకు ఒంటరిగానే వచ్చింది వెంకటలక్ష్మి.

చిన్నగా చాలా లోవాయిస్‌తో ఇలా అన్నది :

"బావా.... నువ్వెంత దుఃఖంలో



వున్నప్పుడు ఈ విషయం గురించి మాట్లాడటం సమంజసం కాదని నాకు తెలుసు.... ఇది ఓ రకంగా నీకు బాధ కలిగించే విషయమే. ఐనా చెప్పక తప్పదు.... ఎందుకంటే ఇది నా జీవితా నికి సంబంధించినది....నన్ను క్షమించు బావా.... అత్తయ్య ఎన్నో ఏళ్ళుగా కోరుకుంటున్నట్టుగా నేను ఈ ఇంటి కోడలిని కాలేను. ఎందుకంటే నేను మరో మనిషికి మనసిచ్చాను. అతడినే చేసుకుంటానని మాట కూడా ఇచ్చాను. ఇది నిజం.... నన్ను క్షమించు.... స్వర్గంలో అత్తయ్య నన్ను శపిస్తుంది. ఐనా దాన్నే నేను దీవెనగా భావిస్తాను"

ఆ తర్వాత రెండు నిముషాలకు రాజారావ్ ఆ మాటల షాక్ నించి తేరు కోకముందే అక్కడి నుంచి వెళ్ళిపో యింది.

అతను వూహించలేదు... తన సమస్యకు ఇలా ఏమాత్రం వూహించ కుండానే పరిష్కారం లభిస్తుందని.... అసలు వెంకటలక్ష్మికే ఇష్టం లేనప్పుడు తను చెయ్యగలిగింది ఏముంది?

అంత కటిక చీకట్లోనూ అతడి కళ్ళ ముందు సన్నని కాంతి రేఖ నడుమ రెండు చేతులూ చాచి శశిరేఖ నవ్వుతూ నడవకుండనే పరిగెత్తుతూ ముందుకు వస్తోంది.

ఇప్పుడు- ఒక వర- ఒకే కత్తి.... రెండో కత్తికి మరో వర దొరికింది.

ఇలాగని తల్లిపోయిన దుఃఖంలోనూ తన సమస్యకు పరిష్కారం దొరికి నందుకు సంతోషం పొందాడు రాజా రావ్....

కానీ- అతడికి తెలియని నిజం ఒక్కటే-

వెంకటలక్ష్మి ఆ ఇంట్లో అప్రయి త్నంగానే తనకు దొరికిన శశిరేఖ-రాజా రావుకు రాసిన ప్రణయ లేఖలను చది వెందనీ- పూర్తిగా పక్కా ఫార్ములా తెలుగు సినిమాల్లోలాగే తనూ అతడి కోసం త్యాగం చేసిందనీ రాజారావుకు వూహలోనైనా ఆ ఆలోచన కదల్లేదు.

○

ఒక చేతిలో గుడ్డ సంచీ, ఇంకో చేతిలో చిరుగుల గొడుగు పాత కాలం ఫేంటు, చొక్కా, కాళ్ళకి సగం అరిగిన హవాయి చెప్పులు, చొక్కా జేబులో రెండు రకాల పెన్నులు.

చిన్న వాల్తేరు నుంచి వచ్చే బస్సు దిగి, జగదంబా ఎడం పక్క నుంచి కుడి పక్కకు వచ్చాడు సూర్యారావు. పావు గంట నిలబడ్డాడు, ఒక్క బస్సూ రాలేదు. వచ్చిన రెండు బస్సులూ జనంతో కిటకిటలాడిపోతున్నాయి. సిటీ బస్సు చువ్వల్ని పట్టుకుని జనం రాబందుల రెక్కల్లాగా వున్నారు.

"నమస్కారమండి...." సామాన్లు కింద పెట్టి, వినయంగా నమస్కారం చేశాడు సూర్యారావు. తర్వాత రెండు చేతులూ కట్టుకొని నిలబడ్డాడు.

"నువ్వు రెణ్ణిముషాలు ఆలస్యంగా వచ్చినా నీ పని నేన్చెయ్యాల్సివస్తుంది.... ప్రార్థన టైముకి రావాలని ఎన్ని సార్లు చెప్పాను...వేగరంగా లేచిపోతేదాలు... మన సెక్రట్రీ ప్రేయర్‌కి కూడా వచ్చేస్తారు... ఆ టైముకి స్టాఫంతా వుండక పోతే.... నా అడ్మినిస్ట్రేషన్ గురించి ఏమనుకుంటారో నువ్వాలోచించావా... అస్సలు... ఇక నుంచి

ఖాళీమనిషి

-ఉషాకుమారి

ఎవర్నో టైమడిగాడు.

"అయ్యో.... ఆలిస్యమయి పోయింది....బస్సొద్దు... నడిచెయ్యడమ్ మంచిది" అనుకొని అడ్డ దారంట జోరుగా నడుస్తున్నాడు. మళ్ళీ దార్లో ఇంకోసారి టైమడిగాడు. గబగబా, నడుచుకుంటూ డాబా గార్డెన్స్ దాటి లలితానగర్ సందులోకి వచ్చాడు.

సూర్యారావు ఎనిమిది గంటలకు స్కూలుకు రావాలి. అనుకోని ఆలస్యం. బెంగగా స్కూలు మెట్లెక్కాడు.

"ఏమోయ్.... సూర్యం. ఇప్పుడెంతయింది టైము...." స్తంభం చాటు నుంచి హిరణ్యకసిపుడిలా ప్రిన్సిపాల్ ఉద్భవించాడు.


నువ్వు ఏడో గంటకి ఇక్కడుండాలి.... అర్థమైందా... వెళ్ళు...."

"డిఫాల్టర్స్‌ని చూసేసరికి రాత్రి ఒంటిగంట అయి..." మిగతా మాటలు మింగేసేడు సూర్యారావు.

"తెలీక అంటున్నాననుకున్నావా.... వస్చేడు..." ప్రిన్సిపాల్ మళ్ళీ ఈ సారి స్తంభం వెనక్కి వెళ్ళిపోయేడు.

సూర్యారావు ఆఫీసు గదిలోకొచ్చాడు. అక్కడ నిలువెత్తు సరస్వతీ విగ్రహం ఉంది. నమస్కారం చేశాడు. తన సీట్లో కూర్చొని, టేబిల్ సొరుగు తీసి. రెండు పెద్ద సైజు రిజిష్టర్లను బయటికి తీసాడు.

"ఇవాళ లేటైనట్టుంది..." ఆ మాట విని ప్రిన్సిపాలే మళ్ళీ వచ్చి అడుగు



తున్నాడేమోనని భయపడ్డాడు. కానీ కాదు. ఆ గొంతు ప్యూన్‌ది. మేనేజ్మెంటుకు దగ్గరి వాడవడం వల్ల ప్యూన్‌ని కూడా, ప్రిన్సిపాల్ లాగే చూస్తాడు. గౌరవిస్తాడు సూర్యారావు. ఇప్పుడూ అలాగే చేశాడతను.

ఇంతట్లోకి ఎవరో పిల్లలొచ్చారు ఫీజులు కట్టడానికి, ఆ తర్వాత ఎవరో తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల్ని జాయిన్ చెయ్యడానికొచ్చారు. వాళ్ళ వివరాలు కనుక్కొని, అప్లికేషన్ ఫారాలిచ్చి పంపేడు. తర్వాత ఆ వేళ ఎవరెవరు టీచర్లు సెలవు పెట్టారో చూసుకున్నాడు.

ఒక గంట గడిచింది. అప్పుడు జ్ఞాపకానికొచ్చింది తను ఉదయంనుంచి ఏమీ తినలేదని. ఆలస్యమై పోయిందని కాఫీ తాగి బయల్దేరేడు. లేకపోతే రోజూ చల్దన్నం తిని, మధ్యాహ్నం భోజనం కేరేజ్‌లో పెట్టుకొని వచ్చేవాడు.

బంట్రోతును పిల్చి, టిఫిన్ తెప్పించుకుందామని కుర్చీ లోంచి లేచి బయటకొచ్చాడు. వరండాలో నున్న స్తంభం

వైపు చూచి ఆనందించాడు అక్కడ ప్రిన్సిపాల్ లేడని. స్టాఫ్ రూం వేపు వెళ్తున్న సమయంలో ఆ గొంతు వినబడే సరికి చటుక్కున కంగారుగా నిలబడి పోయాడు.

ప్రిన్సిపాలుతన స్థానాన్ని ఈసారి నీళ్ళ టాంకు పక్కకి మార్చాడు.

"పనిలేదా సూర్యారావు.... తిరుగుతున్నావ్..." టాంకు పక్కనుంచి ప్రిన్సిపాల్ అవతరించేడు.

"అయ్య.... బోల్డంత పనుంది.... బంట్రోతు కోసం..." మిగతా ముక్కల్ని మింగేసాడు అలవాటుగా సూర్యారావు.

"బంట్రోతు సెక్రట్రీ దగ్గరికి, హెడ్డాఫీసు కెళ్ళాడు... వచ్చాక నీపని చెబ్దూ గాని.... చూడు.... టైమ్ టేబిల్ మారింది... మళ్ళీ పెయిర్ చెయ్యి..." చేతిలోని కాగితాల్ని సూర్యారావు కిచ్చేడు ప్రిన్సిపాల్.

తన సీట్లోకి వచ్చాడుసూర్యారావు టైమ్ టేబుల్‌ని పరిశుద్ధంగా రాసేసరికి గంట పట్టింది. ఇంతల్లోకి బం.ట్రోతు వచ్చాడు. సూర్యారావు అతన్తో ఏదో చెప్దామనుకున్న సమయంలో "ప్రిన్సిపాల్ గారు పిలుస్తున్నారు..." అని చెప్పేసి వెళిపోయాడు బంట్రోతు.

సూర్యారావు టైమ్ టేబుల్ని తీసికెళ్ళి ప్రిన్సిపాల్ టేబిల్ మీద పెట్టి'పిలిచారా' అన్నట్టుగా మొహం పెట్టి ఒకటోక్లాసు పిల్లాడిలా భయంగా నిలబడ్డాడు.

"చూడు... ఆ సుమతి టీచర్ రాలేదు.... ఆ ఎనిమిదో క్లాసు ఖాళీగా వుంది... ఈ పిరీడ్ ఎంగేజ్‌చెయ్యి...." ఆ క్లాసు వేపు నడిచేడు సూర్యారావు. అది తరగతి గదిలా లేదు. యుద్ధ రంగంలా వుంది. వాళ్ళు పిల్లలా లేరు. శాప వశాన పిల్లలా పుట్టిన ఒకటోరకం రాక్షసుల్లా ఉన్నారు. ఒకర్నొకరు తన్నుకుంటూ, కొట్టుకుంటూ పుస్తకాలు విసురుకుంటూ ఇంకులు జల్లుకుంటూ, అరుస్తూ, చిన్న సైజు అసెంబ్లీ లావుంది.

శక్తంతా కూడదీసుకొని నాలుగైదు సార్లు అరిచాక, ఆయన చెప్పింది వినడం మొదలెట్టారు వాళ్ళు. రెండు కథలు చెప్పాడు. ఇంతల్లో గంట కొట్టారు. వెంటనే క్లాసు లోంచి బయటకొచ్చేసాడు అతను.

కడుపులో ఆకలి. భోజనానికి వెళ్తున్నానని ప్రిన్సిపాల్‌తో చెప్పి స్కూలు బయట కొచ్చాడు.

ఆయన మనసంతా హాయిగా వుంది. డాబా గార్డెన్స్ జంక్షను కొచ్చాడు. ఓ హోటల్లోకి దూరి భోజనం టికెట్టు తీసుకున్నాడు.

అన్నం కలుపుతున్నప్పుడు అతనికి చెల్లెలు జ్ఞాపకానికొచ్చింది. చెల్లెలితో పడ్డ తగాదా గుర్తు కొచ్చింది.


"అమ్మా నాన్నా ఎలాగూ లేరు... పెద్దన్నయ్య వున్నా లేనట్టే.... తను. చెల్లెలు.... చెల్లెలికి ఇష్టమైనట్టేచేస్తే...."

మనసొప్పలేదు ఆయనకు.

నిన్న రాత్రి స్కూలు పని చేసుకుంటున్న సమయంలో

"ఎన్నో కొన్ని ప్రశ్నలువేస్తాను.... సమాధానాలు చెప్తావా.... దాచకుండా సూటిగా చెప్పాలి...." అన్నయ్య కళ్ళ వేపు చూస్తూ అడిగింది చెల్లెలు.

"ఉదయం అడుగుదు కానీలే.... పడుకో...." తప్పించుకో బోయాడు ఆయన. కానీ వదల్లేదు చెల్లెలు.



"అయితే అడుగు" చికాగ్గా అన్నాడు అతను.

"నీ వయసెంత...."

"అదెందుకిప్పుడు...."

"నాకు సమాధానం కావాలి..."

"ముప్పై అయిదు దాటింది..."

"పెళ్ళి చేసుకోవా...."

"అతడు జవాబు చెప్పలేదు."

"పోనీ భారతికి నువ్వంటే ఇష్టం... ఏమైనా ఆలోచించావా."

మళ్ళీ మౌనం.

"నీ ప్రశ్నల్తో చంపకు.... నేను పని చేసుకోవాలి...." సూర్యారావు కసురుకున్నట్టుగా అన్నాడు.

"వెధవ పని.... ఆ ప్రైవేటు స్కూలు బానిస చాకిరి.... వదలమంటే వదలవు...." చెల్లెలు మాటలకు సగంలోనే అడ్డొచ్చి-

"నువ్వు చెప్పదల్చుకున్నది చెప్పు..." అన్నాడు అతను.

"నువ్వు కోప్పడనంటే... నేనో.... అబ్బాయిని ప్రేమించాను.... ఆయన చాలా మంచాయన.... గాజువాక కంపెనీలో పన్చేస్తున్నారు. వాళ్ళ అమ్మా నాన్నా కూడా ఒప్పుకున్నార్ట. రేపు నిన్నడుగుతానన్నారు...."

సూర్యారావు మాట్లాడలేదు. అతనికంతా ఆశ్చర్యంగా వుంది. తమతాతలు, తండ్రులు ఎంతో నియమ నిష్టలతో పెంచిన వంశం తమది. ఒకప్పుడు కఠోర నియమాలతో, దర్జాలలో అగ్రహారాల యజమానులుగా సంపాదించిన ప్రతిష్ట. ఇప్పటివరకూ తమ ఇళ్ళల్లో అన్నీ శాస్త్రీయమైన వివాహాలే. మచ్చన్నది లేదు.

చెల్లెలు పెళ్ళిరూపంలో తమ వంశం మీద మచ్చపడడం అతనికిష్టం లేదు.

"నేను నీకు సంబంధాలు వెతుకుతున్నాను.... మంచి సంబంధం.... దొరుకుద్ది... మన బంధువులందరికీ చెప్పాను...." సూర్యారావు అన్నాడు.

బంధువులున్నారా మనకి... అమ్మా నాన్నా పోయినప్పుడు ఒక్క బంధువూ రాలేదేం.... చేస్తున్నది పౌరోహిత్యమే కానీ నీకన్నా పెద్ద అంతస్తులో ఉన్నాడనే గదా.... అన్నయ్యకూడా పట్టించుకోవడం లేదు...." చెల్లెలంది. చాలా సేపు ఏంవన లేదు సూర్యారావు. ఆఖరికి

గొంతు విప్పాడు. ఇలా అన్నాడు.

"ఆ కుర్రాడితో చెప్పు. నన్ను కలవ ద్దని"

చెల్లెలు కళ్ళల్లో నీళ్ళు తిరగడం చూశాడు సూర్యారావు.

హోటల్లో భోంచేసి బయటికొచ్చాడతను.

తనతో వాదించినందుకు చెల్లెలి మీద కోపమొచ్చింది. అంచేతే ఉదయం చెప్పకుండా వచ్చేశాడు. ప్రిన్సిపాల్ని పర్మిషన్ అడిగి త్వరగా ఇంటికి వెళ్ళాలి అనుకున్నాడు అతను.

స్కూల్లో తన కుర్చీలో కూర్చున్న అతనికి ఏ పనీ చేయటానికి తోచలేదు. డబ్బున్న చిన్నతనం నుంచి, డబ్బులేని పెద్దతనం వరకూ సంఘటనలు వరసగా జ్ఞాపకానికొచ్చాయి.

ఆ జ్ఞాపకాల్లో ఒక భాగంగా భారతి జ్ఞాపకానికొచ్చింది. ఆ అమ్మాయి చక్కగా శుభ్రంగా ఉంటుంది. మొట్ట మొదట చెల్లెల్తో పాటు ఇంటికొచ్చింది. తర్వాత చాలాసార్లు వచ్చింది. తనతో మాట్లాడానికి ప్రయత్నించేది. నవ్వడానికి ప్రయత్నించేది. నవ్వించడానికి కవ్వించేది. "నేను బాగులేనా" అని అనేది. 'ఋష్యశృంగుడా మీ అన్నయ్య' అని చెల్లెల్తో తనెదురుగా అనేది.

ఒకరోజు ఆదివారం.

తనింటి దగ్గరే ఉన్నాడు. చెల్లెలు కనకమహాలక్ష్మి గుడికి వెళ్ళింది.

"నేను మిమ్మల్ని...." ఆ మాట అంటూ మిగతా వాక్యం పూర్తి చేయకుండా సూర్యారావు వేపు చూసింది భారతి. అతడు చేస్తున్న పనినాపేసి, లేచిపోయి బట్టలు వేసుకొని మౌనంగా సముద్రం ఒడ్డుకెళ్ళిపోయాడు.

తర్వాత భారతి మూడుసార్లు అతడిని కలవడానికి ప్రయత్నం చేసింది.

ఓ రోజు సాయంత్రం. మసక చీకటి పడుతున్న సమయంలో అతడు స్కూలు నుంచి ఇంటికొచ్చాడు.

అప్పుడింట్లో భారతి ఉంది.

వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. ఎదురుగా వచ్చి నిలబడింది భారతి. భారతి బాగుంటుంది అనుకున్నాడు అతను. హేండ్ బేగ్ తీసి "నా పెళ్ళి .... మీరు రావాలి...." శుభలేఖ అందించింది చిన్న నవ్వు నవ్వుతూ.

చిన్న నవ్వు కూడా నవ్వలేకుండానే అతను ఆ శుభలేఖ అందుకున్నాడు. ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి పెళ్ళికి అతను వెళ్ళ లేదు.

"సార్"

ఎదురుగా బంట్రోతు. ఉలిక్కిపడ్డాడు అతను. కలల వల్లోంచి బయట పడ్డాడు.


"ప్రిన్సిపాల్ గారు.... పిలుస్తున్నారు ..." వెంటనే ప్రిన్సిపాల్ గదికి వెళ్ళాడు.

"చూడు.... సూర్యం.... కలెక్షన్స క్లోజ్ చేసి, హెడ్ ఆఫీసులో కట్టేయ్.."

"అలాగే సార్...."

మళ్ళీ గబగబా వెనక్కొచ్చి, కలెక్షన్లు ఒకసారి చూసి, రిజిస్టర్లో రాసుకొని, ప్రిన్సిపాల్ సంతకం చేయించి, హెడ్డాఫీసు కెళ్ళి ఆ సొమ్ముని అక్కడ కట్టేసి స్కూలు కొచ్చాడు.

ప్రిన్సిపాలు పర్మిషన్ తీసుకుని



త్వరగా ఇంటికి వెళ్ళాలనుంది అతనికి. ఆ విషయం చెబ్దామని ఆయన కెదురుగా నిలబడ్డాడు.

"ఇవాళ రిక్షావాడు ఎగ్గొట్టేసేడు... మా పిల్లల్ని కాన్వెంట్ స్కూలు నుంచి తీసుకురావాలి.... నే వెళ్తాను...నువ్వు పే బిల్లు తయారుచేసి టేబిల్ మీద పెట్టి వెళ్ళు...."

చెబ్దామనుకున్న మాటలు సూర్యారావు చెప్పలేకపోయాడు.

తను వెళుతున్నట్టు ఇన్‌ఛార్జితో చెప్పి ప్రిన్సిపాల్ వెళ్ళిపోయాడు.

పేబిల్లు చిత్తుప్రతిని తయారు చెయ్యడానికి రెండుగంటలు పట్టింది. అప్పటికి స్కూల్లో సూర్యారావు ఒక్కడే మిగిలాడు. ఇంతలో నైట్ వాచ్‌మాన్ వచ్చి పలకరించాడు. పనైపోయాక తన గది తలుపులు వేసేసి, రివాజుగా ఆ తాళాల్ని నైట్ వాచ్‌మాన్ చేత ప్రిన్సిపాలు ఇంటికి పంపించి, రోడ్డు మీద కొచ్చాడు సూర్యారావు.

వీధి దీపాల వెల్తురులో రోడ్లు ముచ్చటగా లేవు. నిస్సారంగా, నిస్తేజంగా సూర్యారావులాగే వికారంగా ఉన్నాయి రోడ్లు.

స్కూలు నుంచి జగదంబా జంక్షను కొచ్చాడు అతను.

చిన్న వాల్తేరు బస్సు కోసం అర గంట ఎదురు చూసాడు. రాలేదు.


'నడిచేస్తేనే మంచిద'నుకొని నడక ప్రారంభించాడు.

రామ్‌నగర్ దాటుతున్నపుడు చెల్లెలు జ్ఞాపకానికొచ్చింది.

"పిచ్చిపిల్ల.... మధ్యాన్నం అన్నం తిందో లేదో... బుజ్జగించాల్సింది పోయి, అనవసరంగా కోప్పడ్డాడు.... ఎలాగోలా చెల్లికి మంచి సంబంధం చూడాలి.... దానికి పెళ్ళి చేసి పంపిస్తే తనకున్న బాధ్యత తీరిపోయినట్టే..."

సిరిపురం జంక్షను కొచ్చాడు.

భారతి, వాళ్ళాయన సముద్రం వేపు వెళుతున్నారు. భారతి, సూర్యారావుని చూసింది. భర్తతో ఏదో చెప్తోంది. సూర్యారావు ఆ దృశ్యాన్ని ఓరగా చూశాడు. గబగబా అడుగులు వేశాడు. చాలా దూరం వచ్చి, వెనక్కి తిరిగి



లాయరు సలహా

ఓ అమాయకరావ్ కొత్తగాక్లబ్‌లో చేరాడు. మొదటిరోజు క్లాస్‌లో కూర్చుని తన పక్కనే ఉన్న లాయరుతో పరిచయం చేసుకున్నాడు.

"మబ్బులు మూసుకొస్తున్నయ్! ఇంకా సేపట్లో వర్షం కురుస్తుందంటారా?" అనడిగాడు లాయర్‌ని.

"కురుస్తుందనినేననను!" అన్నాడు లాయర్. ఆ మర్నాడు అమాయకరావ్‌కి లాయర్ నుంచి లాయర్ సలహా ఇచ్చినందుగ్గాను బిల్ వచ్చింది.

మరో పదిరోజుల తర్వాత మళ్ళీ లాయర్ పక్కనే కూర్చోవటం తటస్థించింది.

"మనకీ పాకిస్తాన్‌కీ మళ్ళీ యుద్ధం వస్తుందంటారా?" అడిగాడు అమాయకరావ్.

"సందేహాస్పదమే!" అన్నాడు లాయరు. రెండోరోజు దానికూ్కడా బిల్ పంపించాడతను.

ఆ బిల్ పట్టుకుని కోపంగా లాయర్ దగ్గర కెళ్ళాడతను.

"ఏయ్ శుంఠా! నువ్వు పరమ వెధవ్వి! దొంగరాస్కెల్‌వి!" అని అరచి వెనక్కి వెళ్ళిపోబోతూ మళ్ళీ ఆగి "ఇదిగో! ఇప్పుడు ఇదంతా నేనే చెప్తున్నాను. నిన్నేమి అడగటం లేదు! గుర్తుంచుకో." అనేసి వెళ్ళిపోయాడతను.


చూశాడు. భారతి వాళ్ళాయన కనిపించడం లేదు. ఇపుడెంతో హాయిగా ఉంది సూర్యారావుకి.

మరో పావుగంటలో ఇంటికొచ్చాడు సూర్యారావు. చెల్లెలు లేదు. పక్కింట్లో తాళాలు తీసుకొని గదిలో కూర్చున్నాడు. గంట, రెండు గంటలు గడిచాయి. అప్పుడు ఎదురుగా ఉన్న టేబిల్ వేపు చటుక్కున చూశాడు సూర్యారావు ఆ టేబిల్ మీదున్న ఉత్తరాన్ని గబుక్కున అందుకున్నాడు.

"అన్నయ్యా! నువ్వొప్పుకోవని తెల్సి నీ అభిప్రాయం అడిగాను... కానీ అంతకు రెండ్రోజుల ముందే రిజిష్ట్రార్ ఆఫీసులో మేమిద్దరం పెళ్ళి చేసుకున్నాం.... నేను బాగానే వుంటాను. అన్నయ్యా! బతుక్కి తెగింపు అవసరం ....అందుకే నేను వెళ్ళిపోతున్నాను.... నువ్వెప్పుడైనా మా ఇంటికి రావొచ్చు ....కాగా మొన్న భారతి మనింటికొచ్చింది.... నీకో విషయం చెప్పమంది ఇష్టాల్ని చంపుకునే వాళ్ళు తన కసహ్యమట.... వుంటాను..."

రెండుసార్లు చదివేడు ఉత్తరాన్ని 'చెల్లెలే తనసర్థం చేసుకోలేదు' అనుకున్నాడు. భారతి వ్యాఖ్యకు కోపమొచ్చింది. ఎవరేమనుకున్నా నేను నాలాగే వుంటాననుకున్నాడు.

ఉదయం మళ్ళీ మామూలే. తన సహజ వేషంతో స్కూలుకు బయల్దేరాడు సూర్యారావు. నిన్నటికీ ఇవాల్టికీ తేడా అతని చేతి సంచిలో ఇవాళ భగవద్గీత వుంది.



ఆరుద్ర గళ్ళనుడికట్టు 12

1 అ	న	2 గ	న	3 గా		4 దు	ష్టి	5 త
ర		డిం		6 యు	క	రం		గ
7 వం	8 ట	చె	రు	ము		9 త్ర	రజ	ని
	క్ష			లు		ము		వా
10 ప	రి	11 పా	టి		12 ప	లు	13 వా	డు
లు		రి		14 అ			లు	
15 క	తా	జీ		16 నా	ట్యం	17 రం	గ	18 ము
రిం		19 త్ర	డి	మి		జ		లి
20 వృ	క్షా	ము		21 క	ధ	కం	చి	కి

గమనిక :

గళ్ళనుడికట్టు -12 ఆల్ కరెక్ట్‌గా ఎవ్వరూ పూరించలేకపోయారు.

ఈ సంచికలో ఆరుద్ర గళ్ళనుడికట్టు -13 కొన్ని కారణాల వల్ల ప్రచురించలేక పోయాం. వచ్చే సంచికనుండీ మళ్ళీ మీ మెదడుకి మేత పెట్టడానికి ప్రయత్నిస్తాం!

- ఎడిటర్.







తెలుగు జాతికి వెలుగు జ్యోతి

రెండున్నర సహస్రాబ్దాల పురావైభవంతో ప్రసిద్ధికెక్కిన తెలుగుజాతి చరిత్రనిండా అపూర్వ సంఘటనలు ఎన్నెన్నో! శౌర్య పరాక్రమ ప్రాభవాలతో, సౌజన్య సౌశీల్య, స్నేహ పరిమళాలతో, లలితకళా వికాస కాంతులతో దేశదేశాల్లో ప్రసిద్ధికెక్కిన తెలుగుజాతి సగర్వంగా తలెత్తుకు తిరగగల సంఘటనలెన్నిటినో సృష్టించింది.

ఇటీవలి కాలంలో అపూర్వ ప్రజాభిమానంతో అఖండ విజయ పరంపరలతో అసాధారణ రీతిలో రాష్ట్ర రథ సారథ్య బాధ్యతను స్వీకరించిన శ్రీ ఎన్. టి. రామారావుగారి నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖ వికాసానికి, పేదవర్గాల సత్వరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు, ప్రగతి పథకాలు, సంక్షేమ చర్యలు ప్రారంభమయ్యాయి.

గడచిన రెండేళ్ళలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతే అందుకు నిదర్శనం. మరొకసారి రాష్ట్ర ప్రజలు చూపిన అపార విశ్వాసంతో, ఇచ్చిన మద్దతుతో ప్రజా సంక్షేమ దిశగా మరింత నూతనోత్సాహంతో వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి సమాయత్తమైంది ప్రభుత్వం.

గత రెండేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు :-

- 2 రూ. లకే కిలో బియ్యం పథకంవల్ల 96.54 లక్షల కుటుంబాలకు ప్రయోజనం.
- పేదలకోసం 1.85 లక్షల పక్కా యిళ్ళ నిర్మాణం. అవిగాక నిర్మాణంలో 90,000 పక్కా యిళ్ళు.
- 7.18 లక్షల యిళ్ళ స్థలాల పంపిణీ.
- 5 లక్షల వృద్ధ వ్యవసాయ కూలీలకు నెలకు రూ. 30 చొప్పున పింఛను.
- సంక్షేమ పథకాలవల్ల 13.54 లక్షల బలహీన వర్గాల కుటుంబాలకు ప్రయోజనం.
- గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తొలగించడానికి 28,180 నీటివనర్ల ఏర్పాటు.
- 8,310 గ్రామాలకు, శివారు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం.
- లక్ష పంపుసెట్ల విద్యుదీకరణ
- గ్రామాల్లో 24,000 గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు.
- గ్రామోదయ, విముక్తి పథకాల ద్వారా 21,000 మందికి ప్రయోజనం
- మధ్యాహ్న భోజన సౌకర్యంవల్ల 34.32 లక్షల బడిపిల్లలకు మేలు
- వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం 859 హాస్టళ్ళు
- జిల్లాకు రెండేసి షెడ్యూలు కులాల నివాసిత పాఠశాలలు.
- ఆకుపచ్చ రేషన్ కార్డులున్న పేదవారికి సగం ధరకే చీర, ధోవతి.
- బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వ వారసత్వంగా వున్న గ్రామోద్యోగ వ్యవస్థ రద్దు.
- ప్రజలకు సన్నిహితంగా ప్రభుత్వ పరిపాలనకు వీలుగా రెవిన్యూ మండలాలు.
- గ్రామ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల్లో శ్రమ శక్తి పథకం ద్వారా మధ్య దళారీల తొలగింపు.


1985-86లో... రూ. 1044 కోట్ల వార్షిక ప్రణాళిక

* సబ్సిడీ బియ్యం పథకానికి—	రూ. 160 కోట్లు
* సగం ధరకు నేతచీరలు, ధోవతుల సరఫరాకు—	రూ. 4 కోట్లు
* వృద్ధాప్యపు పింఛన్లకు—	రూ. 720 లక్షలు
* వృద్ధవ్యవసాయ కూలీల పింఛన్లకు—	రూ. 24 కోట్లు
* స్వంత రక్షా పథకం అమలుకు—	రూ. 75 లక్షలు
* గ్రామీణ నీటి సరఫరాకు—	రూ. 25 కోట్లు
* గ్రామాల్లో విముక్తి పథకం కోసం—	రూ. 5 కోట్లు
* పట్టణాల్లో విముక్తి పథకంకోసం—	రూ. 7 కోట్లు
* సేద్యపునీటి సౌకర్యానికి—	రూ. 225. 90 కోట్లు
* విద్యుచ్ఛక్తి కోసం	రూ. 200. 41 కోట్లు
* షెడ్యూలు కులాల విద్యార్థుల నివాసిత *పాఠశాల కోసం—	రూ. 13. 07కోట్లు
* వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ *పథకాల కోసం—	రూ. 450 లక్షలు
* వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం *కొత్తగా నిర్మించే వసతి గృహాలు—	50
* మహిళల కోసం కొత్తగా నిర్మించే పాలిటెక్నిక్‌లు—	2

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం— ఈ ప్రభుత్వం ప్రజలకే అంకితం

డి.ఐ.పి.ఆర్ ఆంధ్రప్రదేశ్. Lr. No. 3/Advt/II/C4/85 dt 19-8-85.

తాగుడు మాతలు -5



ఎమ్వీయల్

'రాసలీల శృంగారానికి
రమ్యమైన ప్రాణం
ప్రాసక్రీడ హాస్యానికి
పసందైన బాణం'

అన్నారు ప్రాసక్రీడి శ్రీశ్రీ.

తెలుగు వారి రెండో మహాకవి వేమన గురించి గుర్తుంచుకో దగిన, మాటలు చెప్పారు రాళ్ళపల్లివారు. అందులో వేమన హాస్యానికి సంబంధించిన వాక్యం చిత్తగించండి.

"గాయపు మందు కత్తికే పూసి
కొట్టి నట్లు"ంటాయి వేమన పద్యాలు.

ఆదే శ్రీశ్రీ నిర్వచించిన "పసందైన బాణం".

వేమన కూడా తాగుడుమాతల పద్యాలకు మకుటాభిషేకం చేశాడు.

'కల్లు తాగు వాడు కల్లు ముచ్చునుకాడు
కల్ల లాడు వాడు కల్లు ముచ్చు
కల్లు తాగు కన్న కల్లలాడుట కీడు'

ఏదేశంలో ఏ భాషలో అయినా హాస్యం అలాగే వుండాలని రచయితలు, నటులు, కళాకారులు నిరూపించారు.

చిన్న పిల్లాడు పెద్దవాళ్ళను చూసి "వెవ్వెవ్వే" అని వెక్కిరించి చిక్కకుండా తప్పించుకున్నట్లు గొప్ప హాస్యచిత్రాల్ని సృష్టించాడు చార్లీ చాప్లిన్. 'రణగుణ' ధ్వనితో అవసరంలేని రొదతో సొదతో నిండిపోయిన ప్రపంచాన్ని చాప్లిన్ "మూకీ" చిత్రాలతో వెక్కిరించాడు. ఎవరికైతే చురకలు వేశాడో వాళ్ళనే నవ్వించాడు.

రాజధానిలో ప్రపంచ హాస్యమహాసభలు జరిగాయి. ఎన్నికల్లోలంలో మునిగిన కొందరు పెద్దలు, మునిగిపోయిన కొందరు పిన్నలు పట్టించుకోకపోయినా కార్యక్రమాలు దేశం పరువు నిలబెట్టాయి.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొందరి ఉపన్యాసాలు హాస్యరసాన్ని ప్రవహింపజేశాయి.

'మహాత్మాగాంధీ అంటే రాజీవ్ గాంధీ తాతగారి తాతగారా' అనే అనుమానంలో బడి పిల్లలేకాదు, పాఠాలు చెప్పే పంతుళ్లు కూడా పడిపోయారు.


నూజివీడులో చిన్న గాంధీ సెంటరు పెద్దగాంధీ సెంటరు అనిరెండున్నాయి' చిన్నగాంధీ గార్ని ఓ లారీ హత్య చేసింది ఆతరువాత ఆ బొమ్మకు మళ్ళీ నిర్దిష్ట ప్రతిష్ఠ ఎవరు చెయ్యాలా అని పెద్ద దెబ్బలాట జరిగింది.

చివరికి ఓ వర్గం నెగ్గింది.

'ప్రతిష్ఠ' దక్కించుకుంది.

కాని ఈ విషయం తెలీని మరోలారీ మళ్ళీ హత్యచేసింది.

సమాధి మిగిలింది.



దాని చుట్టూతా బ్రాందీ షాపులు మాత్రం చెక్కు చెదరలేదు.
స్కాచ్‌లో సోడా కలిపితేనే కొందరికి రుచి.
జిన్నులో లిమ్కా, కొబ్బరి నీళ్ళు నిమ్మకాయ కలవాలి కొందరికి.
రమ్ములోకోకోకోలా(పాపం యిప్పుడు కీర్తి శేషించింది)యింకో కోలా కలపాలి మరి కొందరికి.

బ్రాందీలో బత్తాయిరసం గ్లూకోజ్ (ఆరోగ్యం కోసం) కలుపుతారు, కొందరు. ఏదీ కలపాల్సిన అవసరం లేనిది ఏదైనా వుందా?
అంతే బీరులో ఉప్పు కలపాలన్నాడు ఓ ఉప్పు సత్యాగ్రహి.
వేటినీ కలపకుండా నీటు సేవిస్తారు కొందరు విజ్ఞులు.
ఒకాయన విస్కీని నీటుగా కళ్ళుమూసుకుని తాగేస్తాడు.
తెరిస్తే నోరూరి 'డైల్యూట్'' అవుతుందని భయంట!
'ఐస్ ఆర్ వాటర్' అని అడిగితే
ఐస్ ఫర్ ఎస్కిమోస్
వాటర్ ఫర్ ఫిష్
విస్కీ ఫర్ మీ" అని కూడా అన్నాట్ట.
అన్నీ కలిపేసి తాగేసే "కాక్ టైలర్స్"కి మంగళ హారతులు.

అంతర్జాతీయ హాస్య మహాసభల్లో తెలుగు వాళ్ళు మాత్రం కొద్దిగా హాసాస్పదంగా కనబడ్డార్ట.

వేమన్న చూసిన ఘోరాలు, గురజాడ చెప్పిన నేరాలు మన హాస్య రసోన్మత్తుల చిత్తానికి ఎక్కలేదన్నమాట!

ఆధునిక దేవాలయంగా నెహ్రూ అభివర్ణించిన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కింద చిట్టెలుకలు, పందికొక్కులు చేరి సిమెంట్ తినేస్తున్నా, పది కాలాల పాటు నిలబడాల్సిన నిర్మాణాల్ని కాంట్రాక్టు డబ్బుచేతికి రాగానే పడిపోయేట్లు కట్టేస్తున్నా కనబడ్డం లేదన్నమాట!

డబ్బెట్టి కొనుక్కోవలసిందే వరులు, వస్తువులు, చదువులు, ఉద్యోగాలు, ప్రమోషన్లు రావటంలేదనే గందరగోళం వినబడ్డం లేదన్నమాట!

లేని వారికి లేమి.
కలవారికి కలిమి.
పెరుగుతున్నా నోరు పెగల్టంలేదన్నమాట!
మేం గెలిస్తేనే మంగళగిరిలో టైర్లు దొర్లుతాయి.
లేక పోతే దొర్లకుండా చూడగలం.విశాఖ ఉక్కుకి తుప్పు వదిలిస్తాం; లేదా వదలకుండా చూస్తాం
ఉద్యోగాలు లక్షల్లో యిస్తాం, లేదా ఊడపీకేస్తాం.
పాక తీసి మేడ, మేడ పెల్లగించి పందిరి వేసేస్తాం.
అంటున్న మైకుల రణగొణ ధ్వనులలోకి,



సంచులతో కుప్పలు పడుతున్న రూపాయల్లోకి,
పరస్పర నిందా రోపణల్లోకి,
స్వర్గాన్నించి అరచేతుల్లోకి దూకుతున్న నాయకుల్లోకి,
వింటూ, చూస్తూ విస్తుబోతున్న

ప్రజల్లోకి
ఒక్కసారి
ఒక్కసారి
ఒక వేమన, ఒక గురజాడ,
ఒక చాప్లిన్ వస్తే
ఏం చూస్తారో-రాస్తారో- తీస్తారో-
ఆచార్య తూమాటి దోణప్పగారు.
క్రీడించిన హాస్యం
"కొమ్ములు తిరిగిన
ఋక్కులో ఋక్కులు
కొమ్ము [illegible]
ఋక్కులో [illegible]
[illegible]

అవసరాల రామకృష్ణారావు కథలు



ఆడపడుచులం ఔ, కోడె త్రాచులం!





'ఎస్, కమిన్'అని యథాలాపంగా అన్నాడు దిలీప్. తీరా లోపలికి వస్తున్న వ్యక్తిని, ఫైలులోంచి తలెత్తి చూసి. గతుక్కుమన్నాడు. ఆమె జయంతి!

అప్పటికే మేటర్ పెరిగిపోయిందని ఆ రోజు ఎప్పుడూ లేనిది, ఆరింటిదాకా ఉండదల్చుకున్నాడు. అందుకనే ఇంకో అరగంట దాకా డ్రైవర్ని సహా రావద్దని వాచరు వెంకన్న దగ్గిర తాళాలు పుచ్చుకుని అతన్ని పంపేశాడు.

ఎప్పుడోగాని యిలా తనకి తాను కాన్సెన్ట్రేటు చెయ్యడానికి కుదరదు. పరాకుగా తెరలోంచి చూసి ఎవరో కాంట్రాక్టరు అనుకుని రమ్మన్నాడు. ఎవర్నుంచి తప్పించుకుందామనియిన్నాళ్లై తను ప్రయత్నిస్తున్నాడో ఆమెకే తను ఏకాంతంగా చిక్కిపోయాడు!

మెడకి పట్టిన చెమటని రుమాలుతో అద్దుకుంటూ 'ఆఫ్టరాల్ ఆమె ఓ స్టెనో. ఊర్లోనే పెద్ద సంస్థలలో ఒకటైన 'ఉమా ఫాబ్రికేటర్సు ప్రైవేటు లిమిటెడ్' కి తను జనరల్ మానేజరు. పిపిక పిల్లని చూసి బ్రహ్మాస్త్రం భయపడడమేమిటి? నో, నెవర్' అని తనకి తానే జవాబు చెప్పుకున్నాడు.

జయంతి ఆలోచనలు యింకోవిధంగా ఉన్నాయి. తనని ఉద్యోగంలోంచి తీసేశామంటూ ఆర్డరు అందుకొని వారం రోజులయింది. అప్పట్నుంచీ ఆమె మనసు మనసులో లేదు. పేరుకి ప్రైవేటు కంపెనీ అయినా చాలా ఖచ్చితంగా పనిచేసే సంస్థ అది. అయిదయాక ఇక అయిదు నిమిషాలయినా ఆఫీసులో ఉంచరు. ఇలా ఒకటో తారీకు రాభయం అలా జీతాలు చెల్లించేస్తారు. పైపనిఅంటూ ఒక్కటీ చెప్పరు. తన చెల్లెలూచేస్తోంది, కాన్వెంటులో టీచరుగా, ఏం లాభం! పేరుకి నాలుగొందలకి సంతకం పెట్టించుకుంటారు. వెయ్యి దెప్పులతో, లక్ష హార్లింగులతో మూడొందలు జీతంగా చేతిలో పెట్టడం బ్రహ్మాండం. ఇంట్లో అన్నయ్య నాన్నగారూ మరో ఇద్దరు సభ్యులు. అన్నయ్యకి ప్రభాత్ థియేటరులో గేటు కీపరు ఉద్యోగం. అతనేం

తను సంపాదించి యింట్లో పెట్టక్కర్లేదు, చెల్లెళ్ళ పర్సులు ఖాళీ చెయ్యకపోతే అదే పదివేలు. నాన్న నిత్య ఉబ్బసరోగి. ఏ రాత్రి ఇంజక్షన్ పడకపోతే ఆ రోజు ఆయన ఇంటిని ఏరోడ్రోము చేసేస్తాడు.

తామిద్దరూ సంపాదించినా, ఏటక్క నెలా ఇరవయ్యవ తారీకు వచ్చే సరికి గిజ్జగిజలాడక తప్పదు. తన ఉద్యోగమూ ఊడిపోతే యింకేం తిని బతకాలి!

తనకిగాని చెల్లెలికి గాని పెళ్ళిళ్ళు జరుగుతాయనే వెర్రిభ్రమకి ఏనాడో స్వస్తి చెప్పించింది జయంతి బతుకులోని పోరాటం. భ్రమలతో పాటు భయాలను కూడా పక్కకి నెట్టించింది ఆమె జీవికలోని వాస్తవికత. అయితే ఆమెకి కూడా చిన్న బెంగలేకపోలేదు. ఉన్నట్టుండి ఈ అన్నగాడు ఏ పిచ్చిముండకో పసుపు పలుపు ఒకటి బిగించి ఇంటికి తీసుకొచ్చి వంశాభివృద్ధికి నడుం కట్టడు కదా!

చచ్చీ చెడీ తను గ్రాడ్యుయేటు అనిపించుకుంది. టైపూ షార్టుహేండూ పాస యింది. స్టేనో పనిచేసే స్త్రీ రత్నానికి స్త్రీనాభరణాలుగా యీ క్వాలిఫికేషన్సు చాలవని జయంతికి అనుభవం చెప్పింది. పబ్లిక్ కన్‌సెర్న్స్‌లో పబ్లిగ్గా ఏగబడుతున్నారు మొగ మహారాజులు. ఇక ప్రైవేటు కంపెనీలో పనిచేసే ఆకది ఆ మాత్రం ప్రైవేటు కంపెనీ యివ్వకపోతే పెద్దలు ఉద్యోగంలో ఉండనిస్తారా;

అనుభవంలోకి రానంతకాలం అన్నీ ఆశ్చర్యార్థకాలే. రూఫ్ గార్డెన్ డిన్నరు నుంచి ఆనాడు దిలీప్ జయంతిని లవర్స్ డెన్‌కి ఆహ్వానిస్తే తొలిసారి మాత్రమే కలవరపడింది ఏదైనా మొదటి సారే డిన్నరు. తరవాత అంతా రొటీను. తనతో పాటు మరి నలుగురికి కడుపునిండాలంటే అప్పుడప్పుడు కాస్సేపు కళ్ళు మూసుకోక తప్పదు. కళ్ళు తెరిస్తే మాత్రం ఏమైందని! ఖండబారింది తన హృదయమే గాని తనలోని పచ్చదనం వెచ్చదనం కోరుతోందని జయంతి ఒప్పుకుంది.

అందుకే ఆమె అనుకుంటుంది, ఇందులో చెడిపోయిందేమీలేదని. చల్లారిన ఇడ్లీ లాంటిది తన పొడి జీవితం. ఇది దిగమింగడానికి సెక్సు అనే కారప్పొడి కాస్త అవసరం, అంతే. నిలువునా ఎండిపోయిన వృద్ధ కన్య లెపరూ నిలువెత్తు షీల్డు అందుకున్నట్టు తను వినలేదు. "ఇంతకీ వ్యక్తిత్వం అనేది బొత్తిగా కాళ్ళ మధ్యనే పదిల పరుచుకోవలసినంత చచ్చుసరుకా! మనమాట విని చావని ఈ శరీరంలో ఎక్కడో ఏదో అపవిత్రం జరిగిపోతోందని బెంగెట్టుకు చావడం అనవసరం. గుండె ఉండాలి, గుబాళించాలి, అంతే" అనుకుంటుంది జయంతి.

ఆడది ఏదో దోపిడీకి గురైందని అంటూ ఉంటారు. ఎవరికేమైందోగాని తన విషయంలో పోల్చుకుని చూస్తే అదీ కరెక్టనిపించదు ఆమెకి. దోపిడీ అనేది జరిగితే దానికి పేడి మగాడిదే అని ఎలుగెత్తి ఏం లాభం, ఇదో అని అంగీకరించి అందించిన ఆడదాని బాధ్యత మాట?

అందుకు కాదు.

తనని ఎందుకు తీసెయ్యవలసి వచ్చిందో ఆ కారణం విన్న దగ్గరనుంచీ ఆమెకి మండిపోతోంది. నిజంగా అది



నమ్మబుద్ధి కావడం లేదు కూడా. ఎగిరి పడి అడిగెయ్యాలని ఎంతైనా కొట్టుకుపోతోంది. ఆఫీసులో అయితే అతని పొజిషను మెయిన్ హాల్లో వేళ్లాడే దీప కళికా గుచ్ఛం. తనస్థాయి వీధిగుమ్మంలో పరచి ఉన్న కాళ్ళు తుడుచుకునే పీచు. ఇవి అఫీషియల్ పొజిషన్సులో అంత రాయాలు మాత్రమే. వీధిలో కాలు పెడితే ఎవరంతటివారు వాళ్ళు. అలా ఓ వయసు వాళ్ళుగా ఫ్రెండ్సుగా ఉన్నప్పుడు అతన్ని కదపాలి. అలాంటి ఛాన్సు కోసం జయంతి ఈ వారం రోజులూ ప్రయత్నించింది గాని కుదరలేదు. అప్పుడే ఆమెలో అనుమానం పొటమరించింది, కావాలనే దిలీప్ తనని తప్పించుకు తిరుగుతున్నాడేమో అని.

పెళ్లైన ఈ రెండు నెలల్లోనూ అతను పూర్తిగా మారిపోయిన మాట మాత్రం నిజమే మిలియనీర్ దిలీప్ కుమార్ ఎం. ఈ స్టెనో జయంతి లికామ్‌కి తాళి కడతాడని ఎగతాళిగానైనా తను అనుకోలేదు. అతను వజ్రాల వర్తకుల బంగారు బొమ్మని ఇల్లాలుగా స్వీకరించడం సహజమే కాదు, తన దృష్టిలో సమర్థనీయం కూడా.

అందుకూ కాదు.

ఫ్రాంక్‌గా ప్రాక్టికల్‌గా తనతో కష్టం సుఖం పంచుకునేవాడు పెద్ద గుమస్తా భీమశంకరం ఒక్కడే మరెవరి నోటనయినా వస్తే పూర్తిగా వినకుండానే చెవులు మూసుకోవచ్చు. అతనే చెప్తే ఏమనాలి!

దిలీప్ భార్య మనోరమాదేవి ఎమ్మే పాసయిందిట. తన కంపెనీలో ఆవిణ్ణి అతగాడు స్టెనో కమ్ పియ్యేగా వేసుకుంటాడట. ఆ ప్రైవేటు కంపెనీ సర్వాధికారి అతనే గనక జయంతిని తొలగించి అలా క్రియేటయిన వేకెన్సీలో తన భార్యని వేసుకుంటాడట!

ఆ కబురువిని ఆ లెటరు అందుకున్న జయంతికి ఆ వారం రోజులూ మరి ముద్ద దిగలేదు. ఈ ఉద్యోగం ఊడిపోయాక యిక ముద్ద ఉంటుందనా దిగడానికి.

ఇంకొకరు చెబితే గుడ్డిగా ఫాలో అవడం జయంతి నెత్తుర్లోలేదు. రెండేళ్ళుగా పని చెయ్యడం కాక అతనితో పెర్సనల్ కాంటాక్టు ఉంది ఆమెకి. అతని భోగ భాగ్యాలు ఆమెకి అనుభవైక వేద్యాలు. దిలీప్ ఓ మినిష్టరుగారి ఏకైక పుత్ర రత్నం. వాళ్ళింట్లో ప్రతి ఫామిలీ మెంబరికీ తలో ఇంపోర్టెడ్ కారూ ఉందిట. లేజీగా ఉండలేక చేపట్టాడుగాని ఈ అయిదువేల నెల జీతం ఏ విధంగా చూసినా అతని హోదాకి అవమానకరమే.

ఇక అతని సెక్స్ హేబిట్స్ కూడా అవెంత ఖరీదయినవో, ఎంత పెర్వెర్టడో జయంతికి తెలిసినవే. అసలు "లవర్స్ డెన్" కి ఏ లక్షాధికార్లో గాని వెళ్ళరు. అందులో అడుగు పెడితేనే ఎంతటివాళ్ళకీ ఆ లైటింగ్ ఎఫెక్ట్సుకి కళ్ళు తిరగక మానవు. వికృతీకరించిన విలాసాలకి అంతెక్కడ. ఆ బిల్డింగ్ పై అంతస్థులో దాన్ని తలదన్నే "న్యూడ్ కార్నర్" అనే అద్దాల కేళీ గృహం ఒకటుంది. ఒక్కరాత్రికి అక్కడ ఓ గది అద్దె రెండువేలు మాత్రమే సుసుసిగ్గుకి తర్పణాలు వదిలించే నిలువెత్తు దర్పణాల గదులవి!

"దిలీప్, అది నిజం కాదనీ స్థిరం



- ఆశ్చర్యం -

"నాన్నా నువ్వు అమ్మను ఎలా పెళ్ళి చేసుకొన్నావు" అడిగింది ఆరేళ్ళ మనోరమ.

"ఓష్షో... ఆ విషయం నీక్కూడా ఆశ్చర్యంగా ఉందన్న మాట" నిట్టూరుస్తూ అన్నాడు కుటుంబరావు-!

కాదనీ క్షణక్షణం తెలిసిపోయినా క్షణికమైన ఎన్నెన్ని వ్యామోహాలు నాకు రుచి చూపించావు! నీ చేత్తో నువ్వు నా కళ్ళెదురుగా ఎన్నిసార్లు ఎన్నివేలు తగలెయ్యలేదు! అడగంది ఏం ఆశించానని నాకీ శిక్ష విధించావు? మీరు రోడ్డుమీద కారులో వెడుతూ మా మీద దుమ్మురేపితే కాదన్నామా! అదే రోడ్డుమీద ఓ పక్క తల వంచుకున్నైనా మా మటుకు మమ్మల్ని నడవనియ్యరా? ఏ నెలజీతమే నీ వెంట్రుకకి సరితూగదే, యిక నీ పెళ్ళానికి, ఎవరు, ఆ వజ్రాల బంగారు పిచికకి. నా ముష్టి ఉద్యోగం మీదే దృష్టిపడిందా! మేం మీకు ఎలా ఎప్పుడు అడ్డొచ్చామని మమ్మల్ని తొలగిస్తారు? మా కులాసా మీకు లాసా?"

అని ఎన్నెన్ని విధాలగానో అడగాలని ఆమె మనసు సిద్ధపడుతోంది.

అందులో ఓ దానికి ముందే భీమశంకరం జవాబు చెప్పాడు.

"ఆఁ ఏముంది, మన బాస్ రాసక్రీడలు మనోరమ చెవిన ఎప్పుడో పడి ఉంటాయి. ఇంటిదగ్గిరే కాక ఇక్కడ కూడా ఇతగాడి లీలావిలాసాలమీద ఓ కన్నువేసి ఉంచుదామని ఆమె ఈ జాబ్‌కి సిద్ధపడి ఉంటుంది. లేకపోతే వాళ్ళకేం లేదా, పోదా! ఇంతకీ అది నీ పోస్టే అయిఉండడం నీ కర్మ! నువ్వు కనిపెట్టే ఉంటావు. పెళ్ళికి ముందు మన బాసు ఎంత ట్రిమ్‌గా ఉండేవాడు, ఇప్పుడెంత డిమ్‌గా తయారయాడు!"

ఎలాగయినా సరే తన జాబ్ నిలుపుకు తీరాలనే ధృఢనిశ్చయానికి జయంతి ఏనాడో వచ్చేసింది. పట్టెడన్నం కోసం గట్టి పోరాటం యిది. వాళ్ళ కది వేడుక కావొచ్చు. తనలాంటి వాళ్ళకది చావు బతుకుల సమస్య. దేనికైనా తెగించక మార్గాంతరం లేదు.

ఆ ఆలోచన తట్టాక ఆమె ఆలశ్యం చెయ్యలేదు. ఇంట్లో కష్టపడి వెతికితే తనూ చెల్లీ ఎప్పుడో చిన్నప్పుడు తీయించుకున్న ఫొటో దొరికింది. దాన్ని నీట్‌గా ఓ కవరులో పెట్టింది. తనని ఐత్తరఫ్ చేస్తూ వచ్చిన కవరుని కూడా పట్టుకుంది. రెండు కవర్లూ పట్టుకుని నెమ్మది నెమ్మదిగా నడుస్తూ దిలీప్ దివాణ్యసనాన్ని సమీపించసాగింది జయంతి.

"మీ తర్వాత ఆ పోస్టులోకి ఎవరొస్తారో మా కెందుకు మేఁమ్! ఒన్ మంత్ నోటీసుగాని, ఓ నెల జీతంగాని మీకు అందించి ఏ కారణమూ చెప్పకుండానే మిమ్మల్ని తొలగించే సర్వ హక్కులూ మాకు ఉన్నాయి. అంతా రూల్సు ప్రకారమే జరిగింది. ఈ నిర్ణయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక తిరుగుండదు."

జయంతి ఆగలేదు. అతన్ని చేరుకునే ప్రయత్నం ఆపలేదు. ఆ కళ్ళల్లో నిశ్చయం చూసి అతని గుండె దడ హెచ్చింది. అనుకోకుండా లేచి నిలబడ్డాడు.

"ఎందుకలా మీద మీదకి వస్తున్నారు? మన మధ్య ఇప్పుడు మరేమీ లేదు ప్లీజ్ అండర్‌స్టాండ్ మీ. ఫ్రెండ్లీ గెటవే. ఐ యామ్ మేరీడ్ నౌ"

ఆ "మేరీడ్" అనే మాట విని ఏదో పురుగుమీద పడ్డట్టు అసహ్యంతో మెలికలు తిరిగిపోయింది జయంతి మనసు.

ఓ ఆడదాని దగ్గిర యావజ్జీవం పడుకోడానికి రుసుముగా ఏలక్షోగుంజి దాన్ని కట్నం అంటున్నాడు. అదే మగాడు ఇంకో ఆడదాని దగ్గిర పడుకోడానికి పదో పరకో ముట్టచెప్పి దాన్ని పడుపువృత్తి అంటున్నాడు! వరకట్నంతో పోలిస్తే వ్యభిచారం ఎంతచిన్న అపచారం.

సాటి మనిషి అనుకుని ఈ నీచుడి దగ్గిరకా తన సందేహం తీర్చుకోడానికి వచ్చింది! జుగుప్సని తొక్కిపెట్టి, పుణ్యకాలం కాస్తా గడిచిపోకుండా తను వెబుదామనుకున్నది. పూర్తి చేద్దామని మరి రెండడుగులు ముందుకువేసింది జయంతి.

ఇంతలో అతని టేబిల్ మీద ఉన్న ఫోను మ్రోగింది. దలీప్ ఎంత అనునయంగా మాటాడినా అవతలి కంఠగొంతుక అతన్ని బతకనిచ్చేలా కనపడలేదు. అది మనోరమ. మనోరమ స్వరమని జయంతికెవరూ చెప్పనక్కర్లేదు.

'కాస్త నెమ్మదిగా మాటాడు డియర్, ఇక్కడ నా ఎదురుగుండా ఓ పార్టీ కూచుని ఉన్నారు'

'అవునవును- నాచేతిలో పాకెట్ టెలివిజన్ సెట్ లేదుగాని తమఎదుట ఏకాంతంలో ఉన్న పార్టీ ఎవరో స్పష్టంగా నా మనో నేత్రంకి కనపడుతూనే ఉంది. ఇంతపరకూ ఆఫీసులో మీకు ఏం పనో, డ్రైవర్ని వాచర్ని యింకో అరగంటదాకా ఎందుకు రావద్దన్నారో బోధపడుతూనే ఉంది. నాకు బోధపడంది ఒకటి, ఇంతటి సరసులూ, చతురులూ నిమిషానికో కొత్తదాని నిషాలో కులకక

నాలాంటి దానికి ఉరితాడు బిగించడం దేనికి?"

ఉస్సురని తలపట్టుకుని క్రెడిల్ పెట్టేశాడు దిలీప్, ఇంకా ఫోను మోగుతూనే ఉంది. రెండు చెవులూ మూసుకుని లేచి నిలబడి పోయాడు.

"మేడమ్, నేనింటికి అర్జంటుగా వెళ్ళాలి. ఇంకా మీరుచెప్పుకోనేది ఏమైనా ఉందా?"

"ఏదీ నేనింకా నోరైనా విప్పందే.... ముందు మీరు కూచుంటే నేను కూచుంటాను" జయంతి కళ్ళల్లో స్పష్టంగా కనపడుతున్న తీక్షణతకి జడిసి దిలీప్ కూలబడక తప్పలేదు. మ్రోగి, మ్రోగి టెలిఫోను నోరు కూడా మూతబడక తప్పలేదు.

మరోసారి జయంతి లేచి దిలీప్ దగ్గిరగా వచ్చింది,

ఇప్పుడు వాళ్ళిద్దరి మధ్య బల్ల మాత్రమే అడ్డు.

అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ ఒకొక్క ముక్కా గుండెలో గుండు దూసుకు పోయినట్టు, స్పష్టీకరించింది జయంతి.

"మిస్టర్ దిలీప్! ఇదిగో నన్ను తొలగిస్తూ మీరు జారీ చేసిన ఆర్డరు. వెంటనే తీసుకుని ఆలెటర్‌ని డిస్ట్రాయ్ చెయ్యండి లేకపోతే మీ హాపీ మేరీడ్‌లైఫ్‌ని డిస్ట్రాయ్ చేసే మేటరు ఇదిగో నా ఎడం చేతి కవర్లో ఉంది, దాన్ని బయట పెట్టవలసి ఉంటుంది. దిలీప్ సర్! డోన్ట్ ట్రైటు ప్లే విత్ మి ఎగెయిన్. యూకాన్ట్ జస్ట్ మి! ఏం చేస్తాం, పెళ్ళి చేసుకున్న వారికి చేసుకున్నంత!"

"ఏమిటిది, బెదిరిస్తున్నారా? బ్లాక్ మెయిల్ చేస్తున్నారా?"

"రెండూ కొంచెం కొంచెం కలిపి అందిస్తున్నాను. మనిద్దరి మధ్యా కొంత ప్రణయ జీవితం గడిచింది కదా! నూడ్ కార్నర్‌లోని మనిద్దరి కొన్ని అంతరంగిక భంగిమల స్నాప్ షాట్సు ఈకవర్లో ఉన్నాయి. మీరా ఆర్డరు వెనక్కి తీసుకోకపోతే ఈకవరు ఇక్కడున్నంచే మీకు ఫోను చేసిన వ్యక్తి దగ్గిరకి వెళ్ళిపోతుంది. అండర్ స్టాండ్?" దిలీప్ ఆ కవరు అందుకునే లోగా జయంతి అది ఇంతింత ముక్కలుగా చించి పారేసింది అలాంటివేవీ అందులో లేవని ముందే ఎరుగున్నది గనక.

"అందులో ఉన్నవి పాజిటివ్స్ మాత్రమే దిలీప్ సర్! నన్నిప్పుడు మీరిలా షూట్ చేసినా ఆనెగిటివ్స్ మనోరమగారికి అందించే ఏర్పాటు ముందే చేసి ఉంచాను. చూడండి మిస్టర్ దిలీప్! మీ కాపరంలో నిప్పు పోసుకోడం మీకెలా ఇష్టం ఉండదో తింటూ తింటూన్న నోటిముందు కూడు పడగొట్టుకోడం మాకూ ఇష్టం ఉండదు. మీరు బతకాలంటే మమ్మల్ని బతకనివ్వక తప్పదు డోంట్ ఫర్‌గెట్" తెల్లబోయిన దిలీప్ మొహాన అతను పంపిన లెటరే ఇంతింత ముక్కలు చేసి విసిరి, విజయ గర్వంతో వెనక్కి మరలింది జయంతి. ✱

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.

MAY85 Regd నెం= H/S73.

